

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 264 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, డిసెంబర్, 27, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్
# కన్నుమూత..



- తీవ్ర అనారోగ్యంతో ఢిల్లీ ఎయిమ్స్ లో చేరిన మన్మోహన్ సింగ్
- ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స
- పరిస్థితి విషమించి తుది శ్వాస విడిచిన కాంగ్రెస్ సీనియర్ నేత

**న్యూఢిల్లీ, డిసెంబర్, 26 :** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూశారు. తీవ్ర అనారోగ్యంతో ఇవాళ రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్లో చేరిన ఆయన... పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచారు. మన్మోహన్ వయసు 92 సంవత్సరాలు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అయిన మన్మోహన్ 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు ప్రధానమంత్రిగా వ్యవహరించి యూపీఏ-1, యూపీఏ-2 ప్రభుత్వాలను నడిపించారు. 13వ భారత ప్రధానిగా వ్యవహ రించిన మన్మోహన్ సింగ్... దేశంలోని గొప్ప ఆర్థికవేత్తల్లో ఒకరిగా పేరుపొందారు. దేశంలో అనేక ఆర్థిక సంస్కరణల రూపకర్తగా గుర్తింపు తెచ్చుకున్నారు.

1982-85 మధ్య కాలంలో ఆయన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ గా వ్యవహరించారు.
ప్రధాని పీఠాన్ని అధిష్ఠించిన తొలి హిందూయేతర వ్యక్తి మన్మోహన్ సింగ్. 33 ఏళ్ల పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగిన మన్మోహన్ సింగ్... 1998-2004 మధ్య రాజ్యసభలో విపక్ష నేతగా ఉన్నారు. 1991-96 మధ్య పీవీ నరసింహారావు హయాంలో ఆర్థికమంత్రిగా పనిచేశారు. అనేక సంస్కరణలతో (ఎల్.పి.జి) దేశ పురోగతికి బాటలు పరిచారు.
1993, 94లో ఉత్తమ ఆర్థికమంత్రిగా యూరోమనీ అవార్డు అందుకున్నారు. 2010లో ఆయనను వరల్డ్ స్టేట్స్ మన్ అవార్డు వరించింది. మన్మోహన్ యూజీసీ చైర్మన్ గానూ వ్యవహరించారు.
ప్రపంచ ప్రఖ్యాత ఫోర్బ్స్ మ్యాగజైన్ అత్యంత శక్తిమంతుల జాబితాలో మన్మోహన్ కు స్థానం లభించడం విశేషం. తన సుదీర్ఘమైన కెరీర్లో ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మన్ గానూ సేవలు అందించారు. ఆయనకు 1987లో పద్మవిభూషణ్ ప్రదానం చేశారు. 2017లో ఆయన ఇందిరాగాంధీ బహుమతి అందుకున్నారు.
మన్మోహన్సింగ్ దేశ విభజనకు ముందు పాకిస్థాన్లో 1932 సెప్టెంబరు 26న జన్మించారు. విభజన సమయంలో ఆయన కుటుంబం భారత్ కు వచ్చేసింది. మన్మోహన్ సింగ్ కు భార్య గురుశరణ్ కౌర్, ముగ్గురు కుమార్తెలు (ఉపీందర్, దమన్, అమృత్ సింగ్) ఉన్నారు.

## మహా కుంభమేళాలో మోడీ, యోగిలపై దాడిచేస్తాం..!
### ఉగ్రవాది పన్నూ వార్నింగ్



ఢిల్లీ,: ఖలిస్తానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ మరోసారి బరితెగించాడు. ఇటీవలే ఉత్తరప్రదేశ్లో ముగ్గురు ఖలిస్థానీ ఉగ్రవాదులను ఎన్కౌంటర్ చేసినందుకు ప్రతీకారం తీర్చుకుంటామని వార్నింగ్ ఇచ్చాడు. మహా కుంభమేళా సందర్భంగా ప్రధాని మోడీ, యూపీ సీఎం యోగిలపై దాడి చేస్తామన్నాడు. ఈమేరకు బెదిరింపులతో అతడు ఒక వీడియోను విడుదల చేశాడు. చనిపోయిన ఖలిస్థానీ ఉగ్రవాదుల కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తానని పన్నూ ప్రకటించాడు. మహా కుంభమేళాలలో షాహి స్నానాలకు శుభప్రదమైన జనవరి 14, 29, ఫిబ్రవరి 3 తేదీల్లో దాడులు చేస్తామన్నాడు.
ఆ రోజుల్లో ప్రధాని మోడీ, సీఎం యోగి ప్రయాగ్రాజ్లో పర్యటించే అవకాశం ఉందని గురుపత్వంత్ సింగ్ పన్నూ తెలిపాడు. దీనిపై అఖాడా పరిషత్ తీవ్రంగా స్పందించింది. సమాజంలోని వివిధ వర్గాల ప్రజల మధ్య చిచ్చుపెట్టేలా పన్నూ వ్యాఖ్యలు ఉన్నాయని పేర్కొంది.

## మనమంతా కలసి.. పనిచేద్దాం రండి..





- తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి
- మీపై సామాజిక బాధ్యత ఉందని గుర్తించండి
- డ్రగ్స్ తదితర సామాజిక దుర్మార్గాలపై పోరాడండి
- చిత్రపరిశ్రమ అభివృద్ధికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
- సినీ ప్రముఖులతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్, 26, తెలంగాణ పత్రిక :** కలసి పనిచేద్దాం రండి..తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి అని సిఎం రేవంత్ రెడ్డి చిత్రపరిశ్రమను ఆహ్వానించారు. సినీ పరిశ్రమలో సమస్యలు, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆయన సూచనలు చేశారు. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై అధ్యయనం చేయనుంది. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, అదనపు షోల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు, టికెట్ రేట్ల పెంపుపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయనుంది.



## ఇండియా కూటమిలో భగ్గుమన్న విభేదాలు

### ఆప్‌ను తొలగించేందుకు ప్రయత్నాలు..?


**న్యూఢిల్లీ, డిసెంబర్ 26 :** ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే...

## గ్రూప్ -1 అభ్యర్థుల పిటిషన్ కొట్టేసిన హైకోర్టు

**హైదరాబాద్,డిసెంబర్, 26, తెలంగాణ పత్రిక :** గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు మరోసారి చుక్కెదురైంది. రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్-1 ఫలితాలను ఆపాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై అభ్యంతరాలతో గ్రూప్-1 అభ్యర్థులు ఆశ్రయించారు. గ్రూప్-1 ఫలితాలను ఆపాలన్న అభ్యర్థుల పిటిషన్‌ను గురువారం విచారించిన హైకోర్టు పిటిషన్ ను కొట్టివేస్తూ నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పుతో గ్రూప్ -1 ఫలితాలకు ఆటంకం తొలగినట్లైంది. జీవో నెంబర్ 29తో పాటు రిజర్వేషన్లపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ గ్రూప్ - 1 అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో తమ పిటిషన్లపై విచారణ జరిగే వరకు పరీక్షలు వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని గ్రూప్ -1 అభ్యర్థులు కోరారు. పరీక్షలను వాయిదా వేసే ప్రసక్తే లేదని సీఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. దీంతో అభ్యర్థులు చివరి నిమిషంలో సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఆఖరి నిమిషంలో పరీక్షలను వాయిదా వేయలేమని సుప్రీం కూడా తేల్చిచెప్పింది.




## చలితో ఉత్తరాది గజగజ



### దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
### రోడ్లపై మంచు దుప్పటి.. - రాకపోకలకు తీవ్ర అంతరాయం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 26:** జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందు లో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్లకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని-చక్రతా-ముస్సోరీ జాతీయ రహదారి, ధరణాధర్-కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది.

## అటకెక్కిన ఆరు గ్యారంటీలు : కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్, 26, తెలంగాణ పత్రిక :** ఆరు గ్యారంటీలు ప్రకటించి గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను కూడా అటకెక్కించారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టుచేయడం దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ తరఫున ప్రశ్నిస్తున్నందుకే ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తెల్లవారుజామున ఎర్రోళ్ల ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారు. ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక.. నిర్బంధం, అణచివేతతో బీఆర్ఎస్ గొంతునొక్కే విఫల యత్నం చేస్తున్నారు.

## తెలుగు రాష్ట్రాలు బిగ్ అలర్ట్..
### రాబోయే 48 గంటల్లో ఆ జిల్లాలకు భారీ వర్ష సూచన



**హైదరాబాద్:** నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్ప పీడనం కొనసాగుతోందని భారత వాతావరణ శాఖ తెలిపింది.రాబోయే 24 గంటల్లో అల్పపీడనం బలహీనపడే అవకాశం ఉందని..ప్రస్తుతం పశ్చిమ మధ్య నైరుతి బంగాళాఖాతంలో అది కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. ఈ ప్రభావంతో గురువారం నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, కడప జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి ఐఎండీ తెలిపింది.

# వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ..

## వేములవాడ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు.. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.,



వేములవాడ, డిసెంబర్ 26,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గురువారం రోజున వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి రాజన్న దర్శనం కోసం నిత్యం వేలాది మంది భక్తుల, వాహనాలు వేములవాడకి వస్తుంటాయని,వాటిని దృష్టిలో ఉంచుకోని ట్రాఫిక్ అంతరాయం కల్గకుండా పకడ్బందీగా ట్రాఫిక్ క్రమబద్ధీకారణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్ పరిధిలోని నాంపల్లి, నందికమాన్, తిప్పాపూర్ బస్టాండ్, కోరుట్ల బస్టాండ్ వంటి కొన్ని ముఖ్య ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యల పై నా దృష్టికి రావడం జరిగిందని ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కు,పట్టణ పరిధిలో పలు జంక్షన్ లలో ఉన్న రోడ్డు సంబంధిత ఇబ్బందులను ఇప్పటికే జిల్లా కలెక్టర్ గారితో పాటు సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,ఆయా ప్రాంతాల్లో అందరితో కలిసి ముందుకు వెళ్లి ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేయడం జరుగుతుదని,ప్రస్తుతం ఆర్. ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కొత్తగా సిబ్బందిని కేటాయించి ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. స్టేషన్ పరిధిలో పకడ్బందీగా విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేస్తూ వేములవాడ పట్టణ పరిధిలో స్పెషల్ టీం ఏర్పాటు చేయడంతో పాటు 5మందితో యాక్షన్ టీం ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా పట్టణ పరిధిలో 12 లోకేషన్లు గుర్తించి ప్రతి గంటకు ఒకసారి అక్కడి పరిస్థితులను పరిశీలిస్తూ నిరంతరం భద్రత చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ,రౌడీ షీటర్లు మరియు హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్ ఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ పథకం అమలు ప్రక్రియలో కఠిన నిబంధనలు తొలగించాలి

## డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 26, (తెలంగాణ పత్రిక): ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో ఖాళీ స్థలం ఉన్నవారికి ఇళ్ళు కట్టుకొనే విధంగా చెస్తామని చెబుతూనే ఖాళీ స్థలానికి కాగితాలు ఉండాలనే నిబంధన వలన చాలా మంది పేదలకు ఇళ్ళు నిర్మించె కళ దూరమయ్యే ప్రమాదం ఉన్నదని, దానిని తొలగించాలని గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనువాస్ రెడ్డికి పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ ప్రజా పాలనలలో ఇళ్ళకోసం 80.54 లక్షల మంది దరఖాస్తూ చేసుకున్నారన్నారు. దరఖాస్తూ దారుల ఇళ్ళకు సర్వేయర్లు వెళ్ళి ఇళ్ళ యాప్ లో నమోదు చేస్తున్నందున క్షేత్ర స్థాయిలో పేద కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇళ్ళ చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ళు నిర్మించి ప్రతి ఇళ్ళుకు ఐదు లక్షలు ఇచ్చి నిర్మించాలనే ప్రభుత్వ నిర్ణయానికి పేదలు దూరమయ్యే ప్రమాదం ఉన్నదన్నారు. మెదటి విడతలో 7,740 కోట్ల రూపాయలు ,పీఎం అవాస్ యోజన క్రింద 1.50 లక్షలు ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు నిజమైన నిరుపేదలను గుర్తించి వారికి అందేవిధంగా చేయాలని ఇతరత్రా నిబందనల పేర పేదలకు ఇళ్ళ నిర్మాణ ప్రక్రియకు దూరం చెయ్యొద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు చంద్రం, సతీష్ కుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం

## గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి





గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 26, (తెలంగాణ పత్రిక): సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం లాంటిదని, పేదలు ఈ పథకాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి సూచించారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆదేశాలతో గురువారం ఆయన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు ఎవరు వైద్య ఖర్చులకోసం ఇబ్బందులు పడకుండా వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. గజ్వేల్ మండల పరిధిలోని జాలిగామ గ్రామానికి చెందిన తాళ్ల లావణ్యకు 60 వేల చెక్కును, మంగలి అరుణకు 60 వేల చెక్కును, రాయగట్లపల్లికి చెందిన సాయి కుమార్ కు 60 వేల చెక్కును, వేములఘట్ కు చెందిన కవితకు 60 వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, జగదేవ్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, నక్క రాములుగౌడ్, శివారెడ్డి, రమేష్ గౌడ్, అజ్జర్, అంజి ముదిరాజ్, ఉపేందర్, అరుణ్, దప్పు గణేష్, శ్రావణ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా క్షమాపణ చెప్పాలి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(డిసెంబర్ 26)పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హొమ్ శాఖ మంత్రి అమిత్ షా భారత జాతికి, పార్లమెంటుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంఐఎం పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు షేక్ రబ్బాని మాట్లాడు తూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావు అంబేద్కర్ మన యొక్క హీరో అని బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హొం మంత్రి అమిత్ షా అహంకారపూరితంగా చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగం పట్ల, రాజ్యాంగ నిర్మాత పై నాయకులకు ఉన్నటువంటి విద్వేషానికి అద్దం పట్టే విధంగా ఉన్నాయని ఆయన దుయ్యబట్టారు. పార్లమెంటులో భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానంగా జాతి భావిస్తుందని అన్నారు. ఈ దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు అట్టడుగు వర్గాలైన దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజల మనోభావాలపై దాడి చేసినట్లే అని అన్నారు.అధికారంలో దగ్గర్నుండి ఒక రాజ్యాంగ నిర్మాతని, రాజ్యాంగాన్ని అవమానపరుచుతే, దీనిని చూస్తూ ప్రజలు ఊరుకోరు, తప్పని సరిగా ప్రజలు తగిన బుద్ధి చెబుతారు అని హెచ్చరించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతను అవహేళన చేస్తూ,రాజ్యాంగాన్ని అమలు చేయాలసిన వారే, అధికారంలొఉండి,రాజ్యాంగంపై, నిర్మాత పై హేళన చేశారు అని విమర్శించారు. ప్రపంచదేశాలు అత్యున్న తంగా భావించే మన రాజ్యాంగం ప్రపంచం లో అతి పెద్ద ప్రజస్వామ్య రాజ్యాంగం అని తెలిపారు. పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవమానించినందుకు అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని,తన మంత్రి పదవి నిర్వహించే అర్హత కోల్పోయాడని,తక్షణమే రాజీనామా చేయాలి అని చకిలం రాజేశ్వర రావు డిమాండ్ చేశారు.తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన బండారు శ్రీకాంత్ రావు

- ఏం శ్రీకాంత్ బాగున్నావా అంటూ సీఎం ఆత్మీయ పలకరింపు
- నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సీఎం ఆదేశం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 26, (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం క్రిస్మస్ వేడుకలు, ఏడుపాయల వనదుర్గభవాని అమ్మవారి దర్శనంను పురస్కరించుకొని మెదక్ కు విచ్చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి హెలిపాడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికారప్రతినిధి, గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు శ్రీకాంత్ రావు జిల్లా మంత్రి దామోదర్ రాజానర్సింహాతో కలిసి సీఎంకు ఘనస్వాగతం పలికారు. సీఎం రేవంత్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా బండారు శ్రీకాంత్ రావు సీఎంకు కనిపించగానే ఏం శ్రీకాంత్ బాగున్నావా అంటూ ఆత్మీయంగా పలకరించారు. గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి బండారు శ్రీకాంత్ రావు కు సూచించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్యగా వారధిగా ఉంటూ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్ట పెంచేలా పనిచేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై పార్టీ బలోపేతంపై సీఎంతో కొద్దిసేపు మాట్లాడినట్లు బండారు శ్రీకాంత్ రావు స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గజ్వేల్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. సీఎంను కలిసేందుకు వెళ్లిన శ్రీకాంత్ రావుతో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, తిగుల్ మాజీ సర్పంచ్ కప్పర భానుప్రకాష్ రావు, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, నాయకులు గోపాల్ రావు, కిసాన్ సెల్ నాయకులు సింగం రాజు యాదవ్, మైనార్టీ నాయకులు బాబా, యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, కృపానందం, ఎస్సీ సెల్ జగదేవపూర్ నాయకులు రతన్, భూపాల్ రెడ్డి, తిరుపతి, జానీ, ప్రవీణ్, నల్ల శ్రీను, రవి, గజ్వేల్ నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పనికి తగ్గ పారితోషికం ఇవ్వాలి

## సిఐటియు మండల అధ్యక్షుడు ఉపేంద్ర చారి



మంగపేట (గోవిందరావుపేట) ,డిసెంబర్, 26(తెలంగాణ పత్రిక ) ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం 18 వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలని సిఐటియు మండల అధ్యక్షుడు ముమ్మడి ఉపేంద్ర చారి అన్నారు. గురువారం ఆశాల సంఘం అధ్యక్షురాలు అర్రెం కనక లక్ష్మి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం పసర సిఐటియు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉపేంద్ర చారి హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా కార్యకర్తలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఇచ్చే చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాలు గడుపుతున్నారని అన్నారు . కరోనా సమయంలో ఆశ కార్యకర్తలు చేసిన సేవలను ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందని ఆయన తెలిపారు . కేంద్రంలో ఉన్న బిజెపి ఆశా కార్యకర్తలను గుర్తించి వారికి సరైన వేతనాలు ప్రమోషన్ ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెందిందని మండిపడ్డారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్వేల పేరుతో రకరకాల పనులు అప్పగిస్తూ వారిపై పని భారం పెంచిందని కానీ దానికి అనుగుణంగా వేతనాలు చెల్లించడం లేదని విమర్శించారు . పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు . ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎం ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు . అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ కార్యకర్తల రాష్ట్ర వ్యాప్త చైతన్య యాత్ర ఈనెల 27వ తేదీన ములుగు డీఎల్ ర్ గార్డెన్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని మండలంలోని ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి జిట్టబోయిన రమేష్ ఉపాధ్యక్షురాలు చెన్న చంద్రకళ, సహాయ కార్యదర్శి ఏనుగు మాధవి. ఆశా కార్యకర్తలు బత్తుల రమణమ్మ ,.అంబాల కోమల., మసిక రాధిక, శ్యామల, రజిత ,సుభద్ర ,రాధ, చంద్రకళ ,తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సుడిగాలి పర్యటన



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 26:ఆర్మూర్ నియోజకవర్గంలో గురువారం బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. తన హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించడమేకాక నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఇటీవల మరణించిన వారి ఇండ్లకెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెల్లారక ముందే ఆలూరు బైపాస్ రోడ్డు పై వాకింగ్ చేస్తూ స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బైపాస్ రోడ్డు పొడవునా తమ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలు వెలగకపోవడంపై ఆవేదన వ్యక్తంచేశారు. అక్కడి హైలెవల్ బ్రిడ్జ్ ను పరిశీలించారు. కాగా నందిపేట్ డబుల్ రోడ్డుని పరిశీలించి డివైడర్ పొడవునా విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని, మొక్కలు నాటాలని కోరారు. ఆ తరువాత వరుసగా వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

నూత్ పల్లి గురడీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో గంగాసరం గ్రామానికి చెందిన బద్దం సుబ్బారెడ్డి కుమారుడి వివాహ వేడుకకు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మచ్చర్ల గురడీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో బాద్గుణ గ్రామానికి చెందిన తొండాకూర్ గంగారెడ్డి కుమారుడి వివాహ వేడుకకు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆర్మూర్ పట్టణంలోని సప్తగిరి కన్వెన్షన్ లో జరిగిన రోహిత్ వివాహ వేడుకకు హజరై వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారుపెర్కిట్ ఎం ఆర్ గార్డెన్స్ లో జరిగిన నీరడీ రాజా వివాహ వేడుకకు హజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. పెర్కిట్ శ్రావణ్ గార్డెన్స్ లో జరిగిన అల్లూరి హన్మండ్లు కుమారుడి వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెర్కిట్ జీ ఆర్ గార్డెన్స్ లో జరిగిన బట్టు భూమేశ్వర్ కుమారుడి వివాహ వేడుకకు హజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. పెర్కిట్ జీ కే అర్ ఎస్ గార్డెన్స్ లో జరిగిన వన్నెల్ దేవేందర్ కుమారుడి వివాహానికి జీవన్ రెడ్డి హాజరయ్యారు.



# హరి హర పుత్ర అయ్యప్పస్వామి మలధారణ స్వాముల ఆధ్వర్యంలో మహా అన్నదానం



ఏటూరునాగారం(రామన్నగూడెం) డిసెంబర్26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:రామన్నగూడెం గ్రామంలో ని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీ హరిహర అయ్యప్ప స్వామి కుటీర మలధారణ స్వాములు గురువారం రోజున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

గురు స్వామి అల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి విగ్రహానికి గురువారం రోజున తెల్లవారుజామున అభిషేకాలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి అయ్యప్పస్వాములతో పాటు గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి మహా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అయ్యప్ప స్వాముల మహా అన్నదాన కార్యక్రమానికి అశేష జనం రావడంతో ఆలయ ప్రాంగణం అయ్యప్పస్వామి శరణుఘోష తో మార్మోగింది. ఈ మహా అన్నదాన కార్యక్రమం లో గురు స్వామి అల్లి శ్రీనివాస్, స్వాములు సాంగోజు మాధవచారి, బొల్లె ఆదినారాయణ,గార మహేష్, ఆకుల రంజిత్, బొల్లె అర్జున్, పల్లా మహేష్, కుమారస్వామి, సురేష్, రమేష్ ,తదితర మలధారణ స్వాములతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సంపాదకీయం

## జమిలి ఎన్నికలు రాజ్యాంగానికి చేటు

రాజ్యాంగ రూపకల్పన 75వ వార్షికోత్సవ సందర్భంగా దాన్ని రక్షించే విషయమై బిజెపి నేతలు ఉపన్యాసాలు దట్టించిన రెండు రోజుల లోపే మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని దాంట్లోని సమాఖ్య వ్యవస్థనూ దెబ్బ తీసేందుకు ఒక రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశ పెట్టింది. ఇందుకోసం రెండు బిల్లులు సభలో ప్రవేశ పెట్టారు. ఒకటి రాజ్యాంగం 129వ సవరణ బిల్లు, మరొకటి కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లు. లోక్‌సభకూ అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభలకు జమిలిగా ఎన్నికలు జరిపించాలని ఈ బిల్లులు ప్రతిపాదిస్తున్నాయి. రాజ్యాంగ సవరణ బిల్లు మూడు అధికరణాలను సవరించి ఒక కొత్త నిబంధనను రాజ్యాంగంలో ప్రవేశ పెడుతుంది. లోక్‌సభకూ అన్ని రాష్ట్రాల శాసనసభలకు జమిలిగా ఎన్నికలు జరిపించేందుకై మార్గం సుగమం చేయడమే వీటి ఉద్దేశం. ఇందుకోసం రాజ్యాంగం లోక్‌సభకూ రాష్ట్రాల శాసనసభలకు ఇచ్చిన అయిదు సంవత్సరాల కాలవ్యవధిని తీసివేయడం జరుగుతుంది. మొదటి విషయం అన్ని రాష్ట్రాల శాసనసభలకు అయిదేళ్ల కాల పరిమితి ముగియగానే రాష్ట్రపతి ప్రకటించిన తేదీ ప్రకారం లోక్‌సభతో పాటు ఏక కాలంలో ఎన్నికలు జరిగేవిధంగా ఒకే సమయానికి తీసుకురావాలంటే అన్నీ ఏక కాలంలో ఎన్నికలు జరిగేవిధంగా కాల వ్యవధినీ లోక్‌సభ అయిదేళ్ల గడువుతోపాటే ముగించాలి. అందుకోసం కొన్ని శాసనసభల అయిదేళ్ల కాల వ్యవధి ఏక కాలంలో ఎన్నికలు జరిగేవిధంగా ముందుగానే ముగిసేలా కుదించేయాలి. అయిదేళ్ల పదవీ కాలానికి ఎన్నికైన రాష్ట్రాల శాసనసభలపై ఇది మొదటి వేటు. మరో విషయం–లోక్‌సభకూ లేదా రాష్ట్రాల శాసనసభలకు ఇస్తున్న రాజ్యాంగం అయిదేళ్ల పదవీ కాలానికి ఇకపై గ్యారంటీ ఏమీ వుండదు. లోక్‌సభ అయిదేళ్ల పదవీ కాలానికి ముందే రద్దయిపోయేట్టయితే తదుపరి లోక్‌సభ మిగిలిన పరిశేష పదవీ కాలానికి మాత్రమే ఎన్నిక జరుగుతుందని ఒక సవరణ చెబుతున్నది. అంటే లోక్‌సభ అయిదేళ్ల పదవీ కాలానికి ముందే రద్దయిపోయేట్టయితే తదుపరి లోక్‌సభ మిగిలిన రెండేళ్ల పదవీ కాలం మాత్రమే ఉనికిలో వుంటుంది. రాష్ట్రాల శాసనసభల విషయంలోనూ ఇదే విధమైన సవరణ తీసుకొచ్చారు. ఒక రాష్ట్ర శాసనసభ మధ్యలోనే రద్దయిపోతే అప్పుడు మిగిలిన పరిశేష పదవీ కాలానికి మాత్రమే ఎన్నిక జరుగుతుంది. ఉదాహరణకు ఒక రాష్ట్ర శాసనసభ మూడేళ్లకే రద్దయిపోతే అప్పుడు మిగిలిన పదవీ కాలానికి అంటే రెండేళ్లకు మాత్రమే ఎన్నిక జరుగుతుంది. అందువల్ల ఎన్నికైన పార్లమెంటు లేదా శాసనసభ్యుడికి పూర్తి అయిదేళ్ల పదవీ కాలం వుండదు. ఇది రాజ్యాంగం నిర్దేశించిన పార్లమెంటరీ ప్రజాస్వామ్య మౌలిక నిర్మాణానికే వ్యతిరేకం. ఈ విధంగా రాష్ట్ర శాసనసభ కాల వ్యవధిని ముక్కలు చేయడం సమాఖ్య విధానంపైనా ఎన్నికైన సభ్యుల హక్కులపైన తీవ్ర ప్రభావం చూపిస్తుంది. శాసనసభల అయిదేళ్ల పదవీ కాలం అనే ప్రాథమిక హక్కునే ఛిద్రం చేయడంతో రాష్ట్రాల సమాఖ్యలో ప్రతిబింబించే సమాఖ్య (ఫెడరల్) చట్రం బలహీనమై పోతుంది. అంతేగాక కేంద్రంలోని ప్రభుత్వం, పాలించే పార్టీ కుయుక్తులకు తలుపులు తీసినట్టవుతుంది. ఉదాహరణకు ఒక రాష్ట్ర ప్రభుత్వ పతనం వల్ల ఆ శాసనసభ నాలుగేళ్ల పదవీ కాలం తర్వాత రద్దయిపోతే మిగిలిన ఒక్క ఏడాది కోసమే శాసనసభ ఎన్నిక జరపడం అర్థరహిత మవుతుంది. దీనివల్ల ప్రభుత్వం పడిపోకుండా బేరసారాలు జరపడం, లేదంటే రాష్ట్రపతి పాలన విధింపును ఆహ్వానించడమే అవుతుంది. ఫెడరలిజం అంటే అంతరార్థం వైవిధ్య భరితమైన భిన్నత్వంతో కూడిన భాషా సాంస్కృతిక పరిస్థితులనూ రాజకీయ బహుళత్వాన్ని గుర్తించడమే. లోక్‌సభ ఎన్నికలతో అన్ని రాష్ట్రాల శాసనసభల ఎన్నికలనూ బ్రహ్మముడి వేయడమంటే ఒకే కేంద్రీకృత వ్యవస్థలో వాటన్నిటిని నిర్బంధంగా బిగించడమే అవుతుంది. వేర్వేరు సమయాల్లో వచ్చే రకరకాల ఎన్నికల వల్ల వృథా అవుతున్న ఖర్చును తగ్గిస్తుందనేది ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రతిపాదకులు ముందుకు తెస్తున్న ఒక ప్రధానమైన వాదన. అయితే ఇప్పుడు ప్రతిపాదిస్తున్నట్టుగా లోక్‌సభ ఎన్నికలతో అన్ని రాష్ట్రాల శాసనసభల ఎన్నికలనూ కలగలిపే సవరణ వల్ల స్వల్ప వ్యవధిలోనే అనవసరంగా ఎన్నికలు జరపాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ఇప్పుడు ప్రతిపాదిస్తున్న రాజ్యాంగ సవరణ ప్రకారం ఒక రాష్ట్ర శాసనసభ అయిదేళ్ల కాలానికి ఎన్నికవుతుంది. ఆ ప్రభుత్వం పడిపోతే మిగిలిన పదవీ కాలానికి ఎన్నిక జరుగుతుంది. ఫలితమేమంటే అయిదేళ్లలో మిగిలిన కాలం గడచిపోగానే మరో ఎన్నిక వస్తుంది. అంటే అయిదేళ్ల కాలంలో మూడు ఎన్నికలు జరపాల్సి వుంటుంది. ఇదే గనక లోక్‌సభ స్థాయిలో జరిగేట్టయితే దేశ వ్యాపితంగా అయిదేళ్ల కాలంలో మూడు సార్లు ఎన్నికలు జరపాల్సి వుంటుంది. ఇలాంటి అర్థరహితమైన పరిస్థితి ఎన్నికల ఖర్చును అనేక రెట్లు పెరగడానికే దారితీస్తుంది. ఎన్నికల కమిషన్ గనక ఏదైనా రాష్ట్రంలో ఎన్నికలు ఆలస్యంగా జరపాలని భావిస్తే అందుకు అధికారమిచ్చే మరో నిబంధన కూడా ప్రవేశపెట్టిన సవరణలో వుంది. ఎన్నికల కమిషన్ సిఫార్సును రాష్ట్రపతి అమలు చేయాల్సి వుంటుంది. సమాఖ్య విధానంలో వుండే ఒక ప్రాథమిక హక్కునే వమ్ముచేయడానికి ఈ నిబంధనను దుర్వినియోగం చేస్తే సమాఖ్య విధానంలో ప్రాథమిక హక్కునే వమ్ము చేసే ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. బిజెపి పాలకుల కుహనా జాతీయ హిందూత్వ భావజాలమే ఈ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానానికి ప్రేరణగా వుంది. నిరంకుశ కేంద్రీకృత రాజ్యం కోసం అర్రులు చాస్తున్న భావజాలమిది. సమాఖ్య వ్యవస్థకూ వైవిధ్యానికీ, బహుళత్వానికి బద్ధ విరుద్ధమైన భావజాలమిది. అధికతర కేంద్రీకృత రాజ్యాన్ని రుద్దడంలో భాగంగానే మోడీ ప్రభుత్వంసభ్యుల్లో మూడింట రెండు వంతుల మెజార్టీ వుంటేనే ఆమోదం పొందగలుగు తుంది. అంతేగాక సభలో వున్న సభ్యుల్లో సగం మంది సవరణకు అనుకూలంగా ఓటేయాలి. ఆ విధమైన మెజార్టీ లేకుండానే బిల్లులను సభలో ప్రవేశపెట్టి, సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించారు. ఈ అంశాన్ని పార్లమెంటులో ఏదో విధంగా చర్చలో పెట్టి రాజకీయ ప్రచారం చేసుకోవడం, భవిష్యత్తులో ఎప్పుడైనా అనుకూలమైన సమయం కలిసి వస్తుందేమో వేచి చూడటం లక్ష్యంగానే ఇది జరిగింది. ప్రజాస్వామ్యానికి, సమాఖ్యతత్వానికి వ్యతిరేకమైన ఈ సవరణ బిల్లుల స్వభావాన్ని గురించి విస్తృతంగా ప్రచారం చేయడం, ప్రజలలో ఎండగట్టడం అత్యావశ్యకం.

# మండలంలో ఘనంగా సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాలు

### మండల కేంద్రంతో పాటు ఇందుర్తి,ఓగులాపూర్ లో పెద్ద ఎత్తున వేడుకలు...

చిగురుమామిడి,డిసెంబర్26 (తెలంగాణ పత్రిక): పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి, మాజీజెడ్పీటిసి,రాష్ట్ర నాయకులు అందే స్వామి తెలిపారు.గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంతో పాటు ఇందుర్తి,లంబాడిపల్లె,ఓగులాపూర్ తదితర గ్రామాల్లో సిపిఐ పార్టీ వంద సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జెండాలను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక కర్షక ప్రజా శ్రేయస్సుకోసం సమాజ స్థాపన కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ కాన్పూర్ లో ఆవిర్భవించిందని,99సంవత్సరాలు పూర్తి చేసుకుని 100సంవత్సరం లోకి అడుగు పెట్టడం సంతోషంగా ఉందన్నారు .బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ అని కొనియాడారు.దేశంలో వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీలు కాంగ్రెస్, సిపిఐ పార్టీలు అన్నారు. సిపిఐ పార్టీ పేదలకు భూమి కోసం, భుక్తి, విముక్తి కోసం అనేక పోరాటాలు చేసి అనేక మంది పేద ప్రజలకు భూములు పంచిన చరిత్ర సిపిఐది అని అన్నారు.స్వాతంత్ర్యం అనంతరం కూడా సిపిఐ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు చేసిన పార్టీ అన్నారు.తెలంగాణ



స్వరాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందన్నారు.పార్టీ కార్యకర్తలకు అభిమానులకు స్వీట్లు పంపించేసి కేక్ కట్ చేసి, పాటికి అహర్నిశలు కృషి చేసి వృద్ధాప్యంలో ఉన్న వారిని శాలుల కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సదాశివ,సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకొల రాజయ్య,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతల శ్రీనివాస్ రెడ్డి,ఇల్లెందుల నాయకులు గూడెం లక్ష్మి,అందే చిన్నస్వామి,గడ్డం రాంరెడ్డి,కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి,ఉస్మాన్ పాషా,బోయిని మొండయ్య, ముస్కు మాధవరెడ్డి,బూడిద కుమార్, కయ్యం వీరయ్య,గట్టు మొగిలి,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### గత ప్రభుత్వంలో కబ్జా అయిన మున్సిపల్ లే అవుట్ భూములను

# ఏడాది గడిచినా స్వాధీనం చేసుకోలేదు



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 26 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గానికి నేటి మంత్రి, నాటి ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఆక్రమణలపై గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాక్షాత్తు తానే ఫిర్యాదులు చేయడం జరిగింది. కానీ అట్టి ఫిర్యాదులు నేటి వరకు పరిష్కారమైన దాఖలాలే లేవు. ప్రభుత్వ భూములు, మున్సిపల్ లే–అవుట్ భూముల ఆక్రమణలు జరుగుతున్నాయని స్వయంగా నాడు ఫీల్డ్ మీదకు వెళ్లి కబ్జాలపై ప్రశ్నించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోచ్చి ఏడాది పూర్తవుతున్నా గత ప్రభుత్వంలో జరిగిన మున్సిపల్ లే–అవుట్ భూములు,ప్రభుత్వ భూముల కబ్జా సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నం చేయకపోవడం గమనార్హం. మున్సిపల్ సమావేశాలలో వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినా అట్టి ఆదేశాలు మున్సిపల్ సమావేశాల వరకు మాత్రమే వినిపించి తర్వాత పరిస్థితి యథాతథమే.మున్సిపల్ పాలక వర్గం ఏర్పడి 5 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా నేటి వరకు కబ్జాలకు గురైన ఒక్క లే అవుట్ భూమిని కూడా స్వాధీనం చేసుకోకపోవడమే ఉదాహరణగా చెప్పవచ్చు. మున్సిపల్ అధికారులు నిజమైన పట్టాదారుల భూములను కూడా కాసుల కక్కుర్తి కోసం పట్టాదారుల పేర్లను తొలగించి ఆక్రమణదారుల పక్షాన ఇంటి నెంబర్లను నమోదు చేసి పట్టాదారులను అరిగోస పెడుతున్నారు.ఓ పక్క భూ ఆక్రమణలు, మరోపక్క మున్సిపల్ ఇంటి నెంబర్ల బాగోతం కాగా ఖాళీ స్థలం కనపడితే ఖద్దర్ చొక్కా పాగావేసి ప్రజలఆస్తులను తమ అయ్య జాగీరన్నట్లుగా దోచుకుంటున్న సంఘటనలు హుజూర్ నగర్ మున్సిపాలిటీలో రోజుకొకటి వెలుగులోకి వస్తున్నాయి.నాటి గులాబీ చొక్కాలు నేటి అధికార కాంగ్రెస్ పార్టీలోకి మారడంతో అవినీతి మరకలు మాయమై పోయాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి.ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వంలో కబ్జాదారులు భాగస్వాములై వారి కబ్జాలు పెంచుకుంటున్నారే తప్ప హుజూర్ నగర్ ప్రజల ఆస్తులను కాపాడాలని పాలకవర్గం చేసింది ఏమిలేదని పురవాసులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.

# చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేసిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఏటూరునాగారం (ములుగు) డిసెంబర్26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:తేది :26.12.2024 అనగా ఈ రోజున మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో ములుగు జిల్లా,ఏటూరునాగారం మండలంలోని వివిధ గ్రామాల వారికీ ఆలం సుష్మ 32500/- రూపాయలు,పూజారి చిన్ని 60000/-రూపాయలు, బట్టు లక్ష్మయ్య 47500/- -రూపాయలు, దుర్గం జ్యేష్మ 17000/-రూపాయలు, జాడి రజిత 19000/- రూపాయలు మొత్తం 208500/-రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,కన్నాయిగూడెం మండల అధ్యక్షులు అప్సర్



పాషా,మాజీ సర్పంచ్ చేల వినయ్ కుమార్, బ్లాక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్,గ్రామ కమిటీ అధ్యక్షులు కుక్కల రాములు చెన్నెం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఊళ్లేపోచమ్మ ఆలయ పునః నిర్మాణానికి పాత్రికేయుడు ఆర్థిక సహాయం




కొడిమ్యాల డిసెంబర్ 26. తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండల కేంద్రంలోని ఊళ్లే పోచమ్మ ఆలయ పునః నిర్మాణానికి వేములవాడ పట్టణానికి చెందిన విలేకరి రేగురి లక్ష్మణ్,కళ్యాణి దంపతులు 10 వేల రూపాయల విరాళం అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్, కళ్యాణి దంపతులు మాట్లాడుతూ,కొడిమ్యాల మండలంలోని పోచమ్మ ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయకంగా ఆలయ నిర్మాణానికి 10 వేల రూపాయలు చందుర్తి మండలానికి చెందిన విలేకరి వంకాయల కార్తీక్ చేతుల మీదుగా విరాళం అందజేయడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే కులమత బేధాలు లేకుండా అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండే సాంప్రదాయం ఉంటుందన్నారు.ఎల్లప్పుడు ఇలాగే కొనసాగాలని ఎలాంటి విభేదాలు లేకుండా సామరస్యంగా అందరి పండుగలను సాంప్రదాయాలను గౌరవించుకోవాలన్నారు.గ్రామంలో ప్రజల అందరి సహకారంతో పోచమ్మ గుడి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకొని ఉత్సవాలు నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి సి.ఎం కప్ జూనియర్ హ్యాండ్బాల్

# పోటీలకు ఎంపికైనా కోరా పాఠశాల విద్యార్థులు

కొడిమ్యాల డిసెంబర్ 26. తెలంగాణ పత్రిక.. ఈ నెల 22 వ తేదీన అకాడమిక్ హైట్స్ పాఠశాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సి.ఎం కప్ హ్యాండ్బాల్ పోటీలను నిర్వహించారు.ఇందులో బాగంగా, నగరంలోని కోరా పాఠశాల విద్యార్థులు యోగేశ్వరి, సాయి శరణ్య,శ్రీహిత,పూజిత, పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరిచి యోగేశ్వరి,సాయిశరణ్య,శ్రీహిత, పూజిత,రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు . 27,28,29,డిసెంబరు తేదీల్లో వరంగల్లోని జరిగే సి.ఎం కప్ జూనియర్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు.దీనికి గాను పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్,రాంరెడ్డి,సింహాచలం హరికృష్ణ,వంగళ సంతోష్ రెడ్డిలు మొదటి బహుమతిని సాధించిన బాలికలను శాలువా,మెమొంటోలతో సత్కరించారు.తగిన శిక్షణ ఇచ్చిన పి.ఇ.టి దుర్గరాజును ప్రోత్సాహాన్ని అందించిన తల్లితండ్రులని అభినందించారు.ఈ నెల 22 వ తేదీ ఆదివారం జగిత్యాల జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సియం కప్ తైక్వాండో సెలెక్షన్స్ నిర్వహించడం జరిగింది.ఈ సెలెక్షన్స్ లో ఎస్ వి జె సి జూనియర్ కాలేజ్ నుండి జూనియర్స్ అండర్ 42 కేజీల విభాగంలో దీప్తి పాల్గొని బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది




# విప్లవ పార్టీల విలీన పోస్టర్ ఆవిష్కరణ..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 26: హైదరాబాద్ సుందరయ్య భవనంలో ఈనెల 28న,జరిగే విప్లవ విలీన సభ గోడపత్రికలను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యాన నెల్లికుదురు లో గురువారం ఆవిష్కరించారు.అనంతరం ఇరుగు నాగన్న అధ్యక్షతన జరిగిన ప్రచార సభలో తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న మాట్లాడుతూ.. విడిపోయి ఉన్న విప్లవ పార్టీల ఐక్యత అవసరమన్నారు. విలీన సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.చిర్ర యాకన్న, నక్క యాకన్న,యుగంధర్, అనిల్,రమేష్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ..ముస్తఫానగర్ గ్రామ శివారులో పేకాట రాయుళ్ల అరెస్టు..



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 26) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంముస్తఫానగర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారు అన్న నమ్మదగిన సమాచారం మేరకు తమ సిబ్బందితో ముస్తఫానగర్ లోని బట్టల చెరువు ప్రాంతంలో పేకాట స్థావరంపై దాడి చేయగా పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 8850 నగదు నాలుగు చరవానులు మూడు బైకులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ శ్రీకాంత్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు ఎస్సై మాట్లాడుతూ మండలంలోపేకాట ఆడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# ఘనంగా అయ్యప్ప స్వామి రథోత్సవం



ముస్తాబాద్ డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక)గురువారం రోజున ముస్తాబాద్ పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్ప దేవస్థానం. శ్రీ రాజు గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పూజలు అభిషేకాలు అయ్యప్ప స్వాములు భక్తులు ఘనంగా నిర్వహించారు.. అనంతరం అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో విధుల గుండా ఊరేగింపు రథోత్సవం ప్రారంభించారు.. భక్తిశ్రద్ధలతో భక్తి పాటలతో డిజె సప్పులతో అంగరంగ వైభవంగా ఊరేగించారు. చిన్న పెద్ద తేడా లేకుండా భక్తిశ్రద్ధలతో చిన్నారులు మహిళలు హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండోసారి ఎన్నికైన పయ్యాంశెట్టి జగదీష్

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక):–సిద్దిపేటలో జరిగిన 43వ రాష్ట్ర మహాసభల్లో ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండోసారి పయ్యంశెట్టి జగదీష్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా జగదీశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై రాజి లేని పోరాటం చేస్తామన్నారు.విద్యార్థుల సమస్యలని పరిష్కరించాలని,ఈ సంవత్సరం 52 మంది గురుకుల విద్యార్థులు ప్రభుత్వం చేతగానితనం వల్ల అస్వస్థతకు గురైనారని,ఇకనైనా గురుకుల పాఠశాలలో నాణ్యమైనటువంటి భోజన వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని,రెసిడెన్షియల్ విద్యార్థుల సమస్యలని పరిష్కరించాలని, వెంటనే విద్యార్థుల స్కాలర్షిప్లు విడుదల చేయాలని అన్నారు.లేని యెడల విద్యార్థి ఉద్యమ్మాని నిర్మిస్తామని తెలియజేసారు.తన పై నమ్మకంతో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రెండవసారి నియమించిన ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర శాఖకీ ధన్యవాదములు తెలియజేసారు.



# ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు అక్రమం..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 26:ఇందిరమ్మ రాజ్యమంటేనే రాక్షస పాలన ప్రజాపాలనంటే ప్రశ్నించే వారిపై పోలీసులను ఉసిగొల్పడమా? ఇది రేవంత్ రెడ్డి వైఫల్య పాలన శాంతి భద్రతలు నిల్..ప్రజాస్వామ్యం కిల్ నియంతలా రేవంత్..తెలంగాణ పరువు గల్లంతు కాంగ్రెస్ ఆరాచక పాలనను అడ్డుకుంటాం అక్రమ కేసులు, అరెస్టులకు గులాబీ శ్రేణులు భయపడవు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు అక్రమమని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. శ్రీనివాస్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెల్లారక ముందే పోలీసులు శ్రీనివాస్ ఇంటిని చుట్టుముట్టి వచ్చి అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. కుటుంబ సభ్యులకు కూడా కనీస సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నోటీసులు అందించకుండా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఆయన ధ్వజమెత్తారు. ప్రజా పాలన అని సొల్లు కబుర్లు చెబుతూ రాక్షస పాలన సాగిస్తున్నారని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తూ తెలంగాణ రాష్ట్ర పరువు ప్రతిష్టలను గల్లంతు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. హోం మంత్రిత్వ శాఖ ను కూడా తన దగ్గరే పెట్టుకున్న రేవంత్ పాలనలో ప్రజాస్వామ్యం గల్లంతు అని ఆయన ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యమంటేనే రాక్షస పాలన అని ఆయన అన్నారు.



ప్రజాపాలనంటే ప్రశ్నించే వారిపై పోలీసులను ఉసిగొల్పడమా? అని నిలదీశారు. ఇది రేవంత్ రెడ్డి వైఫల్య పాలన. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు నిల్. ప్రజాస్వామ్యం కిల్ అని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సర్కారు రాక్షస ఆనందం ఎక్కువ కాలం నిలవదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, ఉడుత ఊపులకు, బెదిరింపులు, అక్రమ కేసులకు బీఆర్ఎస్ భయపడే పార్టీ కాదని గుర్తుంచుకోవాలి. తెలంగాణ సమాజమే కాంగ్రెస్ ను తరిమికొట్టే రోజు ఎంతో దూరం లేదు. కాంగ్రెస్ ఆరాచక పాలనను అడ్డుకుంటాం.అక్రమ కేసులు, అరెస్టులపై గులాబీ శ్రేణులు తిరగబడితే కాంగ్రెస్ పారిపోక తప్పదు అని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

# భారత గడ్డపై కమ్యూనిస్టు పార్టీకి వందేళ్లు



రాజేంద్రనగర్ ప్రతినిధి,డిసెంబర్26, తెలంగాణ పత్రిక..భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం నాడు జరిగిన కార్మిక వర్గ పోరాటాలు భవిష్యత్తు కర్తవ్యాలు అనే అంశంపై జరిగిన రాష్ట్ర సదస్సులో ఏఐటీయూసీ కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూకార్మిక వర్గం ప్రస్తుతం తీవ్రమైన సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటుందని వీటి నుండి కార్మిక వర్గం బయటపడాలంటే బలమైన కార్మిక ఉద్యమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. భారత గడ్డపై కమ్యూనిస్టు పార్టీకి వందేళ్లు చరిత్ర ఉన్నదని 19 25 డిసెంబర్ 26న భారత నేలపై ఆవిర్భవించిన ఎర్రజెండా గత 99 సంవత్సరాలుగా భారత నేలపై పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక వర్గం తరఫున కష్టజీవుల తరఫున అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన ఉండి పోరాడుతున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఆయన కొనియాడారు. అధికారం కోసం పాకులాడే పార్టీలు దేశంలో చాలా ఉన్న యని కానీ కమ్యూనిస్టు పార్టీ అలాంటిది కాదని కష్టాలు వచ్చినాయి అని అధికారంలో లేమని ఈ రాజ్యం పెట్టే హింసలకు దౌర్జన్యాలకు భయపడలేదని ఆయన గుర్తు చేశారు.ప్రస్తుతం భారతదేశ తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్న ఈ తరుణంలో కార్మిక వర్గ పోరాటాలు ఉద్యమాలు సమరశీలంగా నిర్వహించాల్సిన అవశ్యకత ఉందని ఆయన అన్నారు.రంగారెడ్డి జిల్లా కార్యదర్శులు ఎస్ మల్లేష్ జైపాల్ రెడ్డి ఏఐటీయూసీ జిల్లా నాయకులు కే నర్సింహారెడ్డి గడ్డం జంగయ్య నర్రగిరి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో మాంసాహార ప్యాకెట్లు పంచిన వారిపై చర్యలు తీసుకోండి..పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**-రాజన్న ఆలయ సన్నిధిలో సంప్రోక్షణ కార్యక్రమం**
**-రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి**

వేములవాడ, డిసెంబర్ 26,(తెలంగాణ పత్రిక) :రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ సన్నిధిలో బుధవారం సాయంత్రం కొంతమంది వ్యక్తులు మాంసాహారంతో కూడిన భోజన ప్యాకెట్లను అందజేయడంపై బాధ్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆలయ ఈవో వినోద్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా హిందూ మతానికి చెందిన భక్తుల మనోభావాలకు భంగం వాటిల్లడం పట్ల రాజన్న ఆలయ సన్నిది తో పాటు గుడి చెరువు పరిసరాలు, ఆలయ పశ్చిమ వైపున ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో పుణ్య వచన, సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.



# బీసీ రిజర్వేషన్లకై రాజ్యాంగ సవరణ చేయాలి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక):– బీసీ రిజర్వేషన్లకై రాజ్యాంగ సవరణ చేయాలని బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో, రాష్ట్రంలో బీసీ జనాభా కు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలని అనేక సంవత్సరాలుగా ఉద్యమాలను నడుస్తున్న నేపథ్యంలో ఉద్యమాలకు తలగ్గిన అనేక రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానాలు చేశాయని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో 1996, 2008, 2010లో బీసీ రిజర్వేషన్లపై తీర్మానాలు జరిగాయని, 2014 సం వత్సరం తర్వాత ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలు వీటిపై తీర్మానం చేశాయని, జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు చట్టసభలో 14 శాతం ప్రాతినిధ్యం లేదు అలాగే ఉద్యోగాలలో కేంద్రంలో 11 శాతం మాత్రమే, స్థానిక సంస్థలు బిసి రిజర్వేషన్లు 18 శాతం మాత్రమే, కాంటాక్ట్ పారిశ్రామిక రంగంలో ఒక శాతం మాత్రమే ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం రాజ్యాంగ సవరణ మాత్రమే అని, జనాభా ప్రకారం రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉందని అన్నారు. 103వ రాజ్యాంగ సవరణ చేసి అగ్రవర్ణ కులాలకు 10 శాతం రిజర్వేషన్ పెట్టిన కేంద్ర ప్రభుత్వం, బీసీల రిజర్వేషన్లకు రాజ్యాంగాన్ని సవరణ చేయడంలో మాత్రం కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అలంబిస్తుందని అన్నారు. ఇప్పటికైనా బీసీలకు జనాభా ప్రతిపాదికన సమాన వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితిసీనియర్ నాయకులు శాఖపూరి భీమ్ సేన్, చంద్రగిరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లి మండలం వెంకటరావుపల్లి గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం : ఒకరు మృతి

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 26)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామం లో ఈ రోజు ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం కు సంబందించిన గిన్నె ప్రగతి కుమార్, గణేష్ నగర్ కరీంనగర్ కు చెందిన అతడు పోలీస్ స్టేషన్ కు వచ్చి తన బాబాయి పోలే గట్టయ్య, వేములవాడలో తన తమ్ముడు పోలే ప్రసాద్, నూతన ఇంటి గడప కార్యక్రమానికి తన కారు నెంబర్ ఏపీ 20 ఏఎల్ 4519 హుందాయి ఐ 10 కారులో వేములవాడకు వెళ్లి తిరిగి కరీంనగర్ కు వస్తుండగా ఈ రోజు ఉదయం 9 గంటలకు వెంకట్రావుపల్లి గ్రామం వద్ద ఎలాంటి నిబంధనలు పాటించకుండా రోడ్డుపై ఏపీ జీరో వన్ డబ్ల్యూ 0437 గల లారీని నిర్లక్ష్యంగా రోడ్డుపై నిలుపగా కారులో ప్రయాణిస్తున్న ఫిర్యాదు దారుని బాబాయి గట్టయ్య, నడుపుతున్న కారు అదుపుతప్పి అట్టి లారీకి వెనక నుండి డీ కొనగా ఫిర్యాదిదారుని బాబాయికి తలకు చాతిలో రక్త గాయాలు కాగా అందులో ప్రయాణిస్తున్న అశోక్, తలకు ఇతర చోట్ల గాయాలు అయినాయని అందులో ఉన్న మరో మహిళ అహల్య,కు రెండు కళ్ళకు దెబ్బలు తగిలినాయి తలకు ఇతర చోట్ల గాయాలు అయినాయని అందులో ఉన్న మరో మహిళ అహల్య,కు రెండు కళ్ళకు దెబ్బలు తగిలినాయి అని ఫిర్యాది చిన్నమ్మ మంగకు తలకు ఇతర చోట్ల రక్త గాయాలు కాగా కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి




చికిత్స గురించి తీసుకుపోవాము అని ఫిర్యాదిదారుని చిన్నమ్మ మంగ, చనిపోయినదని ఇతర వ్యక్తులు మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఫిర్యాది గిన్నె ప్రగతి కుమార్ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ ఐ పృథ్వీదర్ గౌడ్ తెలిపారు.

# హక్కుల సాధన కోసం సమిష్టి కృషి

## - మాస్టిన్,మాష్టి ల హక్కుల సాధన కోసం ఉద్యమిద్దామని పిలుపు...
## - మాస్టిన్,మాష్టి రాష్ట్ర అధ్యక్షులుగా నాగెల్లి నరసయ్య ఎన్నిక..



చిగురుమామిడి,డిసెంబర్26 (తెలంగాణ పత్రిక)::మాస్టిన్,మాష్టి హక్కుల సాధన కోసం సమిష్టి ఉద్యమాలకు సిద్ధం కావాలని మాస్టిన్,మాష్టి రాష్ట్ర అధ్యక్షులుగా నాగెల్లి నరసయ్య పిలుపునిచ్చారు.గురువారం పబ్లిక్ గార్డెన్ ప్రక్కనగల టీ.టీ.డీ ఫంక్షన్ హాల్లో మాస్టిన్,మాస్టి హక్కుల పోరాట సమితి ప్రతినిధులు పొన్నాల ప్రశాంత్,నాగేల్లి దుర్గాప్రసాద్ ల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నికను గౌరవ సభాఅధ్యక్షులు బుద్దుల రమేష్ అధ్యక్షుతన సమావేశం నిర్వహించారు.మాస్టిన్,మాష్టి రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నాగేల్లి నర్సయ్యను,రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా నాగేల్లి కిష్టయ్యను,రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గా హైదరాబాద్ కు చెందిన ఇటీకాల లక్ష్మయ్యతోపాటు తెలంగాణా నుండి వచ్చిన 33జిల్లాల అధ్యక్షులు,కార్యదర్శులను కుల సంఘాల ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా నాగేల్లి నర్సయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం తమను గుర్తించిన పాపాన పోలేదని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇవ్వడంలో కూడా తమను ఇబ్బందులకు గురి చేసిందని మండిపడ్డారు.తనపై నమ్మకంతో తనను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని,తనను నమ్మి తనపై పెట్టిన బాధ్యతలు సక్రమంగా నెరవేర్చుతనని హామీ ఇచ్చారు.ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి ఫలం అందరికి అందే ఈ విధంగా బాధ్యత తీసుకుంటానని చెప్పారు.ఎస్సి వర్గీకరణలో ఏ,బీ,సీ,డీ లుగా చేస్తే కులాన్ని ఎస్సి–ఏలో గుర్తింపు ఇవ్వాలని,కులం సర్టిఫికెట్ ను ఆర్డిఓ కార్యాలయం నుండి కాకుండా నేరుగా తహసిల్దార్ ఆఫిస్ నుండి ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.ఈ సమావేశానికి తెలంగాణా నుండి 33జిల్లాల కుల పెద్దలు,కులస్తులు,కార్యకర్తలు హాజరై తెలంగాణా రాష్ట్ర నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక చేశారు.రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక పట్ల కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దర్శనం శంకర్,ప్రధాన కార్యదర్శి నరసింహ,నల్లగొండ స్వామి, రాజమౌళి,చందు,సంతు,పెద్ద శంకర్ రాందాస్,ఎర్ర రాజయ్య తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌కు వ్యతిరేకంగా వివిధ దినపత్రికల్లో కొన్ని ప్రతికూల వార్తలుప్రచురిత మవుతున్నట్లు గుర్తించింది

ఏటూరునాగారం డిసెంబర్26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: ఈ విషయంలో, అన్ని బదిలీలు,పదోన్నతులు వెబ్ ఆపరేషన్ల ద్వారా జరిగాయి, కమిషనర్ గిరిజన సంక్షేమ కార్యాలయంలో కేంద్రీకృతమై ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న ఖాళీలపై 70 శాతం పదోన్నతులు కల్పించడంపై తదుపరి ఉపాధ్యాయులు ఆందోళనకు దిగారు, ఈ విషయంలో, తదుపరి చర్యలు తీసుకోవడానికి కమిషనర్ గిరిజన సంక్షేమ కార్యాలయం నుండి వివరణ కోరారు. కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ల నియామకాలకు సంబంధించి ప్రధాన కార్యాలయం మార్గదర్శకాలుగా మాత్రమే తీసుకోబడుతున్నాయి. పెండింగ్‌లో ఉన్న సమస్యలపై డిప్యూటీ డైరెక్టర్ చక్కగా స్పందిస్తూ చాలా సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించారు మరియు ఐటీడీఏ గా మేము పెండింగ్ సమస్యలపై దృష్టి పెట్టడానికి ప్రయత్నిస్తున్నాము మరియు మిగిలినవి కూడా రాబోయే వారాల్లోక్రమబద్ధీకరించబడతాయి. పెండింగ్‌లో ఉన్న మరిన్ని సమస్యలను మా దృష్టికి తీసుకురావడానికి ప్రోత్సహించడం మంచిది, ఈ క్రిందివిధంగాపరిష్కరించడానికి ప్రయత్నిస్తాము

1. మహబూబాబాద్ జిల్లా సూపర్‌న్యూమరరీ పోస్టులు
2. భూపాలపల్లి ,ములుగు ఎంఎన్ఎం ఖాళీలు.
3. కంటింజెంట్ మరియు రోజువారీ వేతన ప్రాతిపదికన పనిచేసే ఉద్యోగులకు నల్గొండ లైన్‌లో కనీస సమయ ప్రమాణం.
4. పెండింగ్‌లో ఉన్న చాలా మంది అభ్యర్థులకు ఏజెన్సీ సర్టిఫికెట్ల జారీ. 5. వేతనాలు క్రమం తప్పకుండా విడుదల చేయబడుతున్నాయి
6. స్టిచింగ్ ఛార్జీలు విడుదల చేయబడుతున్నాయి.
7. ఏజెసి ఛార్జీలు మరియు గౌరవ వేతనం సమస్యలు పరిష్కరించబడ్డాయి.
8. ములుగు మరియు భూపాలపల్లిలోని అన్ని ఏహెచ్ఎస్ మరియు లలో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి.
9. నవంబర్‌లో నిర్వహించిన జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్.
10. భూపాలపల్లిలో సీనియర్ ఉపాధ్యాయునితో పదోన్నతుల సమస్య కూడా ప్రొసీడింగ్స్ ఇవ్వబడింది.గత సంవత్సరం, గిరిజన సంక్షేమ ఉద్యోగుల కృషి ద్వారా మంచి ఎస్ఎస్‌సి ఫలితాలు సాధించాము, నాణ్యమైన విద్యను కొనసాగించడానికి సౌకర్యాలు కల్పించడం ద్వారా పాఠశాలల పటిష్టతను, విద్యార్థుల నమోదును మెరుగుపరచడానికి మనమందరం ప్రయత్నిస్తున్నాము. గిరిజన సంక్షేమ పాఠశాలలు మరియు వసతి గృహాలలో తక్షణ మరమ్మతులు మరియు కనీస సౌకర్యాలు కల్పించడం కోసం, ఖాళీలను గుర్తించడానికి పాఠశాల లను సందర్శించడానికి ఐటిడిఎ అధికారులను ఆదేశించదమైనది.

దీని ప్రకారం ములుగు, భూపాలపల్లి పాఠశాలలకు, హాస్టళ్లకు అత్యవసర మరమ్మతులు, కిచెన్‌షెడ్, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం, విద్యుద్దీకరణ, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ తదితర పనుల కోసం ఐటీడీఏ అధికారుల సూచన మేరకు రూ.1కోటి 77లక్షలు మంజూరు చేసింది. పాఠశాలలకు మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు, వైద్య శిబిరాలు నిర్వహించేటప్పుడు మరియు సంబంధిత పాఠశాలలు మరియు హాస్టళ్లలో విద్యార్థులకు చికిత్స చేయుటకు వైద్య బృందాలను నియమించ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటన్నాము పైన పేర్కొన్న వాటికి అదనంగా ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని అన్ని గిరిజన సంఘాలను అభ్యర్థించడ మైనది మరియు భవిష్యత్తులో సమస్యలను పరిష్కరించేందుకు ఐటీడీ ప్రయత్నిస్తుంది.

## జిల్లా సెషన్స్ కోర్టు నందు
# అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొబ్బా కోటి రెడ్డి

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 26:సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ లో ని రెండవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు నందు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా న్యాయవాది బొబ్బా కోటి రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. దీంతో గురువారం ఆయన పదవి బాధ్యత స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన యొక్క అనుభవాన్ని పరిగణలోకి తీసుకుని, తనకు ఈ పదవి రావడానికి సహకారం అందించిన గౌరవ నీయులు రాష్ట్ర మంత్రి వర్గీయులు శ్రీ ఎన్.ఉత్తమ కుమార్ రెడ్డి గారికి ధాన్యవాదములు తెలియజేసారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని ప్రభుత్వ కేసులో నిజాయతీగా పని చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని తెలియజేసారు. తన నియమకానికి ఆశీస్సులు అందిచ్చిన కోదాడ శాసన సభ్యురాలు శ్రీమతి పద్మావతి రెడ్డి గారికి మరియు హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అద్యక్షులు సాముల రామి రెడ్డి మరియు సహచర న్యాయవాదులు అందరికి కృతజ్ఞతలు తెలిపేరు. ఆయన నియమకం పట్ల మిత్రులు అన్నపరెడ్డి లక్ష్మారెడ్డి, నరాల కొండా రెడ్డి, చిలకల శ్రీనివాస్ రెడ్డి, కందిబండ నరసింహారావు తదితరులు హర్షం వెలిబుచ్చారు.



## స్మశాన వాటికకు దారి లేక ఇబ్బంది
# పడుతున్న అంబేద్కర్ కాలనీ ప్రజలు

**అధికారులు స్పందించకపోతే జనవరిలో ఉద్యమం మొదలు పెడతాం అంటున్న నాయకులు**

చంద్రగొండ మండలం డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలో గల అంబేద్కర్ కాలానికి చెందిన దళిత సోదరులకు,ఎవరైన మరణిస్తే దహన సంస్కరణకు స్మశాన వాటికకు తీసుకువెళ్లడానికి దారి లేక ఇబ్బందులు పడుతున్నారని సామాజిక మాధ్యమాల్లో తెలుసుకొన్న ఆదివాసీ నాయుకులు తంబర్ల రవి చంద్రుగొండలో ఉన్న బిజెపి, టిడిపి పార్టీ నాయకులతో కలిసి దళిత సోదరులను కలుపుకొని స్మశానానికి వెళ్లే దారిని పరిశీలించారు,(

పభుత్వాలు మారుతున్న పేదల బతుకులు మారడం లేదని ఎంతోమంది అధికారులకు ఎన్నోసార్లు వినతిపత్రం ఇచ్చిన కూడా స్పందన లేకపోయిందని,ధీనిపై మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోతే కలిసొచ్చే పార్టీలతో కలిసి పార్టిలకతీతంగా జనవరిలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు గుగులోత్ శ్రీనివాస్ నాయక్,కోడెం నాగేశ్వర్రావు , టిడిపి మండల మహిళా నాయకురాలు విజయలక్ష్మి , టిడిపి మండల అధ్యక్షులు వారధి సత్యనారాయణ ,చాపలమడుగు వెంకటేశ్వరరావు (బుజ్జి),దళిత సంఘాల నాయకులు లక్ష్మీనారాయణ ,విజయ్ తధితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుడి పుట్టినరోజుకు కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి 27 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని కాకర్లపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మైనుద్దీన్ పుట్టినరోజు సందర్భంగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి మాజీ డిసిసి అధికార ప్రతినిధి కేక్ కట్ చేసిపుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో జిల్లా మండల స్థాయి నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే నిరుద్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసినందుకు పుట్టినరోజు కూడా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం లో నా పుట్టినరోజు జరుపుకోవడం కూడా నా అదృష్టం కలిసి వచ్చిందని మైనుద్దీన్ ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా నాయకులకు మండల స్థాయి నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## పాల ఉత్పత్తిదారుడి కూతురికి పుస్తె మట్టెలు అందజేత...



చిగురుమామిడి,డిసెంబర్26:(తెలంగాణ పత్రిక):మండల పరిధిలోని గాగిరెడ్డిపల్లె గ్రామ పరిధిలోని మౌటంపల్లికి చెందిన సుందరగిరి పాల ఉత్పత్తి దారుల సంస్థ సభ్యుడయిన గుడిపల్లి రాజు కూతురు అఖిల వివాహానికి కరీంనగర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో డెయిరీ అధ్యక్షులు పిట్టల తిరుపతి పుస్తె మట్టెలు గురువారం పెళ్లికూతురు తండ్రికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తి దారుల డైరెక్టర్లు గండికోట చిన్న శ్రీనివాస్,బట్టు మల్లయ్య,శ్రీమూర్తి శ్రీనివాస్, పెసరు శ్రీనివాస్,పి.రమేష్, గందె రాజు,తాళ్లపల్లి సంపత్, కాశ బోయిన రమేష్, ఎనగందుల శారద,కార్యదర్శి మెడబోయిన శ్రీనివాస్, వెంకటేష్,గంగారాజు,రాజ్ కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ మండలంలో జోరుగా సాగుతున్న అక్రమ మొరం వ్యాపారం...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 26 బోధన్ మండలంలోని అంబాపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో కొందరు అక్రమార్కులు తమ జీరో వ్యాపారాన్ని యదేచ్చగా కొనసాగిస్తున్నారు. ఎందుకు రెవెన్యూ శాఖలోని కొందరు అక్రమ మొరం వ్యాపారస్తులకు అండగా నిలుస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బుధ, గురువారం రెండు రోజులు సెలవు దినాలు కావడంతో మొరం వ్యాపారులు రెచ్చిపోయి యదేచ్చగా మొరం అక్రమ రవాణాకు తెర లేపారు. రాత్రి పగలు తేడా లేకుండా మొరం సాగిస్తున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో మొరం రవాణా జోరుగా సాగుతుంది. సామాన్య ప్రజల అవసరాలు అదునుగా చేసుకున్న వ్యాపారస్తులు 2500 నుండి 3 వేలకు విక్రయిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

## తుర్కయంజాల్ లో జెనిత్ హాస్పటల్ ప్రారంభం

తుర్కయంజాల్ మున్సిపాలిటీ డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక):- తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో 21వ వార్డులో శ్రీరామ్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 12 లో నూతనంగా ఏర్పాటు చేసిన జెనిత్ హాస్పటల్ ను తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ,టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్ ప్రారంభోత్సవం ముఖ్య అతిథులుగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.తక్కువ ఖర్చుతో పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని యాజమాన్యానికి కొత్త కుర్మ మంగమ్మ సూచించారు. అనంతరం హాస్పిటల్ నిర్వాహకులు కొత్త కుర్మ మంగమ్మ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో కౌన్సిలర్ ఉదయశ్రీ గోపాల్ రెడ్డి,హాస్పిటల్ యాజమాన్యం సుధాకర్ రెడ్డి,రమేష్ గౌడ్,గుండ శ్రీశైలం,లోహిత్ రెడ్డి,ఎరుకల రవి,తదితరులు పాల్గొన్నారు.



# కె ఎల్ ఆర్ ఫుట్బాల్ స్పోర్ట్స్ క్లబ్, క్రీడాకారులకు కిట్ల పంపిణీ

**- నిర్వాహకులు కే కృష్ణ కుమార్ రెడ్డి - ముఖ్య అతిథి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు.- పెబ్బేరు టౌన్, మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు- క్రీడలతోనే మానసిక ఉల్లాసం భౌతిక దృఢత్వం ఏర్పడుతుంది**





పెబ్బేరు డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక):పెబ్బేరు మున్సిపల్ పట్టణ కేంద్రంలో గురువారం రోజు కేఎల్ఆర్ స్పోర్ట్స్ నిర్వాహకులు కే కృష్ణ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడాకారులకు కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి, వచ్చారు. అదేవిధంగా మున్సిపల్ వైస్ పర్సన్ శ్రీమతి ఎద్దుల కర్ణ శ్రీ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు, యాదవ్ సింగిల్ విండో అధ్యక్షులు గౌని కోదండరామిరెడ్డి, పాల్గొని క్రీడాకారులకు కిట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు కేకృష్ణకుమార్రెడ్డి, ఎండి అప్సరుకు సన్మానం చేశారు. పెబ్బేరు ఫుట్బాల్ క్రీడను రాష్ట్ర స్థాయిలో ఉంచిన వీరికి కృతజ్ఞతలు తెలియజేశారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసం భౌతిక దృఢత్వం ఏర్పడుతుందని అప్పుడే చదువుపై శ్రద్ధ వస్తుందని క్రీడారంగంలో రాణించిన వారు సైతం విద్యారంగంలో కూడా రాణిస్తారని తెలిపారు. క్రీడలకు సంబంధించిన ప్రభుత్వ పరంగా అందాల్సినటువంటి అన్ని విషయాలలో మీకు తోడుంటామని తెలపడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లా మత్స్య కార్మిక చైర్మన్ నందిమల్ల యాదయ్య, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు మన్యం, బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకటరత్నం నాయుడు, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వల్లపు రెడ్డి రణధీర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ముస్తాక్, బున్యదిపురం నరేందర్,జనపల్లి మహేశ్వర్ రెడ్డి తోమాలపల్లి కృపాకర్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి హరి కుమార్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి పాతపల్లి చంద్రశేఖర్, వనపర్తి నియోజకవర్గ నాయకులు కోళ్ల వెంకటేష్ బీర్ల జనార్దన్ సాగర్ ఎండి బాబా వెంకటేష్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాశోక్ రెడ్డి,శేరుపల్లి వెంకటేష్ సాగర్,డైరెక్టర్ కృష్ణయ్య, శ్రీనివాస్ యాదవ్, దేవన్న గౌడ్ బొట్టన శ్రీను కేఎల్ ఆర్ స్పోర్ట్స్ నిర్వాహకులు ఎండి అఫీసర్ కాంగ్రెస్ పార్టీ వివిధ స్థాయిల నాయకులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు క్రీడాభిమానులు క్రీడాకారుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేధిస్తున్నాడని కట్టుకున్నోడిని

# చంపి మూట కట్టి పడేసింది

**....మైలార్దేవ్పల్లి లో గోనే సంచిలో మృత దేహం కలకలం ను ఛేదించిన పోలీసులు**



రాజేంద్రనగర్ ప్రతినిధి,డిసెంబర్ 26, తెలంగాణ పత్రిక..మైలార్ దేవ్ పల్లి లో గోనే సంచిలో మృత దేహం కలకలం రేపిన కేసును రాజేంద్రనగర్ మైలార్దేవ్పల్లి పోలీసులు చేదించారు.నిత్యం వేధించడం తో హతమార్చినట్లు హతుడి భార్య ఆమె సోదరి పోలీసుల ముందు ఒప్పుకున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మైలార్దేవ్పల్లి డివిజన్ లో గత రెండు రోజుల క్రితం పారిశుధ్య కార్మికులు మురుగు కాల్వలో ఉన్న గోనే సంచి లోంచి దుర్వాసన వస్తుండడం తో గుర్తించిన కార్మికులు పోలీసులకు సమాచారం అందించిన విశయం విదితమే గుర్తు తెలియని వ్యక్తి గా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.గుర్తుతెలియని హత్య కేసును మైలార్దేవ్పల్లి పోలీసులు ఛేదించారు. మృతుడు ఎమ్డి ముంతాజ్ ఆలం వయస్సు 40 సంవత్సరాలు బీహార్కు చెందిన వ్యక్తిగా గుర్తించారు ఉడెన్ గడ్డ వద్ద చికెన్ సెంటర్లో పనిచేస్తున్నాడని. అతని భార్య పేరు రోషన్ కాటూన్ 35 సంవత్సరాలు ఆమె సోదరి నీ నిత్యం వేదిస్తుండడంతో అతనిని హత్య చేసి గత శుక్రవారం నాడు మృత దేహాన్ని ప్యాసింజర్ ఆటోలో తీసుకెళ్లి డ్రైనేజీలో పడేసి ఏమీ తెలియనట్లు ఇంటికి వెళ్ళిపోయారు. తమదైన స్టైల్ లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించి నిందితులను గుర్తించి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్కు పంపారు.

## ఆకాలంగా మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం

### టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) డిసెంబర్ 26:ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఆలు పాక భోదపురం, పంచాయతీల పరిధిలో ఇటీవల అకాలంగా మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప రాంబాబు , భోదాపురం పంచాయతీలోని ఇటీవల వాళ్ళ కాలంలో బాడిస ప్రసాద్ , అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం జరిగినది, ప్రసాద్ భార్యకి నవనీతకు, ఆర్థిక సాయం చేయడం జరిగినది, అదేవిధంగా భోదపురంలోని గట్టుపల్లి మూగరాజు అనారోగ్యంతో మరణించడం జరిగినది, మృగరాజు భార్యకి గట్టుపల్లి, ధనలక్ష్మి, కి మరియు ఆలుబాక పంచాయతీ పరిధిలోని తానిపర్తి గ్రామానికి చెందిన దుర్గం సోమరాజు, పాము కాటుకు మరణించినాడు, సోమరాజు భార్య మాధవికి ఆర్థిక సాయం చేయడం జరిగినది,, రాంబాబు ఈ కుటుంబాలలో కలిపి సుమారు 25000 ఆర్థిక సాయం చేయడం జరిగినది, ఆర్థిక సాయంతో పాటు వాళ్ల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు అన్ని లబ్ది పొందే విధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షులు ఎస్.కె ముస్తాక్, మాజీ,సర్పంచులు పి ఆదిలక్ష్మి, సోడి రాధా, మాజీ ఉప సర్పంచ్ బి.సమ్మక్క పార్టీ సీనియర్ నాయకులు, శంకర చంటి, బీ సమ్మయ్య, పి.రాజు, తెల్ల ఆనంద్ కుమార్, కన్నారావు, శ్యామల రమేష్, పి.సమ్మయ్య, తాటి నాగేంద్ర, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు ఉన్నట్లా లేనట్లా...?

- **నామమాత్రం తనిఖీలు**
- **చోద్యం చూస్తున్న అధికారులు**
- **పర్యవేక్షణ లేని అధికార యంత్రాంగం**
- **జిల్లా పాలన అధికారి స్పందించేనా..?**



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26:కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ ఉన్నారా లేదా అనే సందిగ్ధంలో జిల్లా ప్రజలు?, తనిఖీల పేరుతో కాలయాపన చేస్తున్న అధికార యంత్రాంగం. ఏ పనైనా ఫోన్లో మాట్లాడాల్సిందే? నేను ప్రస్తుతం ఈ జిల్లాలో లేను వేరే జిల్లాలో ఉన్నాను మీ జిల్లాకు వచ్చినప్పుడు కలవండి? నాకు మూడు జిల్లాలు ఇన్చార్జి బాధ్యతలు ఉన్నాయి? అయితే మీ సమస్య ఏదైనా ఉంటే రాతపూర్వకంగా కార్యాలయంలో ఇచ్చి వెళ్లండి? జిల్లా కేంద్రంలోని పూత వేటు దూరంలోకామారెడ్డి పట్టణంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు శూన్యం అనే చెప్పవచ్చు. ఉదాహరణకు ఢిల్లీ వాలా స్వీట్ హౌస్స్ షాప్లో స్టీల్ పాత్రలు తోమే స్టీల్ స్క్రబ్బర్ స్వీట్ ముక్కలలో వచ్చిన వైనం , పట్టించుకోని ఫుడ్ ఇన్స్పెక్టర్ , నామమాత్రంగా తనిఖీలు ఫుడ్ ఇన్స్పెక్టర్ ఫోన్ చేస్తే అందుబాటులో లేని వైనం, ఫోన్ లో మాట్లాడితే మీరు ఏదైనా ఇవ్వాలనుకుంటే రాతపూర్వకంగా ఇవ్వాలని జర్నలిస్టులకు హుకుం జారీ చేస్తున్నా అధికారులు,ఇంత జరుగుతున్న తనిఖీలు చేయకపోవడం ద్వారానే గతంలో కామారెడ్డి పట్టణంలో బిస్కెట్ ప్యాకెట్ లో ఇనుప ముక్కలు, ఐస్ క్రీమ్ లో బొద్దింకలు ఈగలు ఇలాంటివి తెలుగులోకి వచ్చిన ఘటన మరిచిపోక ముందే?ఇలాంటివి తరచూ జరుగుతున్నాయని ఆహార ప్రియుల బాధితుల ఆవేదన, ఢిల్లీ వాళ స్వీట్స్ షాప్ లో స్వీట్స్ తీసుకెళ్లి ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ తీసి చూస్తే స్వీట్ లలో స్టీల్స్ స్క్రబ్బర్ రావడం ఏంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ముందుగా చిన్న పిల్లలు తిని ఉంటే చిన్నపిల్లలు చనిపోయే పరిస్థితి ఉండేదని , ముఖ్యంగా చెప్పాలంటే ఫుడ్ ఇన్స్పెక్టర్లు తనకి లేకపోవడం ద్వారానే ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఢిల్లీ వాల స్వీట్స్ షాపును వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు.అసలు కామారెడ్డిలో స్వీట్ షాప్ పెట్టాలంటే నిబంధనలకు అతీతంగా స్వీట్ షాప్స్ పెడుతున్నారు.కానీ షాపులను తనిఖీ చేయడంలో ఫుడ్ ఇన్స్పెక్టర్లు నిర్లక్ష్యం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు.



## ఎ బి వి పి తెలంగాణ రాష్ట్ర కార్యసమితి సభ్యులుగా దొంతగోని శివకృష్ణ



రంగారెడ్డి డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక):-అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యసమితి సభ్యులుగా దొంతగోని శివకృష్ణ నియమితులయ్యారు. 43వ రాష్ట్ర మహాసభలు 23,24,25 సిద్దిపేటలో జరుగుతున్న సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జానారెడ్డి,తెలంగాణ రాష్ట్ర కార్యసమితి సభ్యులుగా దొంతగోని శివ కృష్ణ ని నియమించారు. ఈ సందర్భంగా దొంతగోని శివ కృష్ణ మాట్లాడుతూ తన పై నమ్మకంతో ఏబీవీపీ రాష్ట్ర కార్యసమితి సభ్యులుగా బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.విద్యారంగ సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు.రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందే విధంగా అభివృద్ధి తరపున పోరాటం చేస్తానని అని అన్నారు.

## 'వేం'బర్త్ డే వేడుక.. పండ్లు పంపిణీ



(తెలంగాణ పత్రిక) ఇసుగుర్తి డిసెంబర్ 26: మండల కేంద్రం ఇసుగుర్తిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి బర్త్ డే వేడుక గురువారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పి ఎస్ ఎస్, ఎ ఎం సి డైరెక్టర్లు కొట్టం మహేందర్ రెడ్డి,కొట్టం రామ్ రెడ్డి,నాయకులు సతీష్,ఒర్రె కవిత,గుజ్జునూరి బాబురావు,రావుల మల్లేశం,చిన్నాలకట్టయ్య, బైరు శ్రీనివాస్ గౌడ్,వల్లంల మురళి,గందు అజయ్, కయ్యం యాకాంతం గౌడ్,కొట్టం చరణ్, మరద హరికృష్ణ,మామిడి జనార్ధన్,సలీం,సుధీర్, రాములు,నారాయణ,రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే దొంతి కృషితో పాఖాలకు గోదావరి జలాలు విడుదల



నర్సంపేట డిసెంబర్ 26(తెలంగాణ పత్రిక ప్రతినిధి) గంగమ్మకు పుష్పాంజలి సమర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యద్ద జగన్మోహన్ రెడ్డి, ఏ ఎం సి వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు ఈ వేసంగి పంటకుగాను పూర్తి ఆయకట్టుకు నీరందించాలనే కృతనిశ్చయంతో ఉన్న నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవ చూపి పాఖాల సరస్సు కు గోదావరి జలాలు విడుదల చేయించారు. అవి ఈరోజు అర్ధరాత్రి పాఖాల సరస్సుకు చేరడంతో గంగమ్మ తల్లికి పుష్పాంజలి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యద్ద జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ %c% మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ డి ఈ రమేష్ బాబు, ఏ ఈ రమేష్, మండల నాయకుడు వీరమనేని సాగర్ రావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలగందుల రాజు, రంగాపురం గ్రామపార్టీ అధ్యక్షుడు పిండి కుమార్, ఐ బి సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ప్రాంగణంలో మాంసాహార ప్యాకెట్లు.. పోలీసుల కౌన్సెలింగ్



వేములవాడ, డిసెంబర్ 26 తెలంగాణ దినపత్రికవేములవాడ రాజన్న ఆలయ ప్రాంగణంలో అన్యమతస్తులు మాంసాహార ప్యాకెట్లు పంపిణీ చేశారని బీజేపీ, హిందూ సంఘాల నేతలు మండిపడుతూ బీజేపీ, విశ్వహిందూ పరిషత్ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అన్యమత ప్రచారం జరగలేదని, పలు ఫౌండేషన్ల వారు నిరుపేదలకు, యాచకులకు బయట పంపిణీ చేస్తే వారు ఆలయ ఆవరణలోకి వెళ్లి తిన్నట్లు తెలుస్తోంది. పంపిణీ చేసిన వారిని స్టేషన్కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు.

## పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి

మానకొండూర్, : పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని సీపీ అభిషేక్ మోహంతి పోలీసులకు సూచించారు. మానకొండూర్ పోలీస్స్టేషన్నుఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్లో పొందుపర్చాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్లో పొందుపర్చాలన్నారు. స్టేషన్లో నమోదయిన సైబర్ నేరాలు, విజిబుల్ పోలీసింగ్పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు పోలీస్ అధికారులను నియమించాలని ఆయన ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు సూచనలు చేశారు. కార్యక్రమంలో సీఐ లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# కేవల్ కిషన్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

## - సిపిఎం గజ్వేల్ మండల కమిటీ ఆధ్వర్యంలో 23వ వర్ధంతి సభ
## - సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 26, (తెలంగాణ పత్రిక):తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కేవల్ కిషన్ స్ఫూర్తితో సిద్దిపేట జిల్లాలో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. కేవల్ కిషన్ 63వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం కేవల్ కిషన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ కేవల్ కిషన్ 1950లో తహసిల్దార్ ఉద్యోగం వచ్చినా వదిలిపెట్టి ప్రజాసేవకు అంకితమయ్యారని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో మెదక్ ప్రాంతంలో భూ పోరాట ఉద్యమాలు నిర్వహించారని, వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచడం జరిగిందని అన్నారు. చెరువుల నిర్మాణం కోసం, మరమత్తుల కోసం ఉద్యమాలు చేసి సాధించడం జరిగిందని అన్నారు. ఆయనకు సంబంధించిన భూమిని కూడా పేదలకు పంచడం జరిగిందని తెలిపారు. ప్రజా ఉద్యమాలు చేస్తున్న క్రమంలో భూస్వాముల గుండాల చేతిలో చేగుంట మండలం పొలంపల్లివద్ద హత్యకు గురయ్యాడని అన్నారు. అతని మరణానంతరం కేవలం కిషన్ కుటుంబ సభ్యులు మెదక్ మున్సిపల్ చైర్మన్ గా, ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగిందని అన్నారు. ఆయన స్ఫూర్తితో మెదక్ గ్రామాలలో తమ కుటుంబంలో పుట్టిన ఆడపిల్ల, మగ పిల్లలకు కిషన్ పేరుతో నామకరణాలు



చేశారని అన్నారు. అరవై సంవత్సరాలు దాటినా ఇప్పటికీ కేవలం కిషన్ సమాధి వద్ద ప్రతి సంవత్సరం డిసెంబర్ 26న జాతర నిర్వహిస్తారని అన్నారు. కేవల్ కిషన్ ను స్ఫూర్తిగా తీసుకొని నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్, రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక, మనుధర్మ శాస్త్ర విధానాలపై పోరు సలుపుతామని, ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు. భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు ప్రజలు సహకారం అందించాలని ప్రత్యక్షంగా భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బండ్ల స్వామి, మండల కార్యదర్శి రంగారెడ్డి, వెంకట చారి, ఐలయ్య, రాణి, రాజు, ప్రవీణ్, రాజులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం

## - మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 26, (తెలంగాణ పత్రిక):బిఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టుచేయడం అప్రజాస్వామికమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం ఉదయం ఎటువంటి నోటీసుల జారీ చేయకుండా ఇంట్లోకి చొరబడి బలవంతంగా అరెస్టు చేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్ ను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరమ్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్, కొండపాక్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు చంద్ర మోహన్ రెడ్డిలతో కలిసి అరెస్టు ఖండిస్తూ మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బిఆర్ఎస్ తరపున ప్రశ్నిస్తున్న ఆయనపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన బాధ్యత ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్గా చురుకైన పాత్ర పోషించారని అన్నారు. కేవలము చెత్త కాగితాలకే పరిమితమైన కమీషన్ ను ఎటువంటి ఫిర్యాదులు పరిష్కారం లేకుండా కుప్పలుగా ఉన్న అన్ని సమస్యలును పరిష్కరించి ఎస్సీ ఎస్టీ కమీషన్ పట్ల భరోసా, నమ్మకం కలిగించిన నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ అని గుర్తు చేశారు. అదే విదంగా వైద్య సేవలు మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో, హరీష్ రావు నాయకత్వంలో వైద్య ఆరోగ్యశాఖలో కీలకంగా పని చేసి గణనీయంగా మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. బిఆర్ఎస్ అధినేత ఏ పిలుపు ఇచ్చిన అటు ఉద్యమంలో అటు గత కేసీఆర్ ప్రభుత్వంలో నేడు ప్రతిపక్షములో నిరంతరం ప్రజా ప్రయోజనాల కోసం పని చేసే వ్యక్తి ఎర్రోళ్ల అని అన్నారు. రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయమని అడుగుతున్న ప్రతి ఒక్కరిపై ఏదో విదంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అనడానికి సాక్ష్యం ఈ అక్రమ అరెస్టులేనని తెలిపారు. ప్రజా పాలనలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీ ని ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారని అన్నారు. ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి అణచివేతతో బిఆర్ఎస్ గొంతునొక్కే విఫల యత్నం చేస్తున్నారని అన్నారు. రోజురోజుకూ కాంగ్రెస్ పై ప్రజల్లో పెరిగిపోతున్న వ్యతిరేఖతాను ఎలా ఆపాలో తెలియక ప్రధాన ప్రతిపక్షాన్ని బిఆర్ఎస్ నాయకులపై సర్వశక్తులు ఒడ్డుతున్నారని అన్నారు. తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విష సంస్కృతి కాంగ్రెస్ తీసుకొస్తుందని మండి పడ్డారు. బిఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్తకాదని, అరెస్టులు అంత కన్నా కాదని, ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరని అన్నారువారి వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, సంతోష్ రెడ్డి, నాయకులు ఉమర్, బైరం శివకుమార్, మోహన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ అప్రజాస్వామికం.. అక్రమం..



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 26, (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అరెస్టుచేయడం అప్రజాస్వామికం, అక్రమమని పలువురు గజ్వేల్ బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. నోటీసులు జారీ చేయకుండా బలవంతంగా ఎర్రోళ్ల శ్రీనివాస్ ను అరెస్టు చేయడం సరికాదని వారు అన్నారు. దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బిఆర్ఎస్ తరపున ప్రశ్నిస్తున్న ఎర్రోళ్ల శ్రీనివాస్ పై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని ప్రభుత్వం చూస్తుందని తాము భావిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గా పనిచేసిన సందర్భంలో ఎటువంటి ఫిర్యాదులు, పరిష్కారం లేకుండా కుప్పలుగా ఉన్న అన్ని సమస్యలును పరిష్కరించి ఎస్సీ ఎస్టీ కమీషన్ పట్ల ప్రజలలో ఒక భరోసా, నమ్మకం కలిగించారని, వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా వైద్య ఆరోగ్యశాఖలో గణనీయంగా మార్పులు తీసుకురావడంలో శ్రీనివాస్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల ప్రయోజనాల కోసం పని చేసే వ్యక్తి ఎర్రోళ్ల శ్రీనివాస్ పై రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ కక్షకట్టిందని పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నించడం వల్లే కక్ష సాధింపు చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# సీఎంఆర్ఎఫ్ పథకాన్ని అర్హులు సద్వినియం చేసుకోవాలి

## సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేసిన లింగారావు



కొండపాక, డిసెంబర్ 26, (తెలంగాణ పత్రిక): అర్హులైన నిరుపేదలు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కొండపాక మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వాసరి లింగారావు అన్నారు. గురువారం ఆయన దుద్దెడ గ్రామానికి చెందిన బసవరాజ్ పోచవ్వ భర్త కనకయ్య, జక్కుల లక్ష్మీ భర్త ఓజయ్య కుటుంబాలకు గురువారం దుద్దెడ గ్రామపంచాయతీ పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సీఎంఆర్ఎఫ్ చెక్కు ద్వారా 60 వేల రూపాయలు, 13 వేల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగారావు మాట్లాడుతూ పేదలకు ఆపన్న హస్తంగా సీఎం సహాయ నిధి ఎంతో తోడ్పడుతుందని, వారి కుటుంబాలకు ఆర్థిక తోటుబాటును అందిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి నిరంతరం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం పనిచేస్తుందని, ఇందిరమ్మ రాజ్యంలో ఎటువంటి కష్టాలు ఉండవని, సకల జనులకు ఆనందాన్ని ఇచ్చేదే ఇందరమ్మ రాజ్యం అని కొనియాడారు. ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి వారి కుటుంబాలకు ఎంతో ఆసరాగా, బాసటగా నిలుస్తుందని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గజవెల్లి సుదర్శన్ గారు, పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ గారు, మాజీ ఎంపీపీ పద్మ నరేందర్ గారు, దుద్దెడ గ్రామ మాజీ సర్పంచ్ మహాదేవ్ గారు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము మల్లికార్జున్ గారు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంజా చిరంజీవి గారు, దుద్దెడ గ్రామ శాఖ అధ్యక్షులు అఖిల్ గారు, ఆరేపల్లి శ్రీనివాస్ గారు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజుగారు, కనకారావు, ఆరేపల్లి భాస్కర్ గారు, నరేందర్ నర్సింలు గారు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# తొండుపల్లిలో నూతన హెూటల్ ను ప్రారంభించిన ..ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి, డిసెంబర్ 26, తెలంగాణ పత్రిక.. వేగంగా విస్తరిస్తున్న శంషాబాద్ పట్టణంలో నూతన హంగులతో కూడిన హెూటల్ ను గురువారం నాడు రాజేంద్రనగర్ శాసనసభ సభ్యులు ప్రారంభోత్సవం చేశారు. సకల సౌకర్యాలతో అన్ని హంగులతో నిర్మించిన ఈ హెూటల్ ను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ హైదరాబాద్ కు అతి సమీపంలో బాగా అభివృద్ధి చెందుతున్న ఒక ప్రాంతం శంషాబాద్ పట్టణమని అందులోనూ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పెట్టుబడి తదుపరి హబ్ గా శంషాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతుంది. పట్టణానికి అటు హైదరాబాదుకు ఇటు గచ్చిబౌలి మధ్యలో ఈ పట్టణం ఉండడం అతి సమీపంలో విమానాశ్రయం ఔటర్ రింగ్ రోడ్డు అందుబాటులో ఉండడం ఒక అదృష్టం.ఆలోచన ఉండాలి కానీ ఏ బిజినెస్ అయినా త్వరగా అభివృద్ధి చెందాలంటే శంషాబాద్ పట్టణాన్నే ఎంచుకుంటున్నారని. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉన్నందున వాణిజ్య మరియు నివాస అవసరాల కోసం ఇక్కడ చాలా డిమాండ్ ఉందని ఇతర ప్రాంతాలకు కనెక్టివిటీ ఎక్కువ ఉండడంతో హెూటల్ వ్యాపారానికి కూడా ఇక్కడ చాలా డిమాండ్ ఏర్పడిందని. హైదరాబాద్ పట్టణానికి వచ్చే యాత్రికులు ముందుగా చూసేది మంచి సౌకర్యవంతమైన హెూటల్స్ అని ఇది దృష్టిలో ఉంచుకొని మన కౌన్సిలర్



వెంకటేష్ ఈ హెూటల్ని నిర్మించడం శుభపరిణామం అని అన్నారు. కస్టమర్ల అభిరుచికి అనుగుణంగా వారి అవసరాలకు అనుగుణంగా అన్ని హంగులతో లగ్జరీతో కూడిన హెూటల్ ను పట్టణానికి సమీపంలోని తొండుపల్లి గ్రామంలో నేషనల్ హైవేకు పక్కన నిర్మించడం ద్వారా అందరికీ అందుబాటులో ఉంటుందని అన్నారు. వెంకటేష్ రాజకీయంగానే కాకుండా మంచి వ్యాపారవేత్తగా స్థిరపడాలని ఆకాంక్షిస్తున్నానని అన్నాడు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు రాజకీయ నేతలు వ్యాపారస్తులు పార్టీ కార్యకర్తలు నాయకులు శ్రేయోభిలాషులు పాల్గొని మేకల వెంకటేష్ ముదిరాజ్ కు అభినందనలు తెలియజేశారు.

# మృతుల కుటుంబాలను ఆదుకుంటాం..

## ... ఎస్సై కు మంచి పేరుంది..... ఘటన చాలా బాధాకరం..
## ... రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్...

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26:భిక్కనూరు ఎస్సై సాయికుమార్ సహా కానిస్టేబుల్ శ్రుతి, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ మృతి చెందడం బాధాకరమని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. వారి కుటుంబాలను ప్రభుత్వం తరఫున ఆదుకునేలా తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా ఆస్పత్రిలో గురువారం మృతుల కుటుంబాలను షబ్బీర్ అలీ పరామర్శించారు. పోలీసులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిఖిల్ తల్లికి షబ్బీర్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఎస్సై సాయికుమార్ కు మంచి పేరుందన్నారు. ఎస్సై భార్యతో పాటు శ్రుతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వంతో మాట్లాడి ఉద్యోగం ఇప్పించే ప్రయత్నం చేస్తానన్నారు. పోలీసుల విచారణ అనంతరం నిఖిల్ కుటుంబానికి న్యాయం చేస్తామని వెల్లడించారు.



# నిరుపేద యువతి పెళ్లికి హరీశ్ రావు ఆర్థిక సాయం

## - గ్రామ పెద్దల ద్వారా రూ.25వేలు అందజేత



నంగునూరు, డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక): కొండంరాజుపల్లి గ్రామ దళిత కుటుంబానికి చెందిన మ్యాక బాలవ్వకు ఇద్దరు కూతుర్లు భవాని, మైథిలి వున్నారు. బాలవ్వ భర్త రాజయ్య పన్నెండు సంవత్సరాల కిందట అనారోగ్యంతో చనిపోయారు. పెద్ద కుమార్తె భవాని పెళ్లి నిశ్చయమైంది. వీరి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గ్రామ పెద్దలు మండల నాయకులతో కలిసి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన హరీశ్ రావు భవాని వివాహానికి రూ. 25,000ల ఆర్థిక సహాయాన్ని గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ డబ్బులను గురువారం మ్యాక బాలవ్వకు అందించారు. గ్రామ మాజీ సర్పంచ్ నారోజు విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ పబ్బతి ప్రియాంక, నంగునూరు మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు మ్యాక కనకయ్య, నాయకులు నారోజు బ్రహ్మచారి, పబ్బతి రాజిరెడ్డి, ఇస్కిల్ల సారయ్య, తగిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఆర్థిక సాయం అందించిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా రేకొండలో సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



## - త్యాగాల చరిత్ర,పోరాటాల చరిత్ర ఎర్రజెండాది..
## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్..

చిగురుమామిడి,డిసెంబర్26 (తెలంగాణ పత్రిక):భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలోసిపిఐ జెండాను భారత కమ్యూనిస్టు పార్టీ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్ ఆవిష్కరించారు..

అనంతరం పార్టీ నాయకులతో కలిసి రేకొండ పార్టీ కార్యాలయం ముందు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.. అనంతరం సీనియర్ కమ్యూనిస్టు నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బోయిని అశోక్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, త్యాగాల చరిత్ర పోరాటాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ జెండా పట్టుకొని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బోయిని వల్లభాయ్ పటేల్ సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి పరకాల కొండయ్య తమ్మిశెట్టి రవీందర్ విలాసాగర్ అంజయ్య బోయిని రాజు రాచర్ల రంగయ్య మొగిలి ఓదెలు మండల కొమురయ్య చందవీని స్వామి గద్దకుమార్ బోయిన సంజీవ్ కుమార్ తిప్పార వెంకటయ్య కర్నాల రమేష్ రాపర్తి రాజు కల్వల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే యుద్ధప్రతిపదిన పూర్తి చేయాలి....

## ఇందిరమ్మ కమిటీ సభ్యుడు విజయ్ రాథోడ్

ఆమనగల్లు డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక)ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక సర్వే ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఇందిరమ్మ కమిటీ సభ్యుడు విజయ్ రాథోడ్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతిలో గురువారం ఇందిరమ్మ ఇళ్ళ సర్వే ను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. సర్వేలోని అంశాలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. ఫోటోలు స్వయంగా తీసి సిబ్బందికి సూచనలు అందించారు. ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్దిదారుల సర్వే బుధవారం తో ముగుస్తున్నందున్న దరఖాస్తుదారులు అంతా సర్వే కు సహకరించాలని సూచించారు. సమాచారం అందించాలని ఆదేశించారు. వేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటయ్య మరియు గ్రామస్తులు పవన్.సిద్దు, కవిత, పాప ప్రశాంత్, దేశ్య, తుల్చ తదితరులు పాల్గొన్నారు



# పుస్తె మట్టెలు అందజేత



నంగునూరు, డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన పాకాల పావని అనే నిరుపేద యువతి వివాహానికి టీపీసీసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పుస్తె మట్టెలు అందజేశారు. తల్లిదండ్రులు పాకాల లక్ష్మి, భూపతి రైతు కూలీలు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు దేవులపల్లి యాదగిరి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన యాదగిరి పుస్తె మట్టెలను తయారు చేయించి పంపారు. నంగునూరు మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అచ్చిన సత్తయ్య, చెలికాని యాదగిరి, పాలెపు నర్సింలు గౌడ్, పాకాల భాస్కర్, జాప పరశురాములు, జెల్ల పోచయ్య యాదవ్ తదితరులు పుస్తె, మట్టెలను వధువు పావని, ఆమె తల్లిదండ్రులు లక్ష్మి, భూపతిలకు శుక్రవారం అందజేశారు.

## కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకునికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట డిసెంబర్ 26( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణంలోని 19 వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు బత్తుల ప్రతాప్ రెడ్డి మరణించగా విషయం తెలుసుకున్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఉన్న భౌతికకాయనికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పవిత్రను సన్మానించిన ఎంపీ రఘునందన్ రావు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 26, (తెలంగాణ పత్రిక): జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని పవిత్రకు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గురువారం గజ్వేల్ పట్టణంలో సన్మానం చేశారు. ఉత్తరప్రదేశ్ లో డిసెంబర్ 10 నుంచి నిర్వహించే ఎస్జిఎఫ్ అండర్-14 జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్అండ్ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ కు చెందిన విద్యార్థిని పవిత్ర ఎంపికైంది. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ పవిత్రను అభినందించి సన్మానించారు. జాతీయస్థాయిలో మరింతగా రాణించి జాతీయ స్థాయిలో గజ్వేల్ పేరును నిలబెట్టాలని సూచించారు.

## “వేదం.. యజ్ఞం..” పుస్తకావిష్కరణ



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 26, (తెలంగాణ పత్రిక):మాజీ డిఎస్పి నళిని సనాతన ధర్మంపై రచించిన “వేదం యజ్ఞం” పుస్తకాన్ని మెదక్ ఎంపీ రఘు నందన్ రావు గురువారం పిడిచెడ్ గ్రామంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత నళిని తోపాటు పలువురు బీజేపీ, ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ములుగు సిఐ వంగపెల్లి శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క

తెలంగాణ పత్రిక దిశంబర్ 26,(ములుగు జిల్లా ప్రతినిధి )వెలేరు లో ములుగు సిఐ గా పనిచేస్తున్న వంగపెల్లి శంకర్ తండ్రి వంగ పెల్లి మల్లయ్య ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్ర పటం వద్ద నివాళులర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,



# నెక్కొండ మండల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం స్పీడ్ బ్రేకర్ గా మారింది

## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట డిసెంబర్ 26( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నెక్కొండ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి . ఈ సందర్భంగా మాట్లాడుతూ... నేను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు మండల అధికారులతో ప్రజాప్రతినిధులతో సమగ్రంగా చర్చించి నెక్కొండ మండల అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళికలు ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయించడం జరిగింది. సంవత్సర కాలంగా నెక్కొండ మండల అభివృద్ధి ఆగిపోయింది నెక్కొండ మండల కేంద్రన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తున్నారా లేదా అనేది ప్రజలకు స్పష్టతా ఇవ్వాలి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నెక్కొండ గ్రామపంచాయతీ గా ఎన్నికలకు పోతుందా,మున్సిపాలిటీగా ఎన్నికలకు పోతుందా చెప్పాలి. పక్కన ఉన్న కేసముద్రం మున్సిపాలిటీ గా మారింది నెక్కొండ ఎందుకు కాలేదు.. వీలిన గ్రామాల ప్రజల అభిప్రాయాలను గౌరవించి ఉపాధి హామీతో కూడిన మున్సిపాలిటీగా నెక్కొండను ఏర్పాటు చేయాలి. నెక్కొండకు మాజీ శాసనసభ్యులుగా,ప్రభుత్వ సలహాదారుగా ఉన్నా వేం నరేందర్ రెడ్డి పైన కూడా నెక్కొండ మండల అభివృద్ధి బాధ్యత ఉన్నది, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తిఅయింది నెక్కోంద మండల అభివృద్ధికి కొత్తగ ఎమైన నిధులు తీసుకువచ్చారా.. మార్పులో భాగంగా గెలిచిన నాయకుల అసమర్థత వలన అభివృద్ధిని కోరుకున్న నెక్కొండ మండల ప్రజలకు నిరాశ మిగిలింది. నెక్కొండ మండల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం స్పీడ్ బ్రేకర్ గా మారింది.. నెక్కొండ మండల అభివృద్ధి పైన జరుగుతున్న పనుల పైన ఒక్క రోజైనా డిపార్ట్మెంట్ల వారిగా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారా, నాకంటే ముందు అనేకమంది శాసనసభ్యులు గెలిచారు వారి కంటే ఎక్కువ నిధులు తీసుకురావాలనే సంకల్పంతో అనేక అభివృద్ధి నిధులను తీసుకురావడం జరిగింది. అన్ని తండాలకు బీటీ రోడ్లకు నిధులు మంజూరు చేస్తే రోడ్డు నిర్మాణ పనులు ఎందుకు ఆపివేశారు టెండర్లను ఎందుకు రద్దుచేశారు.. పి ఎంజిఎస్వై నిధులతో వట్టె వాగు పైన బ్రిడ్జిల నిర్మాణానికి 40 కోట్ల నిధులతో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి 14 నెలలు గడిచినా పనులు ఎందుకు ప్రారంభం కాలేదు, నాగారం ఇంటికన్నె



బ్రిడ్జి మంజూరు చేస్తే పనులు ఎందుకు ఆపివేశారు . ఈ మండలంలో నేను శాసనసభ్యునిగా తెచ్చిన నిధులు ప్రతి గ్రామంలో ప్రతి తండాలో నిలువ ఉన్నవి. లాబాలకోసం,కమిషన్లకోసం ఎస్ ఎస్ ఆర్ రేట్లు పెంచుకొని కొత్తగా టెండర్లను పిలుసుకోవడం కోసమే పనులను ఆపుతున్నారు. నియోజకవర్గంలో ,నెక్కో 0డ మండలంలో ఒక్కా పోలీస్ డిపార్ట్మెంట్ మాత్రమే పనిచేస్తున్నదిమండల పార్టీ అధ్యక్షుడు పి ఎ సి ఎస్ చైర్మన్ మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్ట జెండా ఆవిష్కరణ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 26భారత కమ్యూనిస్ట్ పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 వ సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా వాడవాడలా మండల పట్టణ జిల్లా కేంద్రల్లో ఎర్ర జెండాలు ఎగురవేసి పార్టీ ప్రాముఖ్యత ను వివరించటం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి తోటమల్లికార్జునరావు మాట్లాడుతూ పేదల కోసం కార్మికుల కోసం కర్శకుల కోసం శ్రామిక వర్గాలక వర్గాల కోసం పుట్టి ఎన్ని ఆటుపోట్లు ఎదురైన ఆదరక బెదరక ముందుకు సాగిపోతున్నందని భవిష్యత్ కమ్యూనిస్టిపార్టీల దేనని పాలకులు ఎన్ని కుయుక్తులు పన్నినా వెనుకాడక ముందుకు సాగుతామని ప్రజల పక్షాన ముందుండి పనిచేస్తామని తెలియజేసారు ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి అందిన సమాచారం ప్రకారం పండగ వాతావరణం లో జెండా ఆవిష్కరణలు జరిగినట్లు తెలిపారు వెంకటాపురం లో జిల్లా కార్యదర్శి జెండా ఎగురవే




యగా వాజేడు మండలంలో ఆచంట ప్రసాద్ ఏటూర్ నగరంలో ఎండి నాసర్ ఎగురవేసి నారు కట్ల రాజు %ఝ% ఆదినారాయణ జిల్ మల్లయ్య బొల్లే నరసింహారావు సిహెచ్ లక్ష్మినారాయణ జి.రాము కె శ్రీనివాస్ బి వెంకటేశ్వర్లు తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా స్వాతీ నక్షత్ర ఉత్సవం



సిద్దిపేట రూరల్, డిసెంబర్ 26. (తెలంగాణ పత్రిక): సిద్దిపేట మండలం పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో గురువారం స్వాతి నక్షత్ర ఉత్సవం ఘనంగా నిర్వహించారు. నరసింహ స్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున ప్రతినెలా పుల్లూరు స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో స్వాతి నక్షత్ర ఉత్సవం ఘనంగా జరుగుతుంది. అందులో భాగంగా పుల్లూరు బండపై ముందుగా స్వయంభూ నరసింహ స్వామి మూర్తికి దేవాలయ వంశ పారంపర్య అర్చకులు కలకుంట్ల రంగా చార్య, పొడిచేటి రామకృష్ణమా చార్య, పొడిచేటి శ్రీనివాసా చార్యులు, కలకుంట్ల నచికేత, విజయ్ కుమార్, ప్రద్యుమ్నల ఆధ్వర్యంలో పంచామృతాలతో నవకళష అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ ఆవరణలో సుదర్శన నరసింహ హోమం వైభవంగా వేదమంత్రాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ వంశ పారంపర్య అర్చకుడు కలకుంట్ల రంగాచారి మాట్లాడుతూ ప్రతి నెలా చివరి వారంలో స్వాతి నక్షత్ర ఉత్సవం జరుగుతుందని తెలిపారు. అభిషేకం, నరసింహ హోమంలో దంపతులు ఎవరైనా కూర్చోవచ్చునని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన భక్తులకు గ్రామ నాయకుడు ఒగ్గు మురళి దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేటకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఐత నాగరాజు దంపతులు, పుల్లూరు గ్రామ నాయకులు ఒగ్గు మురళి, సుధాకర్ ముదిరాజ్, జీకురు పరమేశ్వర్, గ్రామ నాయకులు సిద్దిపేట, పుల్లూరు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# ఎస్సై ఆత్మహత్యతో మండలంలో విషాద ఛాయలు

## -17 నెలల పాటు ఎస్ఐగా పని.. శాంతి భద్రతలకు ప్రత్యేక చర్యలు.: యువతకు చేరువగా కార్యక్రమాలు.....





తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26: బిక్కనూర్ ఎస్సై సాయి కుమార్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోవడంతో మండలంలో కలకలం రేపింది .అందరితో కలిసిమెలిసిగా ఉండి విధులు నిర్వహిస్తున్న ఆయన ఆత్మహత్య చేసుకోవడం ఏమిటన్న ప్రశ్నలు వస్తున్నాయి. మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రానికి చెందిన సాయికుమార్ గత ఏడాది జులై 31న బిక్కనూర్ ఎస్సైగా ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. అప్పటినుండి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు అందరితో కలిసి మెలిసి ఉండి మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ముఖ్యంగా యువత చేపట్టే పలు సామాజిక కార్యక్రమాల్లో ఆయన భాగస్వామ్యం అయ్యారు అన్ని గ్రామాల్లో ఉన్న యువకులతో సత్సంబంధాలను ఏర్పరచుకున్నారు. వారు ఎలాంటి కార్యక్రమాలు చేసినా ఎస్ఐ సాయికుమార్ అక్కడికి వెళ్లి వారికి అండగా నిలిచేవారు. చివరిగా బుధవారం మండలంలోని కాచాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫుడ్ కోర్ట్ సెంటర్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు .ఎస్సై సాయి కుమార్ తో పాటు బీబీపేట పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శృతి తో పాటు బీబీపేట సహకార సంఘంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న నిఖిల్ కామారెడ్డి పట్టణ శివారులో గల వడ్లూర్ ఎల్లారెడ్డి చెరువుకు వద్దకు వెళ్లి చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎస్సై సాయికుమార్ కు చెందిన కారులో వారు అక్కడికి వెళ్లినట్లు సమాచారం ముగ్గురు కలిసి ఒకేసారి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోవడంపై పలు రకాల ఆరోపణలు వినవస్తున్నాయి. గతంలో ఎస్సై సాయి కుమార్ బీబీపేట ఎస్సైగా పనిచేశారు .అదే సమయంలో అక్కడ శృతి కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. వారి మృతిపై పోలీసులు పలు కోణాలలో దర్యాప్తు జరుపుతున్నారు. స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఒకేసారి ఆత్మహత్య చేసుకోవడం పట్ల పోలీసులు సైతం నమ్మలేకపోయారు. దీంతో పోలీస్ స్టేషన్ మూగబోయింది. స్టేషన్లో సైతం పోలీస్ సిబ్బందితో ఆయన సన్నిహితంగా ఉండేవారని పలువురు చెబుతున్నారు. మృతునికి భార్య ఒక కొడుకు తల్లిదండ్రులు ఉన్నారు. వారి మృతికి అసలు కారణాలు తెలియవలసి ఉన్నాయి.

## వేములవాడలో దుప్పట్లు పంపిణీ చేసిన పోలీసులు



వేములవాడ, డిసెంబర్ 26 తెలంగాణ దినపత్రిక:వేములవాడ పట్టణంలో పోలీసులు దుప్పట్లు పంపిణీ చేశారు. పట్టణంలోని రాజన్న ఆలయ సమీపంలో ఉండే యాచకులకు, నిరుపేదలకు ఉచితంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కానిస్టేబుల్ రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వారిని అభినందించారు.

# ఆర్థిక అక్షరాస్యత, సైబర్ క్రైమ్ పైన అవగాహన సదస్సు

## - బ్యాంక్ మేనేజర్ మోహన్ కాంత్

నర్సంపేట డిసెంబర్ 26( తెలంగాణ పత్రిక ప్రతినిధి) వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండల కేంద్రంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం గురువారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య యు. బి. ఐ. లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి హాజరై అనంతరం అయన మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి.ఎం. ఇ.జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూడూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి.,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం చెన్నారావుపేట ఎస్. బి. ఐ. బ్రాంచ్ మేనేజర్ మోహన్ కాంత్, పోలీస్ కానిస్టేబుల్స్ శ్రీ కృష్ణ, వెంకటరామ్ మాట్లాడుతు సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం




ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి జడ్. పి. టి. సి జున్నుతాల రాంరెడ్డి, ఎస్. బి. ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వజర్ గణేష్ సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్, మహిళా సంఘ ప్రతినిధులు వి. ఓ.లు మమత, సరోజ, యమున, స్పందన మరియు సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేములవాడలో శునకాల స్వైరవిహారం

వేములవాడ డిసెంబర్ 26 తెలంగాణ దినపత్రిక:వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో శునకాలు స్వైర విహారం చేస్తున్నాయి. గత కొన్ని మాసాలుగా వేములవాడ పట్టణంతో పాటు సిరిసిల్లలో కూడా కుక్క కాటుకు గురవుతున్నారు. గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. శునకాలతో (బైక్) వాహనదారులు కూడా ప్రమాదాలకు గురైన ఘటనలు కూడా ఉన్నాయి.



# కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

## -వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు





హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు, నాయకునికి పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట ఎస్సీ కాలనీ నందు అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం 65వ డివిజన్ నాయకులు అయ్యాల రాంరెడ్డి ఆధ్వర్యంలో దేవన్నపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాల నందు ఎస్ డి ఎఫ్ నిధుల నుంచి సుమారు రూ.4లక్షల 60 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించారు.పార్టీ యే ఊపిరిగా పనిచేసిన నాయకులకు సన్మానం సంవత్సరం క్రితం జరిగిన సాధారణ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గంలో వాల్ పోస్టర్లు,వాల్ పెయింట్స్, పార్టీ గురించి డే అండ్ కష్టపడ్డ వారి సేవలను నేనెప్పుడూ మర్చిపోనని, వారికి పార్టీ అండ, నా సహకారం, సపోర్టు ఉంటుందని వారన్నారు. 65వ డివిజన్ అధ్యక్షులు పోలేపాక అశోక్ (ఎస్సీ సెల్ ) ఆధ్వర్యంలో టీం వర్క్ చేసినటు వంటి నందిపాక భాస్కర్, జన్ను బన్నీ, జొన్నలగడ్డ నగేష్, గుండెటి బాబు లను శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నూరేళ్లుగా జనం గుండెల్లో సిపిఐది మహొన్నత స్థానం

## - సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
## - కొత్తగూడెంలో ఘనంగా సిపిఐ శతవార్షికోత్సవాలు.




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 26(తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : బ్రిటిష్ పాలకుల కబంద హస్తాల్లో మగ్గుతున్న భారత దేశానికి విముక్తి కలిగించేందుకు ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటి వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతోందని, నూరేళ్ళ పార్టీగా జనం గుండెల్లో సిపిఐ మహొన్నత స్తానం సంపాదించుకుంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ శతవార్షికోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోగురువారం భారీ ప్రదర్శన నిర్వనించారు. కూలీలైన్ సూర్యోదయ పాఠశాల సెంటర్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన ఎంజి రోడ్డు, రైల్వే స్టేషన్ సెంటర్, బస్టాండ్ సెంటర్ మీదుగా పోస్టాఫీసు సెంటరుకు చేరుకుంది. ప్రదర్శన అగ్రభాగాన రెడ్ షర్ట్ వాలంటీర్లు వంద జెండాలతో కవాతు నిర్వహించారు. నాలుగు మండలాలకు చెందిన పార్టీ కార్యకర్తల్లో ఎర్ర జెండాలతో ప్రదర్శనలో పాల్గొనడంతో కొత్తగూడెం పట్టణం ఎరుపెక్కింది. పోస్టాఫీసు సెంటరులో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న సిపిఐని మొగ్గలోనే తుంచివేయాలని అనేక కుట్రలు పన్నినా ప్రజాబలంతో కుట్రలను ఎదురించి నాటి నుంచి నేటివరకు అజేయంగా నిలిచిందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ఆధునిక భారత దేశ నిర్మాణంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. కూడు, నీడ లేని పేదల అభ్యున్నతికి, కార్మికులు, కర్షకుల హక్కులకోసం, ప్రజాస్వామ్య రక్షణకోసం, బాలాజీనా వర్గాల సంక్షేమంకోసం అనేక ఉద్యమాలు నిర్మించిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. దేశంలో కులపీడన మతోన్మాదం, ఆర్థిక దోపిడీ విస్తృతంగా కొనసాగుతోందని, కార్పొరేట్లకు దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెడుతున్న తరుణంలో ప్రజలను చైతన్యవంతం చేస్తూఉద్యమాలకు ఊపిరి పోస్తూ దోపిడి లేని సమాజ నిర్మాణంకోసం నిరంతరం సిపిఐ పోరాడుతోందన్నారు. ప్రజా పోరాటాలకు ఊపిరి పోసేది ఎర్ర జెండానేనని, నాటి స్వతంత్ర పోరాటం మొదలు, తెలంగాణ విలీనంకోసం, స్వేచ్ఛాయుత తెలంగాణ కోసం, కార్మిక, కర్షక, పేదవర్గాల సంక్షేమంకోసం జరిగిన అనేక పోరాటాల్లో సిపిఐ అగ్రభాగాన నిలిచిందన్నారు. వందేళ్లుగా సిపిఐ నిర్వహించిన ప్రజా పోరాటాలు భావితరాలకు స్ఫూర్తి అని, మరో వందేళ్లైనా సిపిఐ ప్రజలపక్షం వీడబోమన్నారు. సిపిఐ శతవసంతాలను పురస్కరించుకొని జిల్లా వ్యాపితంగా 28 కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి ఉత్సావాలను ప్రారంభించడం జరిగిందని, 2025 డిసెంబర్ 25న ఖమ్మంలో ఉత్సవాల ముగింపు సభ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, దమ్మాలపాటి శేషయ్య, ,ఉదయ్ భాస్కర్, భూక్యా దస్రు, గెడ్డాడు నగేష్, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, భూక్యా శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, మునిగడప వెంకటేశ్వర్లు, రత్నకుమారి, ధనలక్ష్మి, ఎస్ కె ఫహీమ్, బరిగెల భూపేష్, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, ధర్మరాజు, గోనె సురేష్,నేరెళ్ల శ్రీనివాస్, సత్యనారాయణాచారి, దుర్గ, పల్నాటి ప్రశాంత్, గుత్తుల శ్రీను,నేరెళ్ల రమేష్, తోట రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## కేక్ కటింగ్,అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్



కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 26( తెలంగాణ పత్రిక):కేసముద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేశారు .అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వృద్ధులకు, మహిళలకు,పార్టీ అభిమానులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసముద్రం మండలం వేం నరేందర్ రెడ్డి సొంత మండలం,మరియు గతంలో అభివృద్ధిలో వెనుకబడిన మండలం అవడం వల్ల నరేందర్ రెడ్డి కృషితో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా చేపడుతున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఈ మండలానికి డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల,రోడ్ల మరమ్మత్తులు,నూతన రోడ్ల విస్తరణ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని,దానికి ప్రతి ఒక్కరు సహకరిస్తే అభివృద్ధి చర్యలు ముమ్మరంగా సాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,పీసీసీ సభ్యులు దస్రు నాయక్,బండారు దయాకర్,మాజీ జెడ్పిటిసి బండారు వెంకన్న,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,డైరెక్టర్స్ ఎండీ ఆయూబ్ ఖాన్,యాదగిరి,వీరన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి,చిలువేరు సమ్మయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ బలు నాయక్,ఓలం రాజు,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న,పొలపాక నాగరాజు,తండా వెంకటేశ్వర్లు,నూకల వెంకటేశ్వర్లు,మెట్టు రవీందర్,మద్ది శ్రీనివాస్,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్,ముల భులోక్ రెడ్డి, గొల్లపెల్లి మహేందర్,గ్రామ కమిటీ అధ్యక్షులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,యువజన కాంగ్రెస్,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లేక అన్నదాతల అవస్థలు

ధాన్యం రైతులను ప్రభుత్వం దళారుల దోపిడీకి వదిలేసింది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో దళారుల ఇష్టారాజ్యంగా మారింది. మద్దతు ధర అమలు కావడం లేదు. దళారులు ఎంతిస్తే అంత తీసుకోవాల్సి వస్తోంది. ధాన్యాన్ని నిల్వ ఉంచుకునేందుకుగోదాములు లేవు. దీనికి తోడు తుపాను భయం వెంటాడుతోంది. పంట పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతు న్నాయి. దీంతో, కళ్లాల్లోనే తక్కువ ధరకు ధాన్యాన్ని దళారులకు తెగనమ్ముకోవాల్సి వస్తోంది. ఈ ఏడాది ముందస్తుగా వర్షాలు కురవడంతో రైతులు సాగును త్వరగా ప్రారంభించారు. ఖరీఫ్‌లో నంద్యాల జిల్లాలో 1.60 లక్షల ఎకరాల్లో, కర్నూలు జిల్లాలో 71,627 ఎకరాల్లో వరి సాగు చేశారు. 20 రోజుల క్రితం నుండి వరి కోతలు ప్రారంభమయ్యాయి. ధాన్యాన్ని కళ్లాల్లో ఆరబెట్టుకుంటున్నారు. ఎకరాకురూ.40 వేల చొప్పున పెట్టుబడి అయింది. ధాన్యం సేకరణ ప్రాంతం కాదనే సాకుతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. దీంతో, రైతులు విధిలేక దళారులను ఆశ్రయిస్తూ తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇప్పటి వరకు 60 శాతం వరి పంట కోతలు పూర్తయ్యాయి. ఎకరాకు కర్నూలు సోనా రకం 35 నుండి 40 బస్తాలు, నంద్యాల సోనా రకం 30 నుండి 35 బస్తాల దిగుబడి వస్తోంది. గతేడాది ఈ రకాల ధాన్యానికి క్వింటాలుకు సుమారు 2,650 ధర లభించింది. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఈ రకాలకు క్వింటాలు ఒక్కంటికీ రూ. 2,330 మద్దతు ధర ప్రకటించింది. సోనా రకాన్ని రూ. 1,866 నుండి రూ. 1933కు మాత్రమే .

# ఘనంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ తో కలిసి దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించి నాచారం గున్నేపల్లి గ్రామపంచాయతీలకు 40 లక్షల వ్యాయంతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాలను ప్రారంభించారు. తదనంతరం దమ్మపేట ఎంపీడీవో కార్యాలయంలో త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన మోడల్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో నాలుగు లక్షల 50 వేలు ఇండ్లు ఈ సంక్రాంతి నుంచి ప్రారంభించి పేద ప్రజలకు కానుకగా ఇస్తామన్నారు అందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయిస్తామని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అభ్యర్థన మేరకు ఈ గిరిజన నియోజకవర్గానికి అదనంగా మరికొన్ని ఇందరమ్మ ఇండ్లు కేటాయించడానికి ఆలోచన చేస్తున్నామన్నారు.ఇండ్లు కేటాయించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకొని తప్పకుండా ఎమ్మెల్యే అభ్యర్ధనకు అనుగుణంగా ఇండ్లు కేటాయించి ఏజెన్సీ ప్రాంతానికి లబ్ధి చేకూరుస్తామన్నారు అలాగే ఈ ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులు పెద్ద ప్రజలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో పార్టీలు వర్గాలు రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క పేదవాడికి న్యాయం చేస్తామన్నారు తతనంతరం అకస్మాత్తుగా ఎమ్మార్వో కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి ఆ రికార్డుల్లో పొందుపరిచిన అంశాలకు సంబంధించిన సమాచారం ఇంచార్జ్ ఎమ్మార్వో అని అడిగి తెలుసుకున్నారు ఆ రికార్డుల ఆధారంగా బాధితులకు ఫోన్ చేసి కార్యాలయంలో పొందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు తధితరులు పలుగొన్నారు.

# 80 ఫీట్లు వద్దు...? 60 ఫీట్లే ముద్దు...

## 80 ఫీటతో మొతం కోల్పోతున్నాం మేము ఎలా బతకాలి...?
## ప్రభుత్వం 60 ఫీట్ల రోడ్డు నిర్మాణాలు చేయాలని మహిళలు ధర్నా





కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 26( తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ ప్రభుత్వం కేసముద్రం మండలాన్ని మున్సిపాలిటీగా ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే, అదే క్రమంలో ప్రభుత్వం మండల కేంద్రాన్ని పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేలా ప్రభుత్వం అన్ని విధాల ప్రయత్నాలు చేస్తుంది. ప్రస్తుతం కేసముద్రం మండల కేంద్రంలో రవాణా సౌకర్యం మెరుగుపరచాలని రోడ్ల వెడల్పు కార్యక్రమం చుట్టింది ఈ క్రమంలోకేసముద్రం విలేజ్ లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులలో రోడ్డు వెడల్పు కార్యక్రమం గురువారం ఆర్ అండ్ బి అధికారులు ప్రారంభించారు.రోడ్డు 80 ఫీట్ల విస్తీర్ణంతో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో రోడ్డు సెంటర్ నుండి ఆటో 40 ఇటు 40 ఫీట్లతో గోడలకు మార్కింగ్ చేయడం జరుగుతుంది అదే క్రమంలో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో ఇండ్లు కోల్పోతున్న మహిళలు భారీ ఎత్తున రోడ్డుపైకి చేరి 60 ఫీట్ల రోడ్డు నే నిర్మించాలని ధర్నా చేశారు. ప్రభుత్వం అభివృద్ధి పనులలో 80 ఫీట్ల రోడ్డు వెడల్పు కార్యక్రమంలో మేము ఇండ్లు పూర్తిగా కోల్పోతున్నామని మేము కూలీ నాలి చేసుకుని బ్రతికే వాళ్ళమే తప్ప మాకు ఎలాంటి ఆధారం లేదని 20 ఫీట్ల రోడ్డు వెడల్పులో మాకు ఏమీ మిగలడం లేదని మేము నిలువు నీడ లేకుండా ఎలా బ్రతకాలని మేము ఉపాధి కోల్పోతున్నామని అన్నారు. ప్రభుత్వం చొరవచూపి కే సముద్ర విలేజ్లో రోడ్డు వెడల్పులో 60 ఫీట్లకే రోడ్డు వెడల్పు కుదించాలని వాళు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. కేసముద్ర విలేజ్ లోని రోడ్డు వెంట ఉన్న ఇండ్ల ప్రజలు అందరూ మధ్యతరగతి కుటుంబాలే గాని ధనికులు ఎవరూ లేరని ఇప్పుడు మేము ఇండ్లు కోల్పోతే మేము మా పిల్లలు రోడ్ల పాలవుతామని ఆవేదనతో ప్రభుత్వాన్ని 60 ఫీట్ల రోడ్డుకే పరిమితులు ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు.

# ఘుమ ఘుమలాడే వంటకాల వెనక అనేక నాసిరకం ఆహార పదార్థాలు

హొటళ్లు, ఫుట్‌పాత్‌లపై నోరూరించే, ఘుమ ఘుమలాడే వంటకాల వెనక అనేక నాసిరకం ఆహార పదార్థాలు దాగి ఉంటున్నాయి. కనీస ప్రమాణాలు పాటించ కుండా మాంసా హారాన్ని నిల్వ ఉంచుతున్నారు. వాటికే రంగులద్ది మళ్లీ మళ్లీ నూనెలో వేయించి%ా%వేడివేడిగా పొగలు కక్కిస్తూ వడ్డిస్తున్నారు. పలు చోట్ల రోగాల బారిన పడిన జంతువుల మాంసాన్ని సైతం వినియోగించిన ఘటనలు వెలుగు చూశాయి. నాసిరకం నూనెలు, అనుమతి లేని రంగులను మితిమీరి వాడుతున్నారు.కల్తీ ఆహారం వల్ల అతిసారం నుంచి క్యాన్సర్ల వరకు దాదాపు 200 రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మ సంబంధిత సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు. ఆహార పదార్థాల తయారీలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనాలు, రంగులను కలుపుతుండడంతో దేశంలో సుమారు 10 కోట్ల మంది వివిధ వ్యాధులతో బాధ పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. 2030 నాటికి ఈ సంఖ్య 15 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది.వంట నూనెల నియంత్రణ చట్టం-1947, నిత్యావసర సరకుల నియంత్రణ చట్టం-1955, పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం-1992 వంటివి క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలుకు నోచుకోవడంలేదు. ఆహారం కల్తీ చేయటం, నాసిరకం పదార్థాలు అమ్మటం నేరమని ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006 చెబుతున్నది. ఆహార కల్తీ నిరోధక చట్టం-1954 కఠిన శిక్షలను నిర్దేశించింది. ఆహార, పానీయాలను కల్తీ చేసి అమ్మేవారికి ఆరు నెలల తప్పనిసరి జైలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధించాలని పార్లమెంటరీ ప్యానెల్ సైతం ఏడాది క్రితం సిఫారసు చేసింది. అయితే హొటళ్లు, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేస్తూ.. కలుషిత ఆహారాన్ని గుర్తిస్తున్నా.. వారికి శిక్షలు మాత్రం పడడం లేదు. జరిమానాలతో బయటికొచ్చి మళ్లీ అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం నాసిరకం ఆహారం అని తేలితే జాయింట్ కలెక్టర్ సమక్షంలో నేరస్తుడిని ప్రవేశపెట్టి జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష వేసే అవకాశం ఉంది. సబ్ స్టాండర్డ్ కేసుల్లో రూ.వెయ్యి నుంచి రూ.2 లక్షల వరకూ జరిమానా చెల్లించి నేరస్తులు బయట పడుతున్నారు. కల్తీ ఆహారం అని తేలితే క్రిమినల్ కేసు బుక్ చేయాలి. వారికి గరిష్టంగా రెండేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఒకవేళ కల్తీ ఆహారం తిని ఎవరైనా చనిపోయినట్లు నిరూపించగలిగితే గరిష్టంగా ఏడేళ్ల శిక్ష విధించేందుకు చట్టంలో సెక్షన్లున్నాయి. జరిగిపోతూనే వుంది.కల్తీ ఆహారానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కదలాలి. నిఘా పెరగాలి. తనిఖీ నిరంతరం కొనసాగాలి. కల్తీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి. ప్రజలలో సైతం చైతన్యం పెరగాలి. అప్పుడే ఈ కల్తీకి కళ్లెం వేయగలం!

# ఔషధ, రసాయన పరిశ్రమలతో తీవ్ర అవస్థలు

సముద్రతీర ప్రాంత ప్రజలకు కాలుష్య పరిశ్రమల ముప్పు పెరుగుతోంది. ఔషధ, రసాయన పరిశ్రమలు విడిచిపెడుతున్న వ్యర్థాలతో సముద్రంలో చేపల పునరుత్పత్తి తగ్గడం, చనిపోవడంతో మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతింటోంది. పరిశ్రమలు వచ్చినా ఉపాధి అవకాశాలు పెరగకపోగా, కాలుష్యంతో సంప్రదాయ వేట వృత్తిని వదులుకొని వ్యవసాయ, నిర్మాణ పనులు చేసుకొని బతకాల్సి వస్తోందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 73 కిలోమీటర్ల పొడవున పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, రాంబిల్లి, అచ్యుతాపురం, పరవాడ మండలాల్లోని 32 మత్స్యకార గ్రామాల్లో 86 వేల మంది జీవిస్తున్నారు. వీరిలో అత్యధికులు సముద్రంలో చేపల వేటపై ఆధారబడి బతుకుతున్నారు. పాయకరావుపేట డెక్కన్ కెమికల్, నక్కపల్లి హెటిరో, అచ్యుతాపురం సెజ్, పరవాడ ఫార్మా పరిశ్రమలు విడిచిపెడుతున్న వ్యర్థాలతో సముద్రంలోని చేపల ఉత్పత్తి క్రమంగా తగ్గిపోతోంది. పరిశ్రమల పరిసర ప్రజలు వివిధ వ్యాధుల బారినపడుతున్నారు. తాగునీరు కలుషితమవుతోంది. కాలుష్య పరిశ్రమల నుంచి బయటపడే మార్గాలను పరిసర మత్స్యకారులు, రైతులు, ప్రజలు ఆలోచిస్తుంటే, కాలుష్య పరిశ్రమల ఏర్పాటుపై ప్రభుత్వం వేగం పెంచుతోంది. ఔషధ, రసాయన పరిశ్రమలతో కాలుష్య, ప్రమాదాల సమస్యలతో జనం భయంతో బతుకీడుస్తున్నారు. ఫార్మాలో రియాక్టర్లు పేలి పెద్ద శబ్దాలు, మంటలు, పొగలు వ్యాపించినప్పుడు పరిశ్రమలకు ఆనుకొని ఉన్న తాడి, తానాం ప్రజలు రాత్రిపూట పరుగులు తీసిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పటికీ ఆ భయం ఆ గ్రామాలను వెంటాడుతోంది. ఈ బోనంగి, పరవాడ, లంకెలపాలెం, సాలాపువానిపాలెం, భరిణికం గ్రామాల్లో వాయు, నీటి కాలుష్యంతో కిడ్నీ, కేన్సర్, ఊపిరితిత్తుల సమస్యతో పలువురు బాధపడుతున్నారు. హెటిరో, డెక్కన్ కెమికల్ పరిశ్రమల పరిసర ప్రాంతాల్లో ఈ సమస్యలు ఉన్నాయి. వాయుకాలుష్య నియంత్రణకు సరైన పర్యావరణ ప్రమాణాలు పాటించకుండా వాతావరణం చల్లబడ్డప్పుడు, రాత్రి పూట రసాయన వాయువులను విడిచిపెడుతున్నారు. జనం తలుపులు వేసుకొని ఇళ్లలో దాక్కున్నా దుర్వాసన వారిని వదలడం లేదు. అత్యధిక మత్స్యకార జనాభా కలిగిన రాజయ్యపేట మత్స్యకారులు హెటిరో డ్రగ్స్ కంపెనీ కాలుష్యం సముద్రంలో వేటలేక వ్యవసాయ పనులకు వెళ్తున్నారు. సముద్రంలో దూరం వెళ్లి వేట చేసి తెచ్చిన చేపలు వాసన రావడంతో అమ్మడం కూడా కష్టంగా ఉందని మత్స్యకారుడు కాశీరావు తెలిపాడు. ఇక్కడ వేటలేక అమలాపురం, రామేశ్వరం, వాసాలతిప్ప, అంతర్వేది వెళ్తున్నట్లు కోదండ చెప్పాడు. వ్యవసాయాధారిత ఉత్పత్తుల యూనిట్లను నెలకొల్పకపోగా ఇతర ప్రాంతాల్లో నిషేధించిన ఔషధ, రసాయన పరిశ్రమలను తీరంలో ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సహించడం

# తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనానికి అనూహ్య స్పందన..

గజ్వేల్ ఎక్స్ప్రెస్ మోడ్రన్ బస్ స్టేషన్ నిర్మాణంపై "పట్టణానికి దూరంగా.. ప్రయాణికులకు నిరుపయోగంగా..!" అనే శీర్షికతో గత శనివారం తెలంగాణ పత్రికలో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి పాఠకుల నుండి అనూహ్యమైన స్పందన లభించింది.గజ్వేల్ పట్టణంకు దూరంలో నిర్మించిన ఎక్స్ప్రెస్ మోడ్రన్ బస్ స్టేషన్ నిరుపయోగంగా మారిన పరిస్థితులను ప్రత్యేక కథనం ద్వారా వెలుగులోకి తీసుకువచ్చినందుకు వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల, విద్యార్థి సంఘాల నేతలు ఈ కథనంపై స్పందించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ప్రయాణికుల సౌకర్యం కోసం అధునాతన సౌకర్యాలతో నిర్మించిన మోడ్రన్ బస్ స్టేషన్ నిరుపయోగంగా మారిందని, పట్టణానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఈ మోడ్రన్ బస్ స్టేషన్ నిర్మించడమే ఈ పరిస్థితికి కారణంగా మారిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గజ్వేల్ పట్టణంలో సమీకృత మార్కెట్ నిర్మాణం కోసం గజ్వేల్ పట్టణ కేంద్రం నడిబొడ్డులో ప్రయాణికులకు పూర్తిగా అనుకూలంగా ఉన్న పాత బస్ స్టేషన్ ను కూల్చివేసి తూప్రాన్ రోడ్డులో ఆరెకరాల స్థలంలో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా ఎనిమిది బస్ బేలతో, అదునాతన సౌకర్యాలతో ఎక్స్ప్రెస్ మోడ్రన్ బస్టాండ్ ను నిర్మించారని, అయితే బస్ స్టేషన్ కు ప్రయాణికులు ఎవరూ రాకపోవడంతో నిర్మాణం జరిగినప్పటినుంచి నేటివరకు ఈ మాడ్రన్ బస్ స్టేషన్ వినియోగానికి నోచుకోవడం లేదని, ఈ పరిస్థితికి కారణాలు ఏంటని ఆరా తీస్తే గజ్వేల్ పట్టణ కేంద్రానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో మోడ్రన్ బస్ స్టేషన్ నిర్మించడంతో పట్టణ ప్రజలు, సమీప గ్రామాల ప్రజలు, ప్రయాణికులు ఎవరూ ఆసక్తిని కనబరచడం లేదని తెలుస్తోందని, ప్రయాణికులకు అనుకూలంగా గజ్వేల్ పట్టణం నడుమ ఈ మోడ్రన్ బస్ స్టేషన్ ను నిర్మిస్తే బాగుండేదని పలువురు ప్రయాణికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని, గజ్వేల్ పరిసర ప్రాంత ప్రయాణికులకు నిరుపయోగంగా మారిన మోడ్రన్ బస్ స్టేషన్ పై "తెలంగాణ పత్రిక" అందించిన ప్రత్యేక కథనంపై పలువురు వ్యక్తం చేసిన అభిప్రాయాలను "తెలంగాణ పత్రిక" పాఠకులకోసం యధావిధిగా అందిస్తున్నాం..


తెలంగాణ పత్రిక
పట్టణానికి దూరంగా..! ప్రయాణికులకు నిరుపయోగంగా..!

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 26, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ బస్ స్టేషన్ నిర్మాణం, మాజీ సిఎం కేసీఆర్ అవగాహన రాహిత్యానికి నిదర్శనం.

**- ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు..**



గజ్వేల్ పట్టణానికి సుదూరంగా నిర్మానుష్య ప్రాంతంలో నిర్మించిన ఎక్స్ప్రెస్ మోడ్రన్ బస్ స్టేషన్ నిర్మాణం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అవగాహన రాహిత్యాన్ని తెలియజేస్తుంది. గజ్వేల్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించడమే కాకుండా రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన మాజీ సీఎం కేసీఆర్ ఎవరికి ఉపయోగపడని బస్ స్టేషన్ నిర్మాణం చేసి ఐదు కోట్ల ప్రజాధనాన్ని వృధా చేశారు. గజ్వేల్ లో ఎలాగైతే ముందుచూపు లేకుండా ఇలాంటి ప్రజలకు ఉపయోగంలేని వృధా పనులు చేశారో, రాష్ట్రవ్యాప్తంగా కూడా అలాంటి పనులే చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేశారు. బస్ స్టేషన్ నిర్మాణ దశలోనే కాంగ్రెస్ పార్టీ పక్షాన అభ్యంతరం తెలిపినప్పటికీ మాజీ సిఎం కేసీఆర్, ఆయన అనుచరులు పట్టించుకోలేదు. ప్రయాణికులకు అత్యవసరమైన బస్ స్టేషన్ ను జన సమర్థం గల ప్రాంతంలో పట్టణ ప్రజలకు, సమీప గ్రామాల ప్రయాణికులకు కూల్చేసిన పాత బస్ స్టేషన్ వద్ద నిర్మిస్తున్న బస్ బే నిర్మాణ పనులను తొందరగా పూర్తిచేసి అందుబాటులోకి తెచ్చి ప్రయాణికుల ఇబ్బందులను తీరుస్తాం. గజ్వేల్ పట్టణానికి దూరంగా నిర్మించిన మోడ్రన్ బస్ స్టేషన్ నిరుపయోగంగా మారిన విషయాన్ని గజ్వేల్ నియోజకవర్గం పక్షాన సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు ఉపయోగంగా ప్రభుత్వ కార్యక్రమాల అవసరాలకు ఉపయోగంలోనికి తెచ్చేందుకు కృషిచేస్తాం.

========================

**పట్టణానికి ఎంతో దూరంగా బస్ స్టేషన్ ను నిర్మించడాన్ని ఆనాడే వ్యతిరేకించాం**

**- తూంకుంట నర్సారెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.**



గజ్వేల్ పట్టణ ప్రజలకు, సమీప గ్రామాల ప్రయాణికులకు గజ్వేల్ నడి పట్టణంలో ఉన్న పాత బస్ స్టేషన్ ను కూల్చేసి, గజ్వేల్ పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలోని నిర్మానుష్య ప్రాంతంలో ఎక్స్ప్రెస్ మోడ్రన్ బస్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన సమయంలోనే కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా వ్యతిరేకించాం. ఆందోళలు చేశాం. గజ్వేల్ పట్టణం బందుకు పిలుపునిచ్చి బందు నిర్వహించాం. బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ స్థానిక నేతలు తమ స్వార్థం కోసం మాజీ సీఎం కేసీఆర్ ను తప్పుదారి పట్టించి గజ్వేల్ పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలోని అటవీ ప్రాంతంలో ఎక్స్ప్రెస్ మోడ్రన్ బస్ స్టేషన్ ను నిర్మించి ఐదు కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. పట్టణానికి దూరంగా ఈ మోడ్రన్ బస్ స్టేషన్ నిర్మించడం ఏ వర్గాలకు ఆనాడే నచ్చలేదు. అందరూ ఆందోళన చేశారు. రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు చేసిన సూచనలను సలహాలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టి ఎక్స్ప్రెస్ మోడ్రన్ బస్ స్టేషన్ ను నిర్మించి ప్రయాణికులకు నిరుపయోగంగా మార్చారు. ఈ సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పట్టణ ప్రజలకు, సమీప గ్రామాల ప్రయాణికులకు అందుబాటులో ఉండే కూల్చేసిన పాత బస్ స్టేషన్ వద్ద నిర్మిస్తున్న బస్ బే పనులను త్వరగా పూర్తిచేసి గజ్వేల్ పట్టణ ప్రజలకు, సమీప గ్రామాల ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నం చేస్తాం. నిర్మించిన మోడ్రన్ బస్ స్టేషన్ ను ఇతరత్రా ప్రభుత్వ అవసరాలకోసం ఉపయోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తాం.

========================

**గజ్వేల్ లో బస్ స్టేషన్ నిర్మాణంపై గత ప్రభుత్వానికి ముందు చూపు కరువు.**

**- శివలింగు కృష్ణ, సీపీఐ కార్యదర్శి, గజ్వేల్ నియోజకవర్గం.**




గజ్వేల్ పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో, పట్టణ ప్రజలకు అందుబాటులో కాకుండా, నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలో ఎక్స్ప్రెస్ మోడ్రన్ బస్ స్టేషన్ నిర్మించడం పట్ల గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ముందుచూపు కరువైందని స్పష్టమవుతుంది. ఈ ఎక్స్ప్రెస్ మోడ్రన్ బస్ స్టేషన్ నిర్మించి మాజీ సీఎం కేసీఆర్ ఆయన అనుచరులు సరిదిద్దుకోలేని పొరపాటు చేశారు. పట్టణ ప్రజలకు, సమీప గ్రామాల ప్రయాణికులకు నిరుపయోగంగా ఎక్స్ప్రెస్ మోడ్రన్ బస్టాండ్ నిర్మించి ఐదు కోట్ల ప్రజా ధనాన్ని వృధా చేశారు. సాక్షాత్తు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గ కేంద్రంలో ఇలాంటి పొరపాటు నిర్మాణం జరగడం దురదృష్టకరం. గత ప్రభుత్వంలో ప్రజలకు నిరుపయోగంగా మారిన ఈ బస్ స్టేషన్ ను ప్రభుత్వ అవసరాలకు వినియోగించి, ఇప్పటికైనా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్ పట్టణ ప్రజలకు, సమీప గ్రామాల ప్రయాణికులకు అందుబాటులో ఉండే విధంగా పట్టణ నడిబొడ్డులో ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా నూతనంగా బస్ స్టేషన్ ను నిర్మించాలి.

========================

**ఆరెకరాల స్థలంలో నిర్మాణం.. ప్రయాణికులకు అందుబాటులో లేని వైనం..**

**- ఎస్వి శ్రీకాంత్, పీడీఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**

గజ్వేల్ పట్టణ మధ్యలో ఉన్న పాత బస్టాండ్ ను ఆధునీకరిస్తామనే పేరుతో పట్టణ ప్రజలకు, సమీప గ్రామాల ప్రయాణికులకు అందుబాటులో ఉన్న పాత బస్టాండ్ ను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో కూల్చివేసి గజ్వేల్ పట్టణం నుండి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న నిర్మానుష్య ప్రాంతంలో ఐదు కోట్ల నిధులతో నూతనగా ఎక్స్ప్రెస్ మోడ్రన్ బస్ స్టేషన్ నిర్మించి నిరుపయోగంగా మార్చారు. పట్టణానికి దూరంగా బస్ స్టేషన్ ఉండడం వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ప్రజల అభిప్రాయాలతో సంబంధం లేకుండా గజ్వేల్ కి దూరంగా నిర్మించి ఐదు కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ గజ్వేల్ లో అందుబాటులో ఉంటే.. ఏ నిర్మాణం ఎక్కడ చేయాలో స్పష్టంగా అర్థం అయి ఉండేది. తక్షణమే ఈ ప్రభుత్వం అయినా ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రాంతంలో బస్ స్టేషన్ పునర్నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం.



========================

**అధునాతన బస్ స్టేషన్ పేరు చెప్పి ఉన్న బస్టాండ్ ను కూల్చేయడంతో రోడ్డు పాలైన ప్రయాణికులు.**

**- బండ్ల స్వామి, సిఐటియూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు.**



గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదునాతన బస్టాండ్ నిర్మిస్తున్నామని చెప్పి అభివృద్ధి పేరుతో గజ్వేల్ పట్టణంలోని నడిబొడ్డులో పట్టణ ప్రజలకు, సమీప గ్రామాల ప్రయాణికులకు అందుబాటులో ఉన్న పాత బస్టాండ్ ను నిర్లక్ష్యంగా కూల్చివేసి ప్రయాణికులను రోడ్డుపాలు చేసింది. గత ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే కాకుండా ప్రయాణికులకు, ప్రజలకు కష్టాలు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం గజ్వేల్ అభివృద్ధి చెందుతున్న సందర్భంలో జనాభా పెరిగి పాత బస్టాండ్ ఆవరణలో ప్రజలు నిత్యం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండుకు బస్సులు వచ్చి తిరిగి వెళ్లే సందర్భంలో ట్రాఫిక్ కష్టాలు అధికమై ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. వాహనదారుల మధ్య నిత్యం గొడవలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితిని నివారించేందుకు ప్రభుత్వం వెంటనే ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నూతన బస్ స్టేషన్ నిర్మాణాన్ని చేయాలి. పట్టణానికి దూరంగా నిర్మించిన నూతన ఎక్స్ప్రెస్ బస్ స్టేషన్ ను ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు వినియోగంలోకి తీసుకు రావడం ద్వారా ప్రజాధనం వృధా కాకుండా చూడవచ్చు. ఈ విధంగానైనా గత ప్రభుత్వం ముందు చూపు లేకుండా చేసిన నిర్మాణాన్ని ప్రస్తుత ప్రభుత్వం అయినా వినియోగంలోకి తెస్తే బాగుంటుంది.

========================

**ప్రజలు ఒక్కచోట..! బస్ స్టేషన్ మరొకచోట..! ప్రజలకు ఏమాత్రం ఉపయోగంలేని గజ్వేల్ మోడ్రన్ బస్ స్టేషన్..!**

**- దాసరి ఏగొండ స్వామి, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి.**



గజ్వేల్ పట్టణానికి గజ్వేల్ మండల పరిధిలోని ప్రజలతో పాటు చుట్టుపక్కల మండలాలైన తొగుట, కొండపాక, రాయపోల్, కుకునూరుపల్లి, మర్కూక్, వర్గల్, ములుగు, జగదేవపూర్ మండలాలనుంచి అధిక సంఖ్యలో గజ్వేల్ ప్రాంతానికి రోజువారి అవసరాలకోసం, కూలీ పనులకోసం అధికంగా గజ్వేల్ పట్టణానికి వచ్చి వెళ్తుంటారు. విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు అధిక సంఖ్యలో వస్తుంటారు. వీరితో పాటు మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలు కుడా రావటం వలన గజ్వేల్ లో అత్యదికంగా ప్రజలు రావటం జరుగుతుంది. ఇక్కడ ఉండాల్సిన బస్ స్టేషన్ కోమటి బండ దగ్గర కట్టడం వలన పట్టణ ప్రజలు, సమీపగ్రామాల ప్రయాణికులు రోడ్డుమీద ఉండవల్సి వస్తుంది. గత ప్రభుత్వం ముందు చూపు లేకుండా జనావాసాలు లేని ప్రాంతంలో బస్ స్టేషన్ నిర్మించి తప్పు చేసింది. తద్వారా ఎంతో విలువైన ప్రజాధనం ఐదు కోట్లు వృధా అయ్యాయి. కూల్చివేసిన బస్ స్టేషన్ ప్రాంతంలో రోడ్డుపై రద్దీ పెరిగి ప్రమాదాలు జరిగి కూలీలు మృత్యువాత పడుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా వృధాగా మిగిలిపోయిన బస్ స్టేషన్ ను ప్రజల ప్రభుత్వ అవసరాల కోసం వినియోగించాల్సి ఉంది. కూల్చివేసిన పాత బస్ స్టేషన్ ప్రాంతంలో నిర్మిస్తున్న బస్ బే పనులను వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి.

========================

**పట్టణానికి దూరంగా బస్ స్టేషన్ ను నిర్మించి, వదిలేయడం వల్ల ఐదుకోట్ల ప్రజాధనం వృధా..!**

**- దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు.**



గజ్వేల్ పట్టణానికి దూరంగా బస్ స్టేషన్ ను నిర్మించి వదిలేయడం వల్ల వృధా అయ్యింది. గజ్వేల్ పట్టణ ప్రజలకు, సమీప గ్రామాల ప్రయాణికులకు గజ్వేల్ నడి పట్టణంలో ఉన్న పాత బస్టాండ్ ను కూల్చేసి, గజ్వేల్ పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలోని నిర్మానుష్య ప్రాంతంలో ఎక్స్ప్రెస్ మోడ్రన్ బస్టాండ్ కు శంకుస్థాపన చేసిన సమయంలోనే బీజేపీ పక్షాన తీవ్రంగా వ్యతిరేకించాం. గజ్వేల్ నియోజకవర్గ స్థానిక నేతలు తమ స్వార్థం కోసం మాజీ సీఎం కేసీఆర్ ను తప్పుదారి పట్టించి గజ్వేల్ పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలోని అటవీ ప్రాంతంలో ఎక్స్ప్రెస్ మోడ్రన్ బస్టాండ్ ను నిర్మించి నిరుపయోగంగా వదిలేశారు. పట్టణానికి దూరంగా ఈ మోడ్రన్ బస్టాండ్ నిర్మించడం ఏ వర్గాలకు ఆనాడే నచ్చలేదు. రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు చేసిన సూచనలను సలహాలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టి ఎక్స్ప్రెస్ మోడ్రన్ బస్టాండ్ ను నిర్మించి ప్రయాణికులకు అందుబాటులో లేకుండా చేశారు. పట్టణ ప్రజలకు, సమీప గ్రామాల ప్రయాణికులకు అందుబాటులో ఉండే చోట నూతన బస్ స్టేషన్ ను నిర్మించలి. కూల్చేసిన పాత బస్ స్టేషన్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న బస్ బే పనులను త్వరగా పూర్తి చేసి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలి. నిర్మించిన ఎక్స్ప్రెస్ మోడ్రన్ బస్ స్టేషన్ ను ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలి.

## విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుపై మారనాయుధాలతో దాడి

చిన్నకోడూర్, డిసెంబర్. 26.( తెలంగాణ పత్రిక) సిద్దిపేట జిల్లా, చిన్నకోడూరు మండలం,రామంచ గ్రామానికి చెందిన జంగాపల్లి స్వామి ముదిరాజ్. చిన్నకోడూరు మండలం తెలంగాణ పత్రిక జర్నలిస్టుపై.మారనాయుధాలతో ఇద్దరు వ్యక్తుల హత్యాయత్నం. చిన్నకోడూరు ఎస్సై బాలకిషన్ కథనం ప్రకారం. విధి నిర్వహణలో ఉన్న తెలంగాణ పత్రిక జర్నలిస్టుపై ఇనుప రాడ్ తో కొడుతూ విలేకరులను నానా బూతులు తిడుతూ దాడి చేసిన. జంగాపల్లి శ్రీనివాస్, వయస్సు 40 సంవత్సరాలు, తండ్రిబాలయ్య, దానబోయిన శంకర్ వయసు 36 సంవత్సరాలు.ఇద్దరిపై కేసు నమోదు చేసిన చిన్నకోడూరు ఎస్సై బాలకిషన్..

## సావిత్రిబాయి పూలే జన్మదినం జనవరి 3ను మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రభుత్వం నిర్ణయించాలి



నర్సంపేట డిసెంబర్ 26( తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3 జనవరి 2025 వ తేదీన భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194 వ జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా నిర్ణయించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనముల రేవంత్ రెడ్డి కి మనవి సావిత్రిబాయి పూలే జన్మదినం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మహిళా ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా ఉంటుంది . అధికారికంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలలో తప్పనిసరిగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను జరుపుకునే విధంగా విద్యాశాఖ ద్వారా ప్రతి విద్యా సంస్థకు ఆదేశాలు జారీ చేయాలి . మండల స్థాయి . జిల్లాస్థాయి . రాష్ట్రస్థాయిలో మహిళా ఉపాధ్యాయురాలను తప్పనిసరిగా గౌరవించే విధంగా అవార్డులను ప్రకటించి సన్మానించాలి . అందుకోసం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేకమైన జీవో జారీ చేయాలి . రాష్ట్రంలోని కొన్ని విద్యాసంస్థలకు సావిత్రిబాయి పూలే పేరు పెట్టాలి . బాలికల వసతిగృహాలకు సావిత్రిబాయి పూలే పేరు పెట్టాలి . తెలంగాణ విద్యాశాఖ సావిత్రిబాయి పూలే పేరుతో బాలిక విద్యార్థులకు మరియు మహిళా ఉపాధ్యాయులకు ఒక సంక్షేమ పథకాన్ని ప్రారంభించాలి . అందుకోసం 2025 తెలంగాణ వార్షిక బడ్జెట్లో నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నా యొక్క మనవి .



**డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు .**
**9966336457 .**

## జెర్సీలు డొనేట్ చేసిన లింగాల చిన్న శంకర్ గౌడ్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26: ఇటీవల రామారెడ్డి మండలంలో జరిగిన టోర్నమెంట్ లో సీఎం కప్ జిల్లా స్థాయి జట్టు సెలెక్షన్ ఎంపిక చేయటం జరిగింది. గురువారం నుండి హైదరాబాద్ లో జరగనున్న సీఎం కప్ టోర్నమెంట్లో పాల్గొనటానికి జిల్లా జట్టు హైదరాబాద్ బయలుదేరి వెళ్లడం జరిగింది.క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రీడల పై మక్కువ కలిగిన రామారెడ్డి గ్రామ (మండల)కేంద్రానికి చెందిన చిన్న శంకర్ గౌడ్ జిల్లా ఫుట్బాల్ క్రీడా జట్టుకు 22 జతల జెర్సీలు డొనేట్ చేసి క్రీడల పై,క్రీడాకారుల పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నాడు.శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఈ విధంగా దాతలు ముందుకొస్తే క్రీడల్లో ఆటగాళ్లు కేవలం సీఎం కప్ లాంటి రాష్ట్ర స్థాయి క్రీడల్లోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ ఆటల్లో కూడా



రానించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు.క్రీడలు ఆడటం మూలంగా యువత మత్తు పానియాలకు ఇతర చెడు అలవాట్ల వైపు వెళ్లే అవకాశాలు ఉండవని ప్రవీణ్ కుమార్ చెప్పారు.కార్యక్రమంలో పాల్గొన్న ధర్ని ప్రవీణ్ కుమార్, గుర్జ కుంట స్వామి లు పి.డి. లు చందు, రసూల్, బాలరాజ్ లు శంకర్ గౌడ్ కు అభినందనలు తెలిపారు. జిల్లా కు ఫుట్ బాల్ కప్ తీసుకొని వస్తామని ఆట గాళ్ళు ధీమా వ్యక్తం చేశారు.

## వేం నరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి అన్న జన్మదినం సందర్భంగా గురువారం గచ్చిబౌలి లోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,వజ్రేష్ యాదవ్ ,భూపతి రెడ్డి



# మానుకోట అభివృద్ధిలో'వేం'కీలకం...





**- ఎమ్మెల్యే మురళీనాయక్**

**- యాదవ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బర్త్ డే.**

**- మహా అన్నదాన వితరణ..**

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 26: సిఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మన ప్రాంత అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యమిస్తున్నారని ఎమ్మెల్యే డా. భూక్య మురళీ నాయక్ అన్నారు. మండల కేంద్రం విశ్రాంతిభవనంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఎదెల్ల యాదవ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించార. దీనికి మురళి నాయక్ హాజరై యాదవ రెడ్డి తదితరులతో కలిసి కేక్ కట్ చేశారు. 600 మందికి ఏర్పాటు చేసిన మహాన్నదాన వితరణ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నరేందర్ రెడ్డి కలకాలం ఆరోగ్యంగా ఉంటూ మరింత ఉన్నత స్థితి కి చేరుకోవాలని ఆకాంక్షించారు. యాదవ రెడ్డి తో పాటు కాంగ్రెస్ శ్రేణులు వేం నిండు నూరేళ్లు జీవించి వెయ్యేళ్లు వర్ధిల్లాలనిఅభిలషించారు. కార్యక్రమంలో కేసముద్రం ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, హెచ్ వెంకటేశ్వర్లు,మద్దెల సమ్మయ్య,బెల్లి నరసయ్య,రత్నపురం యాకయ్య, సైదులు, నాగరాజు, నందర్, కిషన్ నాయక్,ప్రణయ్,గొల్లెపెల్లి సతీష్,మరద హరికృష్ణ, పయ్యావుల బిక్షం,ఆకుల కొమురెల్లి వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సభ్యుల ప్రమాణ స్వీకారం...





**- ఆలయ అభివృద్ధికి కృషి. చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి.**

నవాబుపేట మండల పరిధిలోని పర్వతాపూర్ మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్గా కాకర్లపాడు గ్రామానికి చెందిన జగన్మోహన్ రెడ్డి, మరియు 9 మంది పాలకవర్గం సభ్యులు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో మైసమ్మ ఆలయ ప్రాంగణంలో వైభవోపేతంగా ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, మైసమ్మ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపి ఆలయ అభివృద్ధికి పాటుపడాలని భక్తులకు ఇబ్బందులకు లేగకుండా సమిష్టి చర్చలతో సమస్యల్ని పరిష్కరించుకోవాలని అక్రమాలకు తావివ్వకుండా పనిచేయాలని మైసమ్మ తల్లికి సేవలు చేయాలని తెలియజేశారు. ఆలయ అధికారులు గతంలో ఆలయ చైర్మన్గా చేసిన వ్యక్తి మళ్లీ తిరిగి చైర్మన్గా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని తెలియజేశారు. రాష్ట్రంలోని మహబూబ్నగర్ జిల్లాలో ప్రముఖ ఆలయంగా వెలుగు పర్వతాపూర్ ఆలయాన్ని భవిష్యత్తులో ఆధ్యాత్మిక త ఉట్టిపడేలా సేవ చేస్తానని నన్ను చైర్మన్గా చేసిన నాయకులకు ఎమ్మెల్యే అనిరుద్రుడికి ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతగా ఉంటానని జగన్మోహన్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వీరితోపాటు ఆలయ కమిటీ సభ్యులు కాకర్లపాడు గ్రామానికి చెందిన కమిటీ సభ్యులు పాశం రామస్వామి గడ్డమీది మల్లయ్య కేతావత్ మేఘ్యు పాశం శివరాజు బొప్పటి రవీందర్ వల్కే ఆంజనేయులు పిచ్చకుంట్ల శాంతయ్య అంకం రమాదేవి మురుగని బాలకృష్ణయ్య కట్ట బాలస్వామి భక్త నరసింహులు బండికి రవి మంగలి రామచంద్రయ్య సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

# ఖమ్మం జిల్లా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీను

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 26) ఈరోజు బౌద్ధ ధర్మ ఆచారం ప్రకారం పెరిమాళ్ళపల్లి శ్రీనివాసులు గురుకుల పాఠశాల టీచర్ వరంగల్ క్రాస్ రోడ్ లో నిర్మించిన నూతన గృహానికి బౌద్ధ మత ధర్మ ఆచారం ప్రకారము గృహప్రవేశం జరిగినది ఇట్టి కార్యక్రమానికి హాజరు అయిన సామాజిక కార్యకర్తలు గుంతెటీ వీరభద్రయ్య , ఫిరంగి రామదాసు , వరద రామకోటయ్య దాసరి శ్రీను హాజరై శ్రీనివాసులు కుటుంబాన్ని ఆశీర్వదించడం అభినందించడం జరిగినది..



# గడుగు గంగాధర్ ను సన్మానించిన:ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పద్మారావు..

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధిడిసెంబర్: 26 నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులుగా ఎన్నికైన గడుగు గంగాధర్ ను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పద్మారావు గురువారం రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ నివాసం లో పద్మారావు పుష్ప గుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారి ఎం.వి నాయక్ పాల్గొన్నారు.



# నూతన శ్రీవిద్య ఎంటర్ ప్రైజెస్ , ఆగ్రో ఏజెన్సీస్ షాపులను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట డిసెంబర్ 26( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట అంగడి రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవిద్య ఎంటర్ ప్రైజెస్ షాపును మరియు నర్సంపేట నెక్కొండ రోడ్డు పురుగుమందుల ఆగ్రో ఏజెన్సీస్ నూతన షాపులను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి .ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# పెట్రోలింగ్ సిబ్బందిని అడ్డుకున్న వ్యక్తిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు...

పోతంగల్ (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 26. పోతంగల్ మండలంలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పోలీసు, రెవెన్యూ సిబ్బందితో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం పెట్రోలింగ్ చేస్తుండగా పోతంగల్ గ్రామంలో చెక్ పోస్ట్ వద్ద (తిరుమలాపూర్ క్రాసింగ్) వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ ను సిబ్బంది నిలిపివేసి కోటగిరి పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్న సమయంలో పోతంగల్ మండల కేంద్రానికి చెందిన బజరంగ్ దత్తు అనే వ్యక్తి పెట్రోలింగ్ రెవిన్యూ సిబ్బందిని దౌర్జాన్యంగా పక్కకు నెట్టివేసి వాహనం (కారు)లో ఎక్కకుండా దాదాపు 15 నిమిషాలు సిబ్బందిని



అడ్డగించి, అక్రమ ఇసుక టిప్పర్ ను తరలించినాడు. అ ప్రదేశంలో ఇసుక టిప్పర్ల లోడ్ చేసిన నెంబర్ లేనటువంటి జేసిబి స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ భద్రత కొరకు అప్పజెప్పడం జరిగిందని తహసిల్దార్ తెలిపారు. సిబ్బంది కారు వెళ్లకుండా అడ్డగించి, ప్రభుత్వ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించి, విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ సిబ్బంది పై దౌర్జన్యం చేసినాడు. పెట్రోలింగ్ రెవిన్యూ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన భజరంగ్ దత్తు అనే వ్యక్తిపై కఠినమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తహసిల్దార్ మల్లయ్య తెలిపారు.

# కమ్యూనిస్టుల కంచుకోటగా చెన్నారావుపేట

**- గుంపెల్లీ మునేశ్వర్**

నర్సంపేట డిసెంబర్ 26( తెలంగాణ పత్రిక ప్రతినిధి) కమ్యూనిస్టు పార్టీల కంచుకోట చెన్నారావుపేట మండలం అని పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గుంపెల్లీ మునేశ్వర్ అన్నారు. గురువారం వరంగల్ జిల్లాచెన్నారావు పేట మండల కేంద్రలో అఖిల భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశంలో పార్టీ అభివృద్ధి పోరాటం చేసిన త్యాగా ధనుల పోరాట కృషిని తీసుకొని పోరాటాలు చేయాలి అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపి మండల ప్రధాన కార్యదర్శి పత్తి అనంత్ రెడ్డి ,సి పి ఐ మండల సహాయ కార్యదర్శి నర్సింహా ,మండల కమీటి సభ్యులు కూతురు దామోదరరెడ్డి ,గట్ల కృష్ణ, ముదురు కట్టయ్య ,జన్ను సమ్మయ్య,బొంత కొమురయ్య, కేశలు, హమాలీ సంఘము కార్మికులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దొంత రమేష్..

**- ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్..**

హుజురాబాద్ డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక)తెలంగాణ ప్రభుత్వ సలహాదారుఢు వేం నరేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు వారి స్వగృహంలో టిపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారికి తిరుమల శ్రీవారి పట్టు వస్త్రాలు శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దొంత రమేష్ మాట్లాడుతూ అప్పుల్లో కూరుకుపోయి తీవ్ర ఆర్థిక లోటు లో ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పెద్దలు వేం నరేందర్ రెడ్డి సలహాలు సూచనలతో ప్రగతి పథంలో తెలంగాణ ప్రభుత్వం నడుస్తుంది అని వారు చేపట్టిన ఈ పదవికి తగిన న్యాయం చేస్తున్నారని చేపట్టిన ఈ పదవికి వన్నె తీసుకువచ్చారని అన్నారు. ఈ సందర్భంగా వారి జన్మదినం పురస్కరించుకొని ఈరోజు వారి స్వగృహంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం ఆనందంగా ఉందన్నారు భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు తెలంగాణ ప్రజలకు సేవ చేసే భాగ్యం ఆ భగవంతుడు కల్పించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోమ్మటి వెంకటేశ్వర్లు ఉన్నారు.



# పేదలకు అండ సిపిఐ జెండా...



**- ఘనంగా సీపీఐ పార్టీ శతజయంతి ఉత్సవాలు**

**- జిల్లా కార్యవర్గ సభ్యులు- బంటు వెంకటేశ్వర్లు**

తెలంగాణ పత్రిక,వేములపల్లి డిసెంబర్ 26:సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో గ్రామ శాఖ కార్యదర్శి పుట్టల రాములు ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మద్దిరాల రంగారెడ్డి జెండా ఆవిష్కరించారు, ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి జిల్లా యాదగిరి,మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు 100 సంవత్సరాలుగా అండగా నిలిచిన సీపీఐ పార్టీ శతజయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నారని ఈ ఉత్సవాలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు,ఈనెల 30న జిల్లా కేంద్రంలో జరగనున్న భారీ బహిరంగ సభలకు మండల వ్యాప్తంగా అత్యధికంగా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు వెన్నెల వెంకన్న కమలహాసన్ సతీష్, దళిత కుల పోరాట సమితి వలపట్ల వెంకన్న, మధిరాల వెంకట్ రెడ్డి జేల్లాల శ్రీనివాసరెడ్డి, కత్తుల బిక్షం, జిల్లా ధనమ్మ ,వెంకన్న ఎండి సయ్యద్, సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

# "డ్రింకర్ సాయి " సినిమా పోస్టర్ ను ఆవిష్కరించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 26:డ్రింకర్ సాయి చిత్రాన్నినిర్మాతలు అద్భుతంగా తెరకెక్కించారని ఇది ఒక సందేశాత్మక చిత్రం అని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు .గురువారం నగరంలోని అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో డ్రింకర్ సాయి చిత్రం పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి సందేశాత్మక కథా%శీ%శం తో కూడిన చిత్రాన్ని నిర్మించిన బసవరాజు శ్రీనివాస్ గారికి ,లహరిధర్ గారికి ,మరియు చిత్ర బృందానికి అభినందనలు తెలియ జేశారు ..ఈ కార్యక్రమంలో శివాని కాలేజ్ సతీష్ గారు ,న్యాయవాది సాయిరాం ,చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల వెంకటేష్ ,బ్రాహ్మణ సేవ సమితి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు పామరాజు విజయ్ కుమార్ ,ఎర్రం శెట్టి మునిందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



# న్యాయవాదులు ఈ ఫైలింగ్ నమోదు చేసుకోవాలి..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 26నిజామాబాద్ బార్ అసోసియేషన్ లో సభ్యులుగా ఉన్న జిల్లా న్యాయవాదులు ఇ ఫైలింగ్ చేసుకోవాలని బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ కోరారు.భారత సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ఇ కోర్టు వెబ్ సైట్ లో పేరు నమోదు చేసుకుని వెబ్ సైట్ లోనే సివిల్ దావాలు, క్రిమినల్ కేసులలో బెయిలు దరఖాస్తులు చేసుకోవడానికి వీలు అవుతుందని ఆయన తెలిపారు. దరఖాస్తులు జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న ఇ కోర్టు సర్వీసెస్ ఆన్ లైన్ పోర్టల్ లో నే తెలంగాణ బర్ కౌన్సెల్ సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ (సి ఒ పి ) ఆధార్అడ్రస్ ప్రూఫ్ ఫోటో తోపాటు న్యాయవాదులు ప్రమాణం చేసి నమోదుకు అవకాశం ఉందని అన్నారు.ప్రతి న్యాయవాది ఇ పోర్టల్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు రాష్ట్ర హై కోర్టు ఆదేశం మేరకు జనవరి 15 లోగా న్యాయవాదులు అందరు తప్పక ఈ ఫైల్లింగ్ చేసుకోవాలని సూచించారు. అట్లాగే బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆదేశం మేరకు న్యాయవాదులందరూ డిసెంబర్ 31 లోపు సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ రెన్యువల్ సంబంధిత సర్టిఫికెట్లతో అప్లికేషన్లు బార్ కౌన్సిల్లో దరఖాస్తు చేసుకోవాలని న్యాయవాదులు అందరు తప్పక తమ వృత్తి నిర్వహణ సర్టిఫికెట్లను పొందాలని కోరారు.




# అయ్యప్ప పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి,డిసెంబర్ 26, తెలంగాణ పత్రిక శంషాబాద్ మున్సిపాలిటీలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో రాజేంద్రనగర్ శాసనసభ సభ్యులు ప్రకాష్ గౌడ్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక భావంతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. సందర్భంగా ఎమ్మెల్యే గణపతి హెూమం, అయ్యప్పస్వామికి అభిషేకం నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ%ా% స్వామివారి పడిపూజ మహెూత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప, చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి, వైస్ చేర్మెన్ బండి గోపాల్ యాదవ్,సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, దూడల వెంకటేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# ఏలే లక్ష్మమ్మ దశదిన కర్మలో పాల్గొన్న వలిగొండ మండలం అఖిలపక్ష పార్టీలు నాయకులు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం. డిసెంబర్ 26 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్. వారి తల్లిగారు అనారోగ్యం చేత.గతవారంలో. మృతి చెందినారు. ఈరోజు గురువారం ఎల్లంకి గ్రామంలో ఏలే లక్ష్మమ్మ దశదినకర్మ. కుటుంబ సభ్యులు.నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండలం పరిధిలోని అఖిలపక్ష పార్టీ నాయకులు. మహమ్మద్ రావుఫ్ . బచ్చు శ్రీనివాస్. రాచకొండ కృష్ణ. మైసోలో నరసింహ. మైసొల్ల లక్ష్మీనరసు. మై సోలా మచ్చ గిరి. .పాండు. చారి. నూతి రామేశ్ రాజు. కానుకల కిష్టయ్య. పోలేపాక బిక్షపతి. గోలకొండ బాలరాజు. పలుసం రాజు. బాలగోని హనుమంతు. గోపి.ఎస్ వెంకటేశం. జిల్లా పరిధిలో.బిజెపి పార్టీ జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు. ఏల చంద్రశేఖర్ అభిమానులు. పాల్గొని. ఏలే లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించినరు.



# సమర్ధవంతంగా జిల్లా పోలీస్ విధులు

డిసెంబర్ 26 జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జగిత్యాల జిల్లాలో సమర్ధవంతంగా పోలీసుల విధులు నిర్వహిస్తూ శాంతి భద్రతలకు కృషి చేస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వార్షిక క్రైమ్ నివేదికను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో నిరంతరం సాగే సంస్కరణలకు అనుగుణంగా జిల్లా పోలీసు పని చేస్తుందని ఎస్పీ వెల్లడించారు.నేరాలు, శాంతిభద్రతల పరిస్థితులను పరిష్కరించడం మాత్రమే కాకుండా శాంతి, సామరస్యాన్ని కాపాడుతూ జగిత్యాల జిల్లా మతపరంగా సున్నితమైన ప్రాంతంగా ఉన్నప్పటికీ అందరితో పోలీస్ డిపార్ట్మెంట్ కలిసి పని చేస్తుందన్నారు. తీవ్రవాదుల ప్రాబల్య ప్రాంతంగా చరిత్ర ఉన్నప్పటికీ ప్రేరేపించే మూల కారణాలను తొలగించడానికి జిల్లా పోలీసు విస్తృతమైన మార్పులను తెలియచేసి ఒక బృందంగా విజయం సాధించామన్నారు. కేవలం పౌరులకు నేర రహిత వాతావరణంలో మెరుగైన జీవనానికి అనువదిస్తుందన్నారు.అంతేకాకుండా నా ఆటో ఈజ్ సేఫ్, మెగా జాబ్ మేళా, సేఫ్-రైడ్ వేర్ హెల్మెట్, షీ టీమ్స్, ఏ హెచ్ టి యూ, ఆపరేషన్ ముస్కాన్, ప్రతి సోమవారం బాధితుల కోసం గ్రీవెన్స్ సెల్, హెచ్ ఓ పి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లాలో ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. బందోబస్త్ విధులు, కమాండ్ వంటి అనేక కొత్త సవాళ్లు, కార్యక్రమాలు, ఆవిష్కరణలతో ఎన్నో విజయాలను జిల్లా పోలీసు సొంతం చేసుకుందన్నారు. నియంత్రణ, సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్, పరేడ్ గ్రౌండ్, ప్రభుత్వ సహకారంతో కొత్త ప్రధాన కార్యాలయం నిర్మాణం, నూతన డిపిఓ భవనం నిర్మాణం,ప్రారంభోత్సవం, రాష్ట్ర పండుగల వేడుకలు, పోలీసు సిబ్బంది, వారి కుటుంబాలకు మెగా మెడికల్ క్యాంపు, జిల్లాలోని యువతకు అండగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. భరోసా సెంటర్ ఏర్పాటు తో పాటు భరోసా కేంద్రానికి నూతన భవన నిర్మాణానికి స్థల సేకరణ, మతపరమైన పండుగలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడం జిల్లా పోలీసు డిపార్ట్మెంట్ ప్రత్యేకత అని తెలిపారు. గోదావరి నది ఒడ్డున వరద ప్రభావిత ప్రాంతాల్లో వరద సహాయక చర్యల్లో జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ తనదైన పాత్ర పోషించిందన్నారు. సమర్ధవంతంగా, చురుకైన, తెలివైన పోలీసింగ్ ని అమలు చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అందరినీ కలుపుకొని ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకుని తాము మీ ఇంటి వద్దే ఉన్నామని అనే ప్రధాన సందేశాన్ని ప్రతి పౌరునికి చేరవేయాలని జగిత్యాల పోలీస్ కోరుకుంటున్నట్లు తెలిపారు.




## పట్టణంలో పెరిగిన నేరాలు!!

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో కంటే పట్టణ పోలీస్ స్టేషన్లో నేరాల రికార్డులు అధికంగా నమోదు కావడంతో పెరిగిన క్రైమ్ రేటు నివేదికను జిల్లా ఎస్పీ దృష్టికి దృష్టికి తీసుకురాగా నియంత్రించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోనే ఆరు నెలల కాలంలోనే దాదాపు 25 వరకు ద్విచక్ర వాహనాలు,పట్టణంలో 20 ఇళ్ళ లో దోపిడీలు జరిగినట్లు సమావేశంలో పాల్గొన్న పలువురు పాత్రికేయులు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. పోలీస్ స్టేషన్ కూతవేటు దూరంలో కూడా ఒక చోరీ జరిగిందని, రికవరీ విషయంలో టౌన్ పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని తెలిపారు. ఇచ్చే ఫిర్యాదులకు కనీసం దర్యాప్తు కూడా చేపట్టడం లేదని, పట్టణంలో భద్రతా విషయంలో సామాన్య భాదితులకు భరోసా లేదని పట్టణ పోలీసుల తీరుపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వివరించారు.

# జగిత్యాల మహిళకు మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు

తెలంగాణ పత్రిక డిసెంబర్ 26 జగిత్యాల రూరల్ :మానేపల్లి జ్యువెలర్స్, వారాహి సిల్క్స్, ఇమ్మడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల డిసెంబర్ 24 న హైద్రాబాద్ లోని హెచ్ఐసీసీ నోవాటెల్ హెూటల్ లో మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు ప్రజెంటేషన్ భాగంగా జగిత్యాల పట్టణానికి చెందిన సామాజికవేత్త బీరెల్లి స్వప్న కి ఉమెన్ టాప్ 20లో 15 వ స్థానం దక్కిందనీ తెలిపారు. ఇందుకుగాను మానేపల్లి జ్యువెలర్స్, వారాహి సిల్క్స్, ఇమ్మడ్డి ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రాండ్ ప్రోగ్రాంలో ఇమ్మడ్డి శివ కుమార్ చేతిలో మీదుగా మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ బీరెల్లి స్వప్న అవార్డు అందుకున్నారు. జగిత్యాల చెందిన పలువురు ప్రముఖులు బీరెల్లి స్వప్న ను అభినందించారు. ఈ సంధర్భంగా బీరెల్లి స్వప్న మాట్లాడుతూ తనకు మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు అందించినందుకు మానేపల్లి జ్యువెలర్స్, వారాహి సిల్క్స్, ఇమ్మడ్డి ఫౌండేషన్ కు ధన్యావాదాలు తెలిపారు.




# బస్ షెల్టర్ కోసం ముందుకొచ్చి నిర్మించిన దాత బామండ్ల పల్లి శివన్న

## - ప్రారంభించిన ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపెల్లి శివాజీ..

హుజురాబాద్ డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక)గురువారం రోజున కరీంనగర్ జిల్లా జమ్మికుంట %శ% ఇల్లందకుంట మండలాలలో తాత్కాలిక బస్ షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం అంకుశంపూర్ గ్రామానికి చెందిన భామండ్ల పల్లి శివన్న తన తండ్రిగారైనటువంటి భామండ్లపల్లి మహాలింగం జ్ఞాపకార్థం జమ్మికుంట మండలంలో పాపయ్యపల్లి మడిపల్లి గ్రామాలలో రెండు బస్ షెల్టర్లు ఇల్లందకుంట మండలంలోని మండల కేంద్రంలో గల శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఒకటి శ్రీరాములపల్లి గ్రామంలో ఒకటి, రెండు బస్ షెల్టర్లు నిర్మాణం చేసి గురువారం రోజున ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపెల్లి శివాజీ రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ కరీంనగర్ జిల్లా ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇంగిలే రామారావు తో కలిసి ప్రారంభించారు మండల కేంద్రానికి వచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు శెట్టిపల్లి శివాజీ మొదట ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామిని ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ వరంగల్ జిల్లా ముఖ్య సలహాదారుడు కుడ్లే మనోహర్ రావు లతో కలిసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయ అర్చకులు స్వామివారి ఆశీర్వచనం చేసి శేష వస్త్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు రాష్ట్ర నాయకులు అదర్ సండే నాగేశ్వరరావు మండల అధ్యక్షుడు ఇరువాల శ్రీనివాస్ ఆరే సంక్షేమ సంఘం నాయకులు వీరన్న లక్ష్మయ్య రాజు వెంకటేశ్వర్లు రాజు ప్రభాకర్ సంతాజీ సుధాకర్ రామారావు రవి తదితరులు పాల్గొన్నారు.



# కెనాల్ బౌండ్రి స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చట్టరీత్య చర్య తీసుకోవాలి...

## - సిపిఐ నాయకులు డిమాండ్.

కోటగిరి (తెలంగాణా పత్రిక) డిసెంబర్ 26. కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిజాంసాగర్ కెనాల్ 28/1/2 బౌండ్రి స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణం చేపట్టిన స్థలాన్ని సిపిఐ నాయకుల బృందం సందర్శించారు. ఈ విషయం పై సిపిఐ పార్టీ బాన్సువాడ ఇన్చార్జి దుబాస్ రాములు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఏ. విట్టల్ గౌడ్ పాత్రికేయులతో మాట్లాడుతూ.... కోటగిరి బస్టాండ్ సమీపంలో ఉన్న కోట్ల విలువ చేసే ఇరిగేషన్ కెనాల్ బౌండ్రి భూమిని దర్జాగా కబ్జా చేసి పహరి నిర్మించిన ఇరిగేషన్ అధికారులు స్పందించక పోవడం పై అంత్యర్యమేమిటని ప్రశ్నించారు. ఇరిగేషన్ నిబంధన ప్రకారం కెనాల్ నుండి 33 ఫీట్లు రోడ్డు ఉంటుందన్నారు. ఆ స్థలాన్ని రైతులకు పొలాలకు నీళ్లు వెళ్లే సమయంలో పొదలను చెత్తను తొలగించుటకు జెసిబి ద్వారా మరమ్మత్తులు చేపట్టుటకు ఉపయకరంగా ఉంటుందన్నారు. ఆ స్థలాన్ని కబ్జా చేసుకుని నిర్మాణం చేపడితే పొలాలకు నీరు తీసుకునే పోయే రైతులు అవస్థలు పడుతూ ఇబ్బందులకు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి కబ్జాకు గురియైన స్థలాన్ని ప్రభుత్వానికి అప్పజెప్పి రైతంగానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కబ్జా చేసిన వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల ఈ సమస్యపై బోధన్ సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఈ సమస్యపై దశలవారీగా దఫలవారీగా ఉద్యమాలు చేపట్టి రైతంగానికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు బుడాల రాములు బి. రాజు కప్ప హన్మాండ్లు శివరాజ్ నారాయణ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మేడిపల్లి మండలంలో ఘనంగా సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక)మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ కాలనీ చౌరస్తాలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన దండు రమేష్ జరగగా సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ రచ్చ వాసుదేవ్ పార్టీ జెండా ను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ మాట్లాడుతూ అక్టోబర్ సోషలిస్ట్ విప్లవం(రష్యన్) కాంతిరేఖలు ప్రపంచ నలుదిశలకు ప్రసరించినట్లు బ్రిటిష్ వలన పాలనలో మగ్గుతున్న మన దేశంలోకి ప్రవేశించాయి బొంబాయి, మద్రాస్, కలకత్తా తదితర నగరాలలో అభ్యుదయ కాముకులై యువకులు కొందరు బృందాలుగా ఏర్పడి రహస్యంగా పనిచేస్తూ కార్మికులను సంఘాలుగా ఆర్గనైజ్ చేయసాగారు. అరుదుగా లభించే మార్క్సిస్ట్ సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల నిబద్ధతను పెంచుకున్నారు. కమ్యూనిస్టు ఒక వైపు జాతీయోద్యమంలో భాగంగా పనిచేస్తూ మరోవైపు రైతులు, కార్మికుల్ని సంఘటితం చేయసాగారు. విద్యార్థులుగా, విప్లకారులుగా విదేశాలకు వెళ్లి పలువురు అక్కడ కమ్యూనిస్టులుగా మారారు. అటువంటి వారిలో కొందరు 1920 లో సమావేశమై కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కాగా 1925 డిసెంబర్ ఆఖరి వారంలో ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ లో భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక మహాసభ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో నీ కమ్యూనిస్టు గ్రూపులగా వారు అక్కడికి చేరుకున్నారు. 1925 డిసెంబర్ 25 నుంచి 29 వరకు కాన్పూర్ లో పెండాల్లో ప్రత్యేక తొలిసారి సమావేశమైనారు. 26వ తేదీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సి.పి.ఐ) ఏర్పార్టును అధికారికంగా ప్రకటించారు. మనదేశంలో కమ్యూనిస్టు పార్టీ శాస్త్రీయ సోషలిజం సిద్ధాంతాన్ని మన దేశంలోకి తెచ్చింది. ప్రాచుర్యం కలిగించింది. ఆ సిద్ధాంతం వెలుగులోనే కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, వ్యవసాయ కార్మిక, అభ్యుదయ రచయితలు, ప్రజానాట్యమండలి, మహిళా సంఘాలను ఏర్పాటు చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె లక్ష్మి, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ప్రమీల,బీసీ సంఘం జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ బాపరాజు, మహిళా సమైక్య మండల కార్యదర్శి %ఱ% అధ్యక్షులు సి.హెచ్ మాధవి, జ్యోతి, బి కే ఎం యు మండల కార్యదర్శి %ఱ% అధ్యక్షులు కే మహాలక్ష్మి, బి ఐలయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి జి నాగరాజు, రైతు సంఘం మండల కార్యదర్శి కనకయ్య, ఆటో యూనియన్ మండల కార్యదర్శి దండు మధర్, సిపిఐ పార్టీ మండల నాయకులు ఇస్తారి, సోమరాజు, ఆండాలు, నీలిమ, భారతమ్మ, మణెమ్మ, లక్ష్మి, సత్తమ్మ భీమరాజు, ఏడుకొండలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# చిల్కానగర్ శివాలయంలో అయ్యప్ప స్వామి మండల పూజలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక) చిల్కానగర్ డివిజన్లోని చిలకేశ్వర ఆంజనేయస్వామి ఆలయంలో చిల్కానగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం న్యూ రాంనగర్ కాలనీలో ప్రవీణ్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు చిల్కానగర్ డివిజన్ ప్రజలందరిపై ఉండాలని కొనియాడారు,కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, శ్యామ్, ప్రత్యేక ఆహ్వానితులుగా అంబర్పేట్ శంకర్ పాల్గొన్నారు మరియు చిల్కానగర్ డివిజన్ పుర ప్రముఖులు బూరుగుల రమేష్ గౌడ్ , గురుస్వాములు దాసరి కృష్ణ, అమృతరావ్, వాసు, కందాడి శ్రీనివాస్ రెడ్డి, మొదలగు వారు పాల్గొన్నారు మొదలగు వారు పాల్గొన్నారు



# కామారెడ్డి జిల్లాలో విషాదఛాయలు

## ఎస్సై,మహిళ కానిస్టేబుల్,కంప్యూటర్ ఆపరేటర్ మృతి



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26: పోలీసు శాఖలో తీవ్ర కలకలం రేగిపింది. భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట మహిళా కానిస్టేబుల్ శ్రుతి అదృశ్యం కావడం.. అయితే శ్రుతి, మరో వ్యక్తి మృతదేహాలు అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద లభించగా.. అక్కడే ఎస్సై సాయికుమార్ కారు కూడా కనిపించినప్పటికీ,అతని ఆ చూకీ లేకుండా పోయింది. ఈ పరిణా మాలతో అసలు ఏంజరిగిం దనే దానిపై చర్చ జరుగుతుంది. ఈఘటనపై రకరకాల ప్రచారాలు తెరమీద కు వస్తుండగా పోలీసులు అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నారు.**

భిక్కనూరు ఎస్సై సాయికుమార్ సెల్‌ఫోన్ బుధవారం మధ్యాహ్నం నుంచి స్విచాఫ్ వస్తుంది. దీంతో ఆయన కుటుంబ సభ్యులు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే పోలీసు అధికారులు ఆయన కోసం ఆరా తీయడం ఆరంభించారు.

మరోవైపు బీబీపేట పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ శ్రుతి బుధవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి బయలుదేరింది. ఆమె ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ఆమె పనిచేస్తున్న బీబీపేట పోలీసులను సంప్రదించారు. అయితే ఆమె పని ముగించుకుని వెళ్లిపోయిందని వారు సమాచారం ఇచ్చారు. దీంతో శృతి తల్లిదండ్రులు ఆందోళన చెంది అధికారులను సంప్రదించారు. దీంతో పోలీసులు ఆమె ఫోన్ సిగ్నల్ ట్రేస్ చేసే పనిలో పడ్డారు.

ఈ క్రమంలోనే బుధవారం అర్ధరాత్రి సమయంలో సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద శృతి, మరో వ్యక్తి సెల్ ఫోన్‌లు లభించాయి.

అయితే అక్కడే భిక్కనూరు ఎస్సై సాయికుమార్‌కు చెందిన కారు, చెప్పులు కూడా ఉన్నాయి.అనుమానంతో చీకట్లోనే చెరువులో గాలింపు చర్యలు చేపట్టగా.. శృతితో పాటు మరో వ్యక్తి మృతదేహాలు లభించాయి. మరో వ్యక్తిని బీబీపేట పీఏసీఎస్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న నిఖిల్‌గా గుర్తించారు. ఎస్సై సాయికుమార్ ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుండటంతో ఆయన ఏమయ్యారనేది అంతుచిక్కడం లేదు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ సింధూ శర్మ హుటాహుటిన చేరుకొని చివరకు ఎస్ఐ సాయికుమార్ మృతదేహం గజ ఈతగాల సాయంతో గురువారం వెలికి తీశారు. అయితే గాంధారి మండల కేంద్రానికి చెందిన శ్రుతి బీబీపేటలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు.

ఆమెకు అప్పటికే వివాహం కాగా, విడాకులు కూడా తీసుకున్నట్టుగా తెలుస్తోంది. మెదక్ జిల్లాకు చెందిన సాయి కుమార్ గతంలో బీబీపేట ఎస్సైగా పని చేసి, బదిలీపై భిక్క నూరుకు వచ్చారు. బీబీపేటలో పని చేసిన సమయంలోనే వీరిద్దరి మధ్య పరిచయం ఉందని తెలుస్తోంది.

ఈక్రమంలోనే శృతి, సాయికుమార్‌లు ఒకేసారి కనిపిం చకుండా పోవడం.. శృతి మృతదేహం లభ్యమైన చోటుకు సమీపంలోనే సాయికుమార్ కారు ఉండటం, అక్కడే నిఖిల్ మృతదేహం కూడా ఉండడం,ఎస్సై ఫోన్ స్విచ్ ఆఫ్ రావడం కూడా అనేక అనుమానాలకు తావిస్తోంది...

## నివేదిక ఆధారంగా వివరాలు వెల్లడిస్తాం..: జిల్లా ఎస్పీ సింధు శర్మ

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26:** భిక్కనూరు ఎస్సై సాయికుమార్,కానిస్టేబుల్ శ్రుతి,సొసైటీ కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ ఆత్మహత్యలపై జిల్లా ఎస్పీ సింధుశర్మ స్పందించారు. ముగ్గురి ఆత్మహత్య అనుకోని ఘటన అన్నారు. నిన్న సాయంత్రం ముగ్గురు కనిపించడం లేదన్నారు. ఫోన్ ట్రేసింగ్ ద్వారా వారి జాడను గుర్తించామన్నారు. రాత్రి శ్రుతి,నిఖిల్ మృతదేహాలు లభ్యమవగా గురువారం ఉదయం ఎస్సై మృతదేహం లభించిందని పేర్కొన్నారు.

ఆత్మహత్యకు గల కారణాలు ఇప్పుడే చెప్పలేమన్నారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. కుటుంబ సభ్యుల ద్వారా వివరాలు సేకరిస్తామన్నారు.

**మృతదేహాలకు పోస్టుమార్టం...**

ఎస్సై సాయికుమార్, ఆపరేటర్ నిఖిల్ మృతదేహాలకు జిల్లా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ సింధుశర్మ ఆస్పత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి పోస్టుమార్టం పూర్తయి మృతదేహాలను తరలించే వరకు ఆస్పత్రి వద్దే ఉండనున్నారు. కానిస్టేబుల్ శ్రుతిపోస్టుమార్టం పూర్తయింది. ఆమె మృతదేహాన్ని స్వగ్రామం గాంధారికి పోలీస్ అంబులెన్సులో తరలించారు.



## వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మెడికల్ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ శుక్రవారం మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే ఎల్లారెడ్డి మండలంలోని గండి మాసానిపేట గ్రామానికి చెందిన మాలకాని శాంతమ్మ (52)ఎడమ కాలు నడుము వద్ద విరగడంతో శనివారం మెడికేర్ ఆసుపత్రికి కుటుంబీకులు తీసుకువచ్చారు. ఆమె కుమారుడు తెలిపిన విరాళ ప్రకారం ఆమెకు షుగర్ ఉందని దాన్ని కంట్రోల్ చేస్తూ, మెడికేర్ వైద్యులు ఆరోగ్యశ్రీ అనుమతి కోసం గురువారం వరకు ఎదురు చేసి గురువారం మధ్యాహ్నం ఆపరేషన్ థియేటర్లోకి తీసుకువెళ్లి ఆపరేషన్ చేసేందుకు సిద్ధం కాగా ఆమెకు గుండె నొప్పి రావడంతో సి పి ఆర్ చేస్తుండగా గుండెపై ఉన్న ఎముక విరిగి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. దీంతో ఆమెను వెంటనే వైద్యులు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎమర్జెన్సీ వార్డులోకి మార్చారని తెలిపారు.

శాంతమ్మ కుమారుడు ప్రభాకర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్నాడు. అతనికి అనుమానం వచ్చి తెలిసిన వైద్యుని పిలిపించగా ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతి చెందిందని ఆయన చెప్పడంతో తాము ఆందోళనకు గురి అయ్యేమన్నారు. ఆమెకు గుండె నొప్పి వచ్చిన సమయంలోనే తమకు తెలిపినట్లైతే వేరే ఆసుపత్రికి తరలించి, మరో రకంగా నైనా తాము అప్రమత్తమై ఆమెను బతికించుకునే వారమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## బోధన్ మండలంలో జోరుగా సాగుతున్న అక్రమ మొరం వ్యాపారం..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26: బోధన్ మండలంలోనిఅందాపూర్ గ్రామ శివారులోనిప్రభుత్వభూమిలో కొందరుఅక్రమార్కులు తమ జీరో వ్యాపారాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఎందుకు రెవెన్యూ శాఖలోని కొందరు అక్రమ మొరం వ్యాపారస్తులకు అండగా నిలుస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బుధ, గురువారం రెండు రోజులుసెలవు దినాలు కావడంతో మొరం వ్యాపారులు రెచ్చిపోయి యదేచ్ఛగా మొరం అక్రమ రవాణాకు తెర లేపారు. రాత్రిపగలు తేడా లేకుండా మొరం సాగిస్తున్న అధికారులు మాత్రం అటువైపుకన్నెత్తి చూడకపోవడంతో మొరం రవాణాజోరుగా సాగుతుంది. సామాన్య ప్రజల అవసరాలు అదునుగా చేసుకున్నవ్యాపారస్తులు 2500 నుండి 3 వేలకు విక్రయిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.



## గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిన సంఘటనలో ఒకరికిపై కేసు నమోదు



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 26: ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామ శివారులో గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన సంఘటనలు ఒకరిపై కేసు నమోదు చేశామని ఎస్సై నేరెళ్ల రమాకాంత్ తెలిపారు.వారి వివరాల ప్రకారం వేములవాడ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన రాజు(32) అనే వ్యక్తి అతని భార్య లావణ్యతో మల్లారెడ్డిపేటలోని అత్తగారింటికి ఓ విందుకు వచ్చాడు. బుధవారం సాయంత్రం ఏడు గంటలకు రాజు తన ద్విచక్ర వాహనంపై బండలింగంపల్లి వెళ్లేందుకు ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం ముందు వెళుండగా వెనకాల నుంచి గుర్తుతెలియని కోళ్లను తరలించే మినీ వ్యాన్ రాజులు బలంగా ఢీకొట్టడంతో కుడికాలు పూర్తిగా ధ్వంసం అయ్యిందని అతని మామ రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## రెండు కోట్ల బీటీ రోడ్డు శంకుస్థాపన -మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ పత్రిక ఖమ్మం తల్లాడ (డిసెంబర్ 26): తల్లాడ మండలం అంబేద్కర్ నగర్ నుంచి పినపాక గ్రామం వరకు రెండుకోట్ల రూపాయల బీటీ రోడ్డును తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి గురువారం శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి,సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్, మువ్వ విజయ బాబు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అధునాతన ఫీచర్లతో.. మెట్రో యాప్

### మెట్రో కార్డు ఇబ్బందులపై కదలిన యంత్రాంగం

### ఫిజికల్ కార్డు లేకున్నా.. యాప్ ద్వారా యాక్సెస్ చేసేలా డిజైన్

**హైదరాబాద్,:** ఎట్టకేలకు హైదరాబాద్ మెట్రో కోసం ప్రత్యేక యాప్‌ను డిజైన్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇన్నాళ్లు మెట్రో కార్డు ద్వారా రాయితీలతో కూడిన రవాణా సౌకర్యం కల్పించగా%ొ% ఫిజికల్ కార్డు వెంట పెట్టుకుని తిరగాల్సి వచ్చేది. ఒకవేళ కార్డు డ్యామేజీ జరిగినా.. మరిచిపోయినా కచ్చితంగా టికెట్ కొనాల్సిన పరిస్థితి ఉండేది. ఇలాంటి ఇబ్బందుల నేపథ్యంలోనే ఫిజికల్ కార్డుతో పనిలేకుండా, మరింత సులభంగా మెట్రో యాక్సెస్ చేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కొంతకాలంగా వినియోగదారులు కోరుతున్నారు. ఈ మేరకు మెట్రో టెక్నికల్ విభాగం ఆ దిశగా అడుగులు వేస్తున్నది. ప్రస్తుతం ఢిల్లీ మెట్రో తరహాలో యాప్ బేస్డ్ విధానం అమల్లో ఉండగా%ొ% అదే తరహాలో ప్రస్తుతం ఉన్న టీ సవారీ యాప్ కంటే అధునాతన ఫీచర్లను జోడించనున్నారు. ఈ క్రమంలో కార్డుతో సంబంధం లేకుండా నేరుగా రాకపోకలు చేసుకునేలా తీర్చిదిద్దనున్నారు. ఏటీఎం కార్డు లేకున్నా%ొ% మొబైల్ యాప్‌లోని డబ్బు చెల్లింపులు జరుగుతున్నట్లుగానే అదే విధానాన్ని మెట్రో మొబైల్ యాప్‌లోనూ వినియోగించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా కార్డు రీచార్జ్ కూడా సులభంగా చేసుకునేలా ఫీచర్లతో కొత్త మెట్రో మొబైల్ యాప్ ఉంటుందని, దీనికి సంబంధించిన అధ్యయనం పూర్తయినట్లు తెలిసింది. ఫిబ్రవరి లేదా మార్చి..: వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చి నెల్లో ఈ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చేందుకు హెచ్ఎంఆర్ఎల్ ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ మెట్రో రూపొందించిన యాప్ డిజైన్లతో పాటు, ఇతర యాప్‌లను అధ్యయనం చేసి.. నగర మెట్రో వాసులకు అధునాతన సేవలను అందించనున్నారు. హైదరాబాద్ మెట్రోకు క్రమంగా ఆదరణ పెరుగుతున్నది. నిత్యం 4.5 లక్షల నుంచి 5 లక్షల మంది రాకపోకలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మెట్రో ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తీసుకువస్తామని మెట్రో వర్గాలు చెబుతున్నాయి.




Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని కల్పించాలి

**ఫిర్యాదులపై తక్షణమే కేసులు నమోదు చేయాలి**

**డీఎస్పీ కే.రాజశేఖర్ రాజు**







తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 26:మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు నేరారోపణతో వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే కేసు నమోదు చేయాల్సిందిగా మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు తెలిపారు. తనిఖీల్లో భాగంగా పట్టణ టు టౌన్ పోలీస్ స్టేషన్ ను గురువారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన డిఎస్పి రాజశేఖర్ రాజు కు టూ టౌన్ సిఐ పి. నాగార్జున ఘన స్వాగతం పలికారు. అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్ ను డిఎస్పి పరిశీలించారు.ఈ తనిఖీల్లోభాగంగా రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను అడిగి తెలుసు కున్నారు. అలాగే పెండింగ్ కేసులు,నిందితుల అరెస్ట్, రౌడీషీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివార ణకు తీసుకుంటున్న చర్యలు,కోర్టులో పెండింగ్లో ఉన్న కేసులు,వాటి దర్యాప్తు వివరాలను స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆడిగి తెలుసుకున్నారు.అలాగే స్టేషన్లో నిర్వహిస్తున్న పలు రకాల రికార్డులను పరిశీలించారు. అనంతరం డి.ఎస్.పి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి.ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని,ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు నిజాయితీతో పనిచేయాలని,పోలీస్ శాఖ కీర్తిప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని తెలిపారు. ఉత్తమ పనితీరును కనబరిచిన సిబ్బందిని అభినందించారు.అనంతరం స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కను నాటారు.ఈ తనిఖీల్లో సిఐ



పి.నాగార్జున ఎస్సైలు బి.రాంబాబు డి.హరీష్ రెడ్డిస్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## చంద్రుగొండ మండల యూత్ సమస్యలపై మంత్రి పొంగులేటిని



కలిసిన ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఎస్.కె ఇమ్రాన్. చంద్రుగొండ మండలం డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక). రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన చంద్రగొండ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు ఎస్.కె. ఇమ్రాన్ గురువారం పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని తన స్వగ్రామం నారాయణపురం లో మర్యాదపూర్వకంగా కలిసి పలు చంద్రుగొండ మండల యూత్ సమస్యలపై చర్చించడం జరిగింది. సమస్యలు విన్న మంత్రి దానికి సానుకూలంగా స్పందించారు.

# క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేసి శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**-హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ ఇన్స్పెక్టర్ కృష్ణం రాజు**

**-యువత చెడు అలవాట్లకు ధూరంగా ఉండాలి**



**యాచారం డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక):**–ఆకులమైలారం గ్రామలో నిర్వహించిన వాలిబాల్ టోర్నమెంట్ కు హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణం రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఫైనల్ మ్యాచ్ తరువాత విజేతలకు మొదటి,ద్వితీయ బహుమతులు ప్రదానం చేశారు.ఈ సంధర్భంగా సి ఐ కృష్ణం రాజు మాట్లాడుతూ యువత,విద్యార్థులందరూ కూడా విధిగా ఆటలు ఆడవలసిందిగా సూచన చేస్తూ,ఆటలు శారీరక ధృఢత్వాన్ని,మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి అని,ఆటలలో గెలుపు ఓటములు సహాజమని,ఓటమిని ఎదుర్కోవలసి వచ్చినప్పుడు నిరాశ చెందకుండా ఆ ఓటమి నుండి పాఠాలను నేర్చుకుని మరోసారి గెలవడానికి ప్రయత్నం చేయాలని అన్నారు.జీవితంలో ఓటమిని అంగీకరించకుండా గెలుపుకోసం విజయాన్ని అందుకునే వరకూ నిరంతరం శ్రమించే వారిని ఎవరూ ఎప్పుడూ ఓడించలేరని తెలిపారు.ఆటల వలన నిజ జీవితంలో గెలుపు ఓటములను ఏ విధంగా స్వీకరించాలో తెలుసుకొని,జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలో తెలిసి వస్తుందని వివరించడం జరిగింది.అదేవిధంగా విద్యార్థులందరూ కూడా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆటలు ఆడుతూ ధృఢమైన గ్రామాలను,అదేవిధంగా ధృఢమైన దేశాన్ని నిర్మించాలని సూచించారు.ఈ యొక్క కార్యక్రములో ఎస్ ఐ పి,తేజం రెడ్డి,సిబ్బంది,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు





పాలకుర్తి డిసెంబర్ 25 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి బోనాలు ఘనంగా జరిగాయి. ఈ బోనాలకు రిటైర్డ్ కల్నల్ మచర్ల బిక్షపతి హాజరై అమ్మవారికి మొక్కులు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మామిళ్ళ శ్రీను ,ఉపాధ్యక్షుడు దేశబోయిన శ్రీనివాస్, కార్యదర్శి జీడి నిరంజన్, కుల పెద్దమనిషి ఎల్లబోయిన సొమ్మల్లు, ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు మామిళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# భారత గడ్డపై ఎర్ర జెండాకు వందేళ్లు

**చంద్రుగొండ మండలం లో ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100వ వార్షికోత్సవాలు, ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ. సిపిఐ జిల్లా సమితి సభ్యులు గార్లపాటి రామనాధ%శీ % ప్రజా ఉద్యమాలే లిసీపీఐ ఆయుధం.**

**లిత్యాగాలతోపునీతమైన చరిత్ర సిపిఐది,**







**చంద్రుగొండ మండలం డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక).** ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని సిపిఐ పార్టీ నాయకులుపునరుద్ఘాటించారు. సిపిఐ 100 వ ఆవిర్భావ వార్షికోత్సవాలను చంద్రుగొండ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కార్యాలయం వద్ద సిపిఐ పతాకాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యులు రామనాధ%శీ% ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టులకే ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చంద్రుగొండ, అన్నపరెడ్డిపల్లి మండల కార్యదర్శి లు బొర్రా కేశవరావు, నారాయణ ,జడ శ్రీను, కనకం ఆంజనేయులు, కీసర రాఘవులు ,రాములు నారాయణ గంగుల లక్ష్మినారాయణ మాల్లయ్య వెంకన్న ముత్యాలు వెంకటమ్మ పాల్గొన్నారు.



# వడివడిగా వార్షిక మరమ్మతులు

## ఆర్ఎఫ్సీఎల్లో వారం రోజుల్లో ఉత్పత్తి పునరుద్ధరణ



గంగాధర:ఏపీ, తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల్లోని రైతాంగానికి యూరియా కొరత నివారణలో కీలకపాత్ర పోషిస్తున్న రామగుండం ఎరువుల కర్మాగారంలో వార్షిక మరమ్మతులు చురుగ్గా సాగుతున్నాయి. వారం రోజుల్లో యూరియా ఉత్పత్తిని పునరుద్ధరించాలనే ప్రణాళికతో అధికారులు ముందుకు సాగుతున్నారు. సాధారణంగా ఏటా నవంబరులో కర్మాగారంలో ఉత్పత్తి నిలిపివేసి అవసరమైన విభాగాల్లో మరమ్మతులు చేపడుతారు. రానున్న ఏడాదికాలంపాటు నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటారు. ఈసారి నెల ముందుగానే మరమ్మతులు మొదలు పెట్టారు. వార్షిక మరమ్మతుల ప్రణాళిక ప్రకారం ఈ నెల 23న కర్మాగారాన్ని తిరిగి ప్రారంభించనున్నారు. 26న యూరియా ఉత్పత్తి ప్రారంభం కానుంది. దీనికి అనుగుణంగా యూరియాను తరలించేందుకు రైల్వే వ్యాగన్ల షెడ్యూలు సైతం రూపొందించారు. కేవలం 15 రోజుల్లోనే వార్షిక మరమ్మతులు పూర్తిచేసి కర్మాగారాన్ని ఉత్పత్తి దశలోకి ప్రవేశపెట్టేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో 2024–25 ఆర్థిక సంవత్సరంలోని మొదటి 6 నెలలు లక్ష్యానికి చేరువలో యూరియా ఉత్పత్తి కొనసాగగా.. సుమారుగా రూ.320 కోట్ల లాభాలను ఆర్జించినట్లుగా భావిస్తున్నారు. రామగుండం వార్షిక ఉత్పత్తి లక్ష్యం12.7 లక్షల మెట్రిక్ టన్నులు కాగా.. రానున్న ఆరు నెలల్లో ఇంకా 6.35 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి కావాల్సి ఉంది. వరుసగా మూడేళ్లు లాభాలను ఆర్జించినట్లయితే సామాజిక బాధ్యతగా ప్రభావిత, పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఆర్ఎఫ్సీఎల్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.గత రెండేళ్లు లాభాలు ఆర్జించిన ఎరువులకర్మాగారం ఈ ఆర్థిక సంవత్సరం సైతం లాభాల బాటలో పయనిస్తుండటంతో.. 2025–26 నుంచి సీఎస్సార్ నిధులతో ఈ ప్రాంతాభివృద్ధికి చర్యలు తీసుకోనుంది. ఈఆర్థిక సంవత్సరంలో గడిచినఆరు నెలల్లో 6.17 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో ఎరువుల కర్మాగారం లక్ష్యానికి చేరువలో నిలిచింది. మొదటి త్రైమాసికం(ఏప్రిల్, మే, జూన్)లో రూ.168 కోట్ల లాభాలు గడించినట్లుగా అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. రెండో త్రైమాసికం (జులై, ఆగస్టు, సెప్టెంబర్)లో లాభాలను అధికారికంగా ప్రకటించకపో యినా.. సుమారు రూ.150 కోట్ల లాభాలు వచ్చినట్లు భావిస్తున్నారు.

# కమ్యూనిస్టు పోరాటాల ద్వారానే ప్రజల విముక్తికి మార్గం

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య**




**తుర్కయంజాల్ మున్సిపాలిటీ డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక):–** సీపీఎం కమ్యూనిస్టు ఉద్యమాల ద్వారానే ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారమవుతాయని,ప్రజా విముక్తికి మార్గం ఏర్పడుతుందని చరిత్ర అదే చెప్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య అన్నారు.భారత కమ్యునిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కౌన్సిల్ సభ్యులు పి.శివకుమార్ ఆధ్వర్యంలో సాగర్ రోడ్డు తుర్కయంజాల చౌరస్తాలో ఏర్పాటు చేసిన సిపిఐ జెండా ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ భారత గడ్డపైన పోరాటాల ఎర్ర జెండాకు వంద సంవత్సరాలు పూర్తి చేసుకుందని,స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడటంతో పాటు,దోపిడీకి వ్యతిరేకంగా దేశ ప్రజలను ఐక్యం చేయడంలో కమ్యూనిస్ట్ పార్టీ కీలక భూమిక పోషించిందని అన్నారు.తెలంగాణా సాయుధ పోరాటాన్ని నిర్వహించడంతో పాటు దేశంలో అనేక కార్మిక,కర్షక పోరాటాలను నిర్వహించిందని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీను,పల్లపు శివకుమార్,శ్రీకాంత్,వట్టి విజయ, సుందరమ్మ,భాస్కర్,రాములు,నాగేశ్వర్,ఎ ఐ ఎస్ ఎఫ్ నాయకులు గండికోట శివ,వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# మోసం కొండంత.. వసూలు గోరంత!

# సవాలుగా జీఎస్టీ అక్రమాల కేసు




కరీంనగర్: జగిత్యాల కేంద్రంగా జరిగిన జీఎస్టీ మోసం కథ ఎటూ తేలడం లేదు. వస్తు సేవల పన్ను (జీఎస్టీ) పరిధిలోని ఐటీసీ (ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్) రూపంలో జరిగిన అక్రమ బాగోతం తాలూకు విచారణ ఇంకా నడుస్తూనే ఉంది. సుమారు 9 నెలల కిందట జగిత్యాలకు చెందిన జీఎస్టీ ప్రాక్టీషనర్ తప్పుడు ధ్రువపత్రాలతో బోగస్ సంస్థలను ఏర్పాటు చేసి దాదాపుగా రూ.288 కోట్ల ఆర్థిక మోసానికి పాల్పడ్డారని అధికారులు గుర్తించారు. కాగితాలపైనే సృష్టించిన పలు బోగస్ కంపెనీలకు ఆ సొమ్మును బదలాయించారు. ఈ అడ్డగోలు వ్యవహారాన్ని ఆలస్యంగా గుర్తించిన వాణిజ్య పన్నుల అధికారులు మొదట విస్తుపోయారు. తీరిగ్గా తేరుకుని బాధ్యుడిగా గుర్తించిన వ్యక్తి కార్యాలయంలో సోదాలు చేపట్టారు. పలు పత్రాలను స్వాధీనం చేసుకోవడంతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేసి అరెస్ట్ చేయించారు. తరువాత ఈ విచారణను హైదరాబాద్ నుంచి వచ్చిన వాణిజ్య పన్నుల శాఖ విజిలెన్స్ అధికారులు చేపట్టారు. తమ సంస్థలను మూసివేయమని జీఎస్టీ ప్రాక్టిషనర్ వద్దకు వచ్చిన కొందరు వ్యాపారుల ఆధార్ కార్డులను ఉపయోగించి ఆన్లైన్లో ఈ కుంభకోణానికి తెరతీసినట్లు విచారణలో గుర్తించారు. ఇలా 32 బోగస్ కంపెనీలను ఏర్పాటు చేసి సిమెంట్, ఐరన్ వ్యాపారాలు చేస్తున్నట్లు కాగితాల్లోనే నమ్మించాడు. ఆ బోగస్ సంస్థలకు ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్ రూపంలో జమ అయిన మొత్తం డబ్బులను 302 మంది వ్యాపారులకు బదిలీ అయినట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. తెలంగాణలోని పలు ప్రాంతాలతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన సంస్థలకు ఈ నగదు వెళ్లినట్లు గమనించారు. ఇందులో పెద్దమొత్తంలో ఒక సంస్థకు రూ.120 కోట్లు బదలాయింపు జరిగిన తీరు తెలుసుకుని అధికారులు నివ్వెరపోయారు. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఈ అక్రమంలో భాగమైన బాధ్యుడిని గుర్తించి పట్టుకున్నప్పటికీ.. పక్కదారి పట్టిన సొమ్మును తిరిగి వసూలు చేయడం అధికారులకు తలకు మించిన భారంగానే మారింది. ఇప్పటి వరకు గుర్తించిన పలువురు వ్యాపారులు, సంస్థల నుంచి రూ.13 కోట్లకుపైగా డబ్బును రాబట్టినట్లు తెలిసింది. మొత్తం మోసంలో ఇప్పటివరకు రికవరీ అయింది కేవలం 5 శాతమే. మూడు నెలల కిందటి వరకు రూ.11 కోట్లు రాగా..

ఇటీవల ఈ మొత్తం రూ.13 కోట్లను దాటినట్లు సమాచారం. జగిత్యాల కేంద్రంగా జరిగిన ఈ భారీ మోసాన్ని అప్పట్లో సవాలుగా తీసుకున్న అధికారులు కాలక్రమేణా ఇతర పనుల్లో తీరిక లేకుండా పోవడంతో విచారణలో దూకుడు ప్రదర్శిం చడం లేదన్న ఆరోపణలున్నాయి. ముఖ్యంగా పోలీసులు, వాణిజ్య పన్నుల అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తే ఇంకా ఇందులో భాగమైన వారెవరనేది బాహ్య ప్రపంచానికి తెలిసే అవకాశముంది. పైగా రాష్ట్రంలోనే బోగస్ సంస్థలు ఏర్పాటు చేసి సొమ్మును బదలాయిం చినట్లు గుర్తించిన అధికారులు అందులో కొందరికి సర్ఛార్జ్ నోటీసులు అందించినట్లు తెలుస్తోంది.

# విద్యుత్ ఘాతానికి గురైన మహిళ అక్కడికక్కడ మృతి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక** డిసెంబర్ 26ఎల్లారెడ్డిపేట మండలం గుండారం గ్రామంలో ఓ మహిళ విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందని ఎస్సై రమాకాంత్ తెలిపారు.

పోలీసుల వివరాల ప్రకారం గుండారం మాజీ ఉపసర్పంచ్ సిద్ధల బాలయ్య తన ఇంటి పక్కన ఉన్న పెరట్లో ఉన్న కూరగాయల పంటను కోతుల బారిన పడకుండా కాపాడుకునేందుకు విద్యుత్ వైను ఏర్పాటు చేశాడు. అతని భార్య రేణ(40) గురువారం ఉదయం 6 గంటలకు కూరగాయల పెరట్లో కోతిమీరు

తీసేందుకు వెళ్లగా విద్యుత్ ఘాతానికి గురై అక్కడకక్కడే మృతి చెందిందని మృతురాలు

భర్త బాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# కోటగిరిలో ఘనంగా సిపిఐ శతజయంతి ఉత్సవాలు.



కోటగిరి (తెలంగాణా పత్రిక) డిసెంబర్ 26.కోటగిరి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ 100వ. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కార్యదర్శి ఏ. విటల్ గౌడ్. సిపిఐ జెండా ఎగుర వేశారు. అనంతరం సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్ రాములు మండల కార్యదర్శి ఏ .విటల్ గౌడ్ మాట్లాడుతూ.... కేంద్రంలో అధికారంలో ఉన్న మతోన్మాద బిజెపి దళితుల ఆదివాసీల మహిళలపై, మైనార్టీలపై దాడులను పెంచిందని వారు విమర్శించారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేండ్లు దాటిన రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న హామీలను అమలు చేయలేదన్నారు. మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిపిన ఘన చరిత్ర సిపిఐదని వారు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్రం రాకముందు 1925లో ఏర్పడ్డ సిపిఐ ఆనాటి నుండి నేటి వరకు ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు. నాటి స్వాతంత్ర్యపోరాటంతో పాటు తెలంగాణ మలిదశ ఉద్యమంలో నాటి ఆంధ్ర ప్రదేశ్ 23 జిల్లాల్లో ఒకే మాట మాట్లాడిన పార్టీ సిపిఐ అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పార్లమెంటులో బిల్లు పెట్టాలని పోరాటం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆట-పాట-మాట ఉద్యమంతో ప్రజల వద్దకు వెళ్లిన పార్టీయే సిపిఐ అని గుర్తు చేశారు. రైతులు కూలీలు ప్రజల కోసం కార్మికుల కోసం యువకుల కోసం యువత కోసం ఉద్యమించిన చరిత్ర ఎర్రజెండదని తెలిపారు .సిపిఐ శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు రాజు, బూడాల రాములు, శివరాజు, శంకర్ హనుమాన్లు, ఇమ్రాన్, నారాయణ,సాయిలు, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి కెవల్ కిషన్

### - నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు.



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 26( తెలంగాణ పత్రిక): పీడిత ప్రజల విముక్తి కోసం తుదిశ్వాస విడిచే వరకు అలుపెరుగని పోరాటం సాగించిన ప్రజల మనిషి కేవల్ కిషన్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ళబండి శశిధర్ అన్నారు. గురువారం రోజున సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యాలయంలో అమరజీవి కేవల్ కిషన్ 64వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం కమ్యూనిజం అజేయమని కష్టజీవులను ఐక్యం చేసి బలమైన పోరాటాలు నిర్వహించిన గొప్ప త్యాగధనుడు కేవల్ కిషన్ అని కొనియాడారు. ఉన్నతమైన ఉద్యోగాన్ని, జీవితాన్ని సైతం వదులుకొని ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడన్నారు. కేవల్ కిషన్ స్ఫూర్తితో ప్రజా సమస్య ల పరిష్కారం కోసం బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేస్తూ పెట్టుబడిదారుల ప్రయోజనాల నెరవేర్చే విధానాలు అనుసరిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు మేలు చేసే విధానాలు కాకుండా ధనవంతుల ప్రయోజనం నెరవేర్చే విధానాలు అనుసరిస్తున్నారని, కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య విభజనలు తీసుకువచ్చి ఐక్యతకు, లౌకిక తత్వానికి విఘాతం కలిగిస్తున్నారని నాడు ప్రజలందరినీ ఐక్యం చేసి కమ్యూనిస్టు ఉద్యమం ద్వారా రజాకార్ల పీడన నుండి పోరాటం చేసి విముక్తి చేసిందని కానీ నేటి పాలకులు అనుసరిస్తున్న విధానాలు ప్రజలను విడదీసి సమస్యల వలయంలో చిక్కుకునే విధంగా పేదలపై భారాలు వేస్తూ పెట్టుబడుదారులు కార్పోటి శక్తులు భూస్వాములకు అనుకూల విధానాలు అనుసరిస్తున్నారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందని అప్పుడు మాత్రమే కేవల్ కిషన్ కి నిజమైన నివాళులర్పించిన వారం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చోప్పరి రవికుమార్, జాలిగపు శిరీష, నాయకులు తాడిశెట్టి ఆంజనేయులు, బత్తుల అభిషేక్ భాను, కళావతి, జనార్ధన్, రిషి తదితరులు పాల్గొన్నారు

# మేడిపల్లి మండలంలో ఘనంగా సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు, రచ్చ కిషన్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక)మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ కాలనీ చౌరస్తాలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన దండు రమేష్ జరగగా సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ రచ్చ వాసుదేవ్ పార్టీ జెండా ను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ మాట్లాడుతూ అక్టోబర్ సోషలిస్ట్ విప్లవం(రష్యన్) కాంతిరేఖలు ప్రపంచ నలుదిశలకు ప్రసరించినట్లు బ్రిటిష్ వలన పాలనలో మగ్గుతున్న మన దేశంలోకి ప్రవేశించాయి బొంబాయి, మద్రాస్, కలకత్తా తదితర నగరాలలో అభ్యుదయ కాముకులై యువకులు కొందరు బృందాలుగా ఏర్పడి రహస్యంగా పనిచేస్తూ కార్మికులను సంఘాలుగా ఆర్గనైజ్ చేయసాగారు. అరుదుగా లభించే మార్క్సిస్ట్ సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల నిబద్ధతను పెంచుకున్నారు. కమ్యూనిస్టు ఒక వైపు జాతీయోద్యమంలో భాగంగా పనిచేస్తూ మరోవైపు రైతులు, కార్మికుల్ని సంఘటితం చేయసాగారు. విద్యార్థులుగా, విప్లకారులుగా విదేశాలకు వెళ్లి పలువురు అక్కడ కమ్యూనిస్టులుగా మారారు. అటువంటి వారిలో కొందరు 1920 లో సమావేశమై కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కాగా 1925 డిసెంబర్ ఆఖరి వారంలో ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ లో భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక మహాసభ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో నీ కమ్యూనిస్టు గ్రూపులగా వారు అక్కడికి చేరుకున్నారు. 1925 డిసెంబర్ 25 నుంచి 29 వరకు కాన్పూర్ లో పెండాల్లో ప్రత్యేక తొలిసారి సమావేశమైనారు. 26వ తేదీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సి.పి.ఐ) ఏర్పార్టును అధికారికంగా ప్రకటించారు. మనదేశంలో కమ్యూనిస్టు పార్టీ శాస్త్రీయ సోషలిజం సిద్ధాంతాన్ని మన దేశంలోకి తెచ్చింది. ప్రాచుర్యం కలిగించింది. ఆ సిద్ధాంతం వెలుగులోనే కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, వ్యవసాయ కార్మిక, అభ్యుదయ రచయితలు, ప్రజానాట్యమండలి, మహిళా సంఘాలను ఏర్పాటు చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె లక్ష్మి, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ప్రమీల,బీసీ సంఘం జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ బాపరాజు, మహిళా సమైక్య మండల కార్యదర్శి %ు% అధ్యక్షులు సి. హెచ్ మాధవి, జ్యోతి, బి కే ఎం యు మండల కార్యదర్శి %ు% అధ్యక్షులు కే మహాలక్ష్మి, బి ఐలయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి జి నాగరాజు, రైతు సంఘం మండల కార్యదర్శి కనకయ్య, ఆటో యూనియన్ మండల కార్యదర్శి దండు మధర్, సిపిఐ పార్టీ మండల నాయకులు ఇస్తారి, సోమరాజు, ఆండాలు, నీలిమ, భారతమ్మ, మణెమ్మ, లక్ష్మి, సత్తమ్మ భీమరాజు, ఏడుకొండలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శిథిల వ్యవస్థకు చేరుకున్న డబుల్ ఇండ్లు





### -సిపిఎంనిర్మాణాలు పూర్తి అయ్యేటప్పుడు.. పేదలకు పంచే దెప్పుడు

పాలకుర్తి డిసెంబర్ 26(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక పేద ప్రజలందరికీ డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లు కట్టివ్వాలని లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇండ్ల నిర్మాణ కార్యక్రమం అపహాస్యం పాలైందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల నాయకులు సోమసత్యం అన్నారు.గురువారం రోజున పాలకుర్తి మండలంలోని బొమ్మెర గ్రామంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల నాయకులు సోమసత్యం. మాసం పెల్లి నాగయ్య బృందం గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి పరిశీలించారులిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన ఇండ్లు కట్టడమే కుంట ప్రాంతంలోనే నిర్మాణం చేపట్టారని, వరద వస్తే నేరుగా ఇండ్లలోకి వచ్చే విధంగా ఉంది అన్నారు. భీష్మెంటు ఏమాత్రం ఎత్తు పైకి లేకపోవడం వలన నిర్మాణాలు అసంపూర్తిగా వదిలేశారు. ఇనుప దర్వాజాలు. కిటికీలు తుప్పు పట్టి పోతున్నాయని ఇండ్ల చుట్టూ సర్కార్ కంప ముండ్ల పొదలు అల్లుకున్నాయని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తి నిర్మాణాలుగా ఉన్న ఇండ్లను పూర్తి చేసి అర్హులైన పేదలందరికీ వెంటనే పంచాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అసంతృప్తిగా ఉన్న డబుల్ బెడ్రూంలో విషయంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారులి. ఈ కార్యక్రమంలో ఒగ్గుల కొమురయ్య, యాకయ్య, లక్ష్మణ్, సోమయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీగా టీ.సాయి మనోహర్, బాధ్యతలు స్వీకరించారు..





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 26,(తెలంగాణ పత్రిక)టీ. సాయి మనోహర్, ఇటీవలే డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి)గా పదోన్నతి పొందారు, డిసెంబర్ 26, 2024న (డిసిపి) ట్రాఫిక్, మాదాపూర్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు, సాయి మనోహర్, 1996లో సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)గా పోలీసింగ్‌లో తన ప్రయాణాన్ని ప్రారంభించారు అతను 2008లో ఇన్‌స్పెక్టర్‌గా, 2013లో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డి ఎస్ పి)గా మరియు 2022లో అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ( ఏడిసిపి)గా పదోన్నతి పొందాడు, అతని పదోన్నతి డిసెంబర్ 16, 2024న నిర్ధారించబడింది,ముఖ్యంగా, అతను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓ ఎస్ డి) గా కూడా పనిచేశాడు,సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సజావుగా సాగేందుకు, రోడ్డు భద్రతను పెంపొందించేందుకు తన నిబద్ధతను వ్యక్తం చేశారు..

# విద్యుత్ సరఫరా లో అంతరాయం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక)చెట్ల కొమ్మలను కత్తిరించడం నిర్వహణ (షెడ్యూల్) కారణంగా 1.ఆదర్శ్ నగర్ ఫీడర్ 27.12.2024న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు 11కేవీ ఆదర్శ్ నగర్ ఫీడర్‌లో చెట్ల కొమ్మలను కత్తిరించడం,నిర్వహణ కారణంగా కింది ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సాయి రామ్ నగర్ , ఆదర్శ్ నగర్ , వెంకటేశ్వర కాలనీ , ఆనంద్ నగర్ , ఎం సి, డోవెల్ కాలనీ , కొత్త హేమా నగర్ , పద్మావతి కాలనీ , పశ్చిమ బాలాజీ హిల్స్ మొదలైనవి... 33/11 కేవీ ఉప్పల్ ఎస్ ఎస్ ఎం నిఖిల్,అసిస్టెంట్ ఇంజనీర్ఓ ఎస్ ఎస్ పి డి సి ఎల్ఉప్పల్ విభాగం.సీసీ/ ఎస్ ఈ /డి ఈ / ఏ డి ఈ, తెలియజేశారు,

# ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ అప్రజాస్వామికం

### - మాజీ ఎంపీ నామ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 26) బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్‌ను ఖండిస్తూ, బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వకుండా అరెస్ట్ సరికాదు అన్నారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా, దళిత, బహుజన వర్గాల హక్కుల కోసం నిస్వార్థంగా పని చేస్తున్న శ్రీనివాస్‌పై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ పై పెట్టిన కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని నామ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబానికి వాకర్స్ 30 వేల విరాళం అందజేత

### - వాకర్ సభ్యులను అభినందించిన 303 డిప్యూటీ గవర్నర్.



సుల్తానాబాద్,డిసెంబర్-26 (తెలంగాణ పత్రిక): రోడ్డు ప్రమాదంలో గాయపడిన నిరుపేద కుటుంబానికి చెందిన కొయ్యడ భాను చికిత్స నిమిత్తం సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అండగా నిలిచారు. కరీంనగర్ లో పరీక్షలు రాసేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. వైద్య ఖర్చులకోసం దాదాపు రూపాయలు 10 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో సతమవుతున్న విషయం తెలుసుకున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వెంటనే స్పందించి అప్పటికప్పుడు రూపాయలు 30,000 జమ చేసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటీసి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ ఐల రమేష్ మాట్లాడుతూ కడు పేదరికంలో ఉన్న భానుకు వాకర్ సభ్యులు అండగా నిలిచి ఆర్థిక సాయం చేయడం అభినందనీయమని అన్నారు. వాలీబాల్ క్రీడాకారుడైన భాను తండ్రి చిన్నతనం లోనే చనిపోయాడని, అతని ఆర్థిక పరిస్థితి గమనించి దాతలు ముందుకు వచ్చి సాయం చేయాలని భాను త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న భాను చికిత్సకు సుల్తానాబాద్ వాకర్ అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేసిన సభ్యులను జిల్లా 33 వాకర్స్ అసోసియేషన్ డిప్యూటీ గవర్నర్లు బుర్ర జగదీశ్వర్ గౌడ్ రవీందర్ రెడ్డి సుధాకర్ రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరగొని రవీందర్ గౌడ్ కార్యదర్శి మంద శ్రీనివాస్ సభ్యులు కందుకూరి ప్రకాష్ రావు, చొప్పరి సుమన్, కొమురవెల్లి భాస్కర్, దూడం లింగమూర్తి, పెగడ పరశురాం, పల్ల సురేష్, అమీరిశెట్టి తిరుపతి, పళ్ళ శ్రీనివాస్, వల్లాల రాజు, కొమరవెల్లి శ్రీనివాస్, సిద్ధ తిరుపతి, దర్శనాల రామచందర్, నాగమల్ల ప్రశాంత్, వేణు, శ్రీనివాస్, కందుకూరి కుమార్, కొలిపాక రవీందర్, యూసుఫ్, కొమరవెల్లి ప్రభాకర్, నిట్టూరు శ్రీనివాస్, పురం రమణ, ఇల్లందుల మల్లేశం, వాకర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐఏ100 లోకి- జండా ఆవిష్కరణ..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 26: భూమి,భుక్తి,వెట్టి చాకిరి విముక్తి కోసం పాటుపడిన సిపిఐ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని గురువారం సెంచరీ(100) లోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆవిర్భావ ఉత్సవ జండా పార్టీ మండల కార్యదర్శి బైసా స్వామి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రాణాలకు తెగించి పోరాడిన పార్టీ సీపీఐ అన్నారు. లక్షలాది ఎకరాలు భూస్వాముల నుంచి విడిపించి పేదలకు పంచిందని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు కార్మిక కర్షక ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తోందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చీకటి సోమయ్య చిర్రా వెంకటేశ్వర్లు టి వెంకట్ రెడ్డి సత్యనారాయణ గంట నాగన్న ఎస్ కే రఫీ శ్యామల్ సలీం బి రాజేష్ ఇస్తారి జి పద్మ టి సుధాకర్ రెడ్డి శ్రీరామ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ గుడి ఆలయ భూమి కబ్జా...





### -కబ్జాలో ఆకుల రాఘువేంధర్, గడీల రాముల హస్తం ఉన్నట్లు ప్లెక్సీల ఏర్పాటు.

నిజామాబాద్( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26నిజామాబాద్ రూరల్ మండలంలోని కాలూర్, కొండూర్ శివారులోని నల్ల పోచమ్మ (కురుమ శంకర్ ఆలయం) ఆలయానికి చెందిన భూమి కబ్జాకు గురైంది. నిజామాబాద్ కు చెందిన అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆకుల రాఘవేంధర్ (మాజీ ఎమ్మెల్సీ భర్త),గడీల రాములు (మాజీ ఒలంపిక్ సంఘం ప్రెసిడెంట్) కబ్జా చేశారని గ్రామస్థులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అగ్గు భోజన్న విలేకరులతో మాట్లాడుతూ సర్వే నెంబరు 109లో 12 ఎకారాల 13 గుంటలు వ్యవసాయ భూమి ఉందన్నారు.అందులో 33 గుంటలు గత కొన్ని సంవత్సరాలుగా నల్ల పోచమ్మ ఆలయానికి కేటాయించారని తెలిపారు.సంబంధిత 33 గుంటల భూమిని ఆకుల రాఘవేంధర్,గడీల రాములు ఇద్దరూ కలిసి చెరోసగం కబ్జా చేశారని తెలిపారు.ధరణి పోర్టల్ వచ్చేసరికి సంబంధిత భూమిపై ఎవరికీ హక్కులు లేవని ఇద్దరు నాయకులు వాటిని తమ పేర్లపై మార్పించుకుని కబ్జా చేశారని చెప్పారు.ను. ఇప్పటికే ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని భూమి కోసం రెండు గ్రామాల ప్రజలు పోటారం చేస్తామని వెల్లడించారు.

# అశ్వారావుపేట నియోజకవర్గంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విస్తృత పర్యటన



తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 26) ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన దమ్మపేట మండలంలో నాచారం, గున్నేపల్లి గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాలను ప్రారంభించిన మంత్రి దమ్మపేట ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణానికి శంకుస్థాపన దమ్మపేట ఎమ్మార్వో కార్యాలయం ఆకస్మిక తనిఖీ రికార్డులు పరిశీలించి బాధితులతో నేరుగా ఫోన్ లో మాట్లాడి కార్యాలయంలో అందుతున్న సేవల గురించి తెలుసుకున్న మంత్రి

# లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన - అర్బన్ ఎమ్మెల్యే..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26

సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గం లో వివిధ అనారోగ్యంతో బాధపడ్డ కుటుంబాలకు ఆర్థిక భరోసా కోసం సీఎం సహనిధి ద్వారా 132 మంది లబ్దిదారులకు 30,50,600 రూపాయల ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులనుఅందించడంజరిగిందన్నారు.భాదితుల నుండి వస్తున్నా దరఖాస్తులు పరిశీలించి ఎటువంటి జాప్యం లేకుండా సీఎం సహాయ నిధికి వెంటనే పంపడం జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం చెక్కుల జారీ విషయంలో కొంత జాప్యం కారణంగా మరియు బాధితులు దరఖాస్తు చేసుకున్న మొత్తంలో 15% నుండి 20% వరకే చెల్లిస్తున్న కారణంగా పేద మధ్యతరగతి బాధిత కుటుంబాలకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందన్నారు.జరిగిన శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి గారిని నేరుగా కలిసిన సమయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల జాప్యం, దరఖాస్తు చేసుకున్న మొత్తంలో 50% చెల్లించే బాధ్యత తీసుకోవాల్సిందిగా కోరినట్లు తెలిపారు.నియోజకవర్గం ప్రజలకు నాణ్యమైన విద్య %డ% వైద్యం అందించడమే మొదటి లక్ష్యం అని రాబోయే రోజుల్లో నిజామాబాదు ప్రభుత్వం హాస్పిటల్ ను అదునాతన సౌకర్యాలతో నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు



చొప్పదండి, తెలంగాణ పత్రిక, డిసెంబర్ 26 పోలీసులపై దాడి చేసి వారి వాహనం యొక్క అద్దం పగలగొట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ ఐ అనూషతెలిపారు.వివరాల్లోకి వెళితే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మండలంలోని జి ఆర్ ఆర్ ఫంక్షన్ హాలు లో ఒక పెళ్లికి హాజరైనారు. బందోబస్తు గురించి ఇద్దరు కానిస్టేబుల్స్ ని అక్కడికి పంపించడం జరిగింది. ఒక వ్యక్తి తాగి గలాటా చేస్తున్నాడని పెళ్లిలో న్యూసెన్స్ చేస్తున్నాడని ఎక్కువ ఫోర్స్ కావాలని ఫోన్ రాగా ఎస్పైసిబ్బంది కలిసి ఇన్నోవా వెహికల్ లో అక్కడికి వెళ్లగా అక్కడ మండల శ్రీనివాస్ తండ్రి రాములు గుమ్లపూర్ గ్రామం అనే వ్యక్తి తాగి గొడవ చేయగా అదుపులోకి తీసుకుందామని ప్రయత్నించగా పోలీస్ వారిని అడ్డగించి తిట్టి వారిని కొట్టగా ఎస్ఐ కుడి చేతికి గాయమైనది కానిస్టేబుల్ నరసింహ కి దెబ్బలుతగిలినవి.అంతటితో ఆగకుండా పోలీస్ వారి వెహికల్ అయినా ఇన్నోవా మీద బండరాయితో దాడి చేయగా ఇన్నోవా వెహికల్ వెనకాల అద్దం పగిలి డ్యామేజ్ అయినది.ఇట్టి ఫిర్యాదు మేరకు మండల శ్రీనివాస్ అనే వ్యక్తి పోలీసుల మీద దాడి చేసినందుకుగాను, వారి వెహికల్ ధ్వంసం చేసినందుకు గాను కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ ఐ అనూష తెలిపారు.

# కె.ఎల్.ఆర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు కిట్ల పంపిణీ





**-క్రీడలతోనే మానసిక ఉల్లాసం భౌతిక దృఢత్వం ఏర్పడుతుంది**

**-రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా పెబ్బేర్ పట్టణ కేంద్రంలో కేఎల్ఆర్ స్పోర్ట్స్ నిర్వాహకులు కే కృష్ణ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాకారుల కిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జల్లెల చిన్నా రెడ్డి మరియు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ఎద్దుల కర్ణ శ్రీ సాయినాథ్ మరియు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ మరియు సింగిల్ విండో అధ్యక్షులు గౌని కోదండరామిరెడ్డి పాల్గొని క్రీడాకారులకు కిట్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసం భౌతిక దృఢత్వం ఏర్పడుతుందని అప్పుడే చదువుపై శ్రద్ధ వస్తుందని క్రీడారంగంలో రాణించిన వారు సైతం విద్యారంగంలో కూడా రాణిస్తారని తెలిపారు.క్రీడలకు సంబంధించిన ప్రభుత్వ పరంగా అందాల్సినటువంటి అన్ని విషయాలలో మీకు తోడుంటామని తెలపడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లా మత్స్య కార్మిక చైర్మన్ నందిమల్ల యాదయ్య,శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు మన్యం, బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకటరత్నం నాయుడు,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వల్లపు రెడ్డి రణధీర్ రెడ్డి,కోఆప్షన్ సభ్యులు ముస్తాక్ బున్యదిపురం నరేందర్,జనపల్లి మహేశ్వర్ రెడ్డి తోమాలపల్లి మహేశ్వర్ రెడ్డి హరి కుమార్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి పాతపల్లి చంద్రశేఖర్,ఆనంద్ సాగర్ , జనసాయి రెడ్డి లక్ష్మీకాంత రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి విజయ్ గౌడ్,పబ్బా విజయవర్ధన్ గౌడ్,వనపర్తి నియోజకవర్గ నాయకులు కోళ్ల వెంకటేష్ చీర్ల జనార్దన్ సాగర్ ఎండి బాబా వెంకటేష్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పి అనిల్ నరేష్,మాజీ ఎంపిటిసి సభ్యులు ఎల్లస్వామి అశోక్ రెడ్డి,శేరుపల్లి వెంకటేష్ సాగర్,డైరెక్టర్ కృష్ణయ్య, శ్రీనివాస్ యాదవ్,దేవన్న గౌడ్ బొట్టన శ్రీను కేఎల్ ర్ స్పోర్ట్స్ నిర్వాహకులు ఎండి ఆఫీసర్ కాంగ్రెస్ పార్టీ వివిధ స్థాయిల నాయకులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు క్రీడాభిమానులు క్రీడాకారుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భీమ్ రావ్ పే బ్యాక్ టు ది సొసైటీ ఆధ్వర్యంలో

## -మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 26) డిసెంబర్ 25 కొనిజర్ల మండలం చిన్న గోపతి గ్రామంలో భీమ్ రావ్ పే బ్యాక్ టు ది సొసైటీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో సభాధ్యక్షులు కొనిజర్ల మండలం పత్రిక జర్నలిస్టు పగడాల మధు పాల్గొని భీమ్రావు పే బ్యాక్ టు ది సొసైటీ మొట్టమొదటగా కొనిజర్ల మండలం చిన్న గోపతి గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని సొసైటీ ఇంకా ఈ సొసైటీ పేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేయాలని సేవా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భీమ్రావు పే బ్యాక్ టు ది సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాగ యోనా ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా పేద మహిళలకు చీరేల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సొసైటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో మిన్ముందు అనేక సేవ కార్యక్రమం చేస్తామని పేదల పట్ల జాలి దయా కరుణ చూపించాలని ఉద్దేశంతో సొసైటీ ఏర్పాటు చేశామని ముమ్ముందు ధాతల సహకారంతో ఇంకా అనేక కార్యక్రమాలు చేస్తామని సొసైటీ కార్యదర్శి అన్నారు. ఈ కార్యక్రమంలో భీమ్ రావ్ పే బ్యాక్ టు ది సొసైటీ జిల్లా అధ్యక్షులు పేరం మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు తలారి రాధాకృష్ణ వృద్ధ మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వినుకొండ సందీప్, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# గంభీరావుపేటలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు..



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 26రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం తోపాటు వివిధ గ్రామాలలో ప్రజాపాలల్లో దరఖాస్తు చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్జీ పెట్టుకున్న లబ్ధిదారుల కోసం సర్వేలు నిర్వహిస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు కలిగి ఉండాలని ఉద్దేశంతో ప్రజా పాలన పేరుతో ప్రతి ఒక్కరు సొంత గృహాల అర్జీ పెట్టుకోవచ్చు అని రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు గంభీరావుపేట మండల కేంద్రం తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇల్లు కోసం అర్జీ పెట్టుకున్నారు అందులో భాగంగా గ్రామపంచాయతీ అధికారులు ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్జీ పెట్టుకున్న వారి ఇంటికి వెళ్లి వారి యొక్క వివరాలు తీసుకుంటున్నారు అర్జీ పెట్టుకున్న వాళ్లు అందరూ కట్టుకునేవారు ఉన్నారా లేదా అనే దానిపై అర్జీదారుల యొక్క అభిప్రాయ సేకరణ చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వనుండగా ఇంకా కొద్దిగా డబ్బు పోగు చేసుకుని ఇల్లు కట్టుకునే విధంగా ప్రజలు ప్రణాళికలు వేసుకునీ కట్టుకునేందుకు సిద్ధమవుతున్నారు

# దేశభక్తి ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలి.



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 26 ప్రతి ఒక్కరూ దేశచరిత్రతెలుసుకొనిదేశభక్తపెంపొందించుకోవాలని బీజేపీ నాయకులు అన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం 1705లో వాజిర్ ఖాన్ చేతిలో వీర మరణం పొందిన గురు గోవింద్ పుత్రులు అజిత్ సింగ్, జుజర్ సింగ్, జోరవర్ సింగ్, ఫేతే సింగ్ చిత్రపటాలకు వారు నివాళు లర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, వీర్ బల్ దివాస్ జిల్లా కో %-% కన్వీనర్ కలిగొట గంగాధర్, జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, నాయకులు బోట్ల విజయ్, పట్టణాధ్యక్షుడు ద్యాగ ఉదయ్, ప్రధాన కార్యదర్శి పోల్కం వేణు, పులి యుగేందర్, మందుల వీర బద్రి, యువమోర్చ నాయకులు మూర్తి, పోహార్ నవీన్, బారడి వినోద్ పాల్గొన్నారు.

# ఎ బి వి పి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా కందడి శ్రీరామ్



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక):-అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా కందడి శ్రీరామ్ నియమితులయ్యారు.ఈ నెల 23,24,25 సిద్దిపేటలో జరిగిన 43వ రాష్ట్ర మహాసభలలో రంగారెడ్డి జిల్లా కందుకూరుకు చెందిన కందడి శ్రీరామ్ ని రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శిలు డా.జానారెడ్డి,రాంబాబులు ప్రకటించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో బాధ్యతని అప్ప జెప్పిన తెలంగాణ రాష్ట్ర శాఖకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడం కోసం పని చేస్తానని అన్నారు.చదువుతో పాటు విద్యార్థి పరిషత్ లో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

# 26 నుంచి నవీపేట్ ప్రధాన రైల్వే గేట్ మూసివేత.



30వ తేదీ వరకు ట్రాఫిక్ మళ్లింపు.నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 26 అత్యవసర మరమ్మతులు చేపట్టాల్సి ఉన్నందున నవిపేట్ వద్ద గల 188 నెంబర్ లెవెల్ క్రాసింగ్ రైల్వే గేట్ ఐదు రోజులపాటు మూసి ఉంచడం జరుగుతుందని దక్షిణ మధ్య రైల్వేకు చెందిన సంబంధిత సీనియర్ సెక్షన్ ఇంజనీర్ బి. శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 26న నుంచి 30వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు రైల్వే గేట్ మూసివేయబడుతుందని అన్నారు. దీనిని దృష్టిలో ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు కమలాపూర్ , మహంతం, మోకాన్ పల్లి, గుండారం మీదుగా ఇతర వాహనదారులు కళ్యాపూర్, సాట్టాపూర్, తాడ్ బిలోలి, ఫకీరాబాద్ మీదుగా రాకపోకలు కొనసాగించాలని సూచించారు. ప్రయాణికులు దారి మళ్లింపును పాటిస్తూ తమ వంతు సహకారం అందించాలని సీనియర్ సెక్షన్ ఇంజనీర్ బి. శ్రీనివాస్ కోరారు.

# మాదిగ ఐక్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఇమ్మడి కిరణ్ నియామకం



హుజురాబాద్ డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక)మాదిగల ఐక్య సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా హుజురాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన ఇమ్మడి కిరణ్ నియామకమయ్యారు. ఈ మేరకు మాదిగ ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. మాదిగల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఇమ్మడి కిరణ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు కి మరియు ఆయన నియామకానికి కృషిచేసిన మాస్ రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకం నిలబెట్టుకుంటానని రానున్న రోజులలో జాతి ఔన్నత్యానికి మాదిగల సమస్యల పరిష్కారానికి మరియు ఏబిసిడి వర్గీకరణ కోసం రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన ఏ పిలుపుకైనా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# టోకెన్ సమ్మెను జయప్రదం చేయండి( సి ఎల్ టి యు)



తెలంగాణ పత్రిక : పానుగల్ మండలం ప్రతినిధి డిసెంబర్ 26తెలంగాణ గ్రామ పంచాయతి ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 27 28వ తేదీలలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై టోకెన్ సమ్మెకు పిలుపునిస్తున్నామని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ %డ%వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు సుగ్రీవుడు, యాదగిరీలు అన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ..1. గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని గ్రీన్ చాలన్ ద్వారా వేతనాలు చెల్లించాలి 2. రెండవ పిఆర్సి పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావా లి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు కేటగిరీల వారీగా చెల్లించాలి3. జీవో నెంబర్ 51ని సవరించాలి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి. పాత కేటగిరి లన్నింటిని కొనసాగించాలి కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలు గానీ నియమించాలి అర్హులైన సిబ్బందిని ప్రమోషన్లు కల్పించాలి 4. పంచాయతీ సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలి ఇన్సూరెన్స్ ఈఎస్ఐపి సౌకర్యం కల్పించాలి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలుచేయాలి 5. పంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలి వేతనాలు పెంచాలి 6. ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేసి నేరుగా వారికి కూడా వేతనాలు చెల్లించాలి పంచాయతీల అవసరాల ప్రాతిపదికన కార్మికుల సంఖ్యను పెంచాలి 7. కార్మికులందరికీ ఇందిరమైన్లు ఇండ్ల పథకాలు కేటాయించాలి 8. చనిపోయిన అనారోగ్యానికి గురైన కార్మికుల కుటుంబాల సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలి.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. 27 28 తేదీల్లో జరిగే టోకెన్ సమ్మె వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర నిర్వహించడం జరుగుతుందని కార్మికులందరూ కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య. కసన్. రంగస్వామి. నాగన్న. అర్జునయ్య. బాలస్వామి.చంద్రశేఖర్. లాల్య. రాజు. బాలకృష్ణ తిరుపతయ్య. శివరాజు. తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన నర్సారెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 26, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి గురువారం లావణ్య, అరుణ, సాయికుమార్, కవిత కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఏఎంసీ డైరెక్టర్లు రవీందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క రాములుగౌడ్, శివారెడ్డి, రమేష్ గౌడ్, అజ్గర్, అంజి, ఉపేందర్, అరుణ్, గణేష్, శ్రావణ్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తంబురు దయాకర్ రెడ్డి చావాశివరామకృష్ణ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 26) ఖమ్మంలోనీ %వా=% కన్వెన్షన్ లో జరిగిన మద్దినేని శ్రీనివాస్, రమ దంపతుల కూతురు కల్పన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ

# శ్రీ ముకుంద ఇందన్ గ్యాస్ ఏజెన్సీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ,

తెలంగాణ పత్రిక దిశంబర్ 26,(ములుగు జిల్లా ప్రతినిధి ) నూతనంగా ఏర్పాటు చేసిన ఇంధన్ గ్యాస్ ఏజెన్సీని ప్రజలందరూవినియోగించుకోవాలి. 3500/- రూపాయలకే సిలిండర్, రెగ్యులేటర్, సురక్ష పైపులతో సహా కొత్త కనెక్షన్ గోవిందరావుపేట మండల పసర గ్రామంలో నూతనంగా శ్రీ ముకుంద ఇంధన్ గ్యాస్ ఏజెన్సీ ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, విచ్చేసి గ్యాస్ ఏజెన్సీని ప్రారంభించారు. అలాగే ప్రజలందరూ ఇంధన్ గ్యాస్ ఏజెన్సీసేవలను.వినియోగించుకోవాలని, ప్రతి ఇంటికి నూతన గ్యాస్ కనెక్షన్ 3500/- రూపాయలకే సిలిండర్, రెగ్యులేటర్, సురక్ష పైపులు అందించనున్నారని కావున ప్రతి ఇంట ఇంధన్ గ్యాస్ ఏజెన్సీకనెక్షన్పెట్టించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పులుగుజ్జు వెంకన్న, సీనియర్ నాయకులు



సూరపనేని సాయిబాబు, పెండెం శ్రీకాంత్, జంపాల చంద్రశేఖర్, చింత క్రాంతి, గొంది కిరణ్, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, పంగ శ్రీను, పత్తిరి మధు తదితర నాయకులు పాల్గొన్నారు,

# ఏలూరి హాస్పిటల్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక)డాక్టర్, ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్ షిప్ దగ్గర దమ్మయి గూడ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏలూరి హాస్పిటల్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ



నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్, మహేష్ గౌడ్ ఎండీ భాను చందర్ , డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సింగోటం రంగ సముద్రంలో స్పీడ్ బోట్లు ఏర్పాటు చేయిస్తాం.

**-మంత్రి జూపల్లి ఆదేశాలతో నేడు సింగోటం జాతర ఏర్పాట్లపై పర్యాటక,దేవాదాయ శాఖ అధికారుల పరిశీలన**

తెలంగాణ పత్రిక: కొల్లాపూర్ మండలం ప్రతినిధి డిసెంబర్ 26 సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 17 న సింగోటం గ్రామంలో జరిగే శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథోత్సవం సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలతో నేడ,నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహలి మరియు సింగోటం దేవస్థాన అధికారి జనుంపల్లి జైపాల్ రెడ్డి తోకలిసి రంగ సముద్రం లో కావాల్సిన సదుపాయలపై పర్యవేక్షించడం జరిగింది.జాతర కు విచ్చేసె పర్యాటకులకు అనుగుణంగా 5 స్పీడ్ బోట్లు ఏర్పాటు చేసే దిశగా మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేస్తామని,అదే విధంగా జాతరలో రాత్రి వేళల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా %బాజుణ%





లైట్లు ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులు కోరారు.మంత్రి జూపల్లి సహకారంతో ఏర్పాట్లు చేస్తామని వారికి తెలియజేయడం జరిగింది.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మల్లాపూర్: డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక) మండలంలోని పలు గ్రామాలలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు పర్యటించి పలు పనులకు శంకుస్థాపన చేశారు. వీరి వెంట మండల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు..



# పేకాట స్థావరంపై దాడి ముగ్గురి అరెస్ట్..




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:26 నగరంలోని ఆనంద్ నగర్ ఏరియాలో బుధవారం పేకాట శిబిరంపై




ఐదో టౌన్ ఎస్సై గంగాధర్ సిబ్బందితో కలిసి దాడులు చేశారు. ఈ సమయంలో పేకాడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేశారు. నిందితుల నుంచి రూ.4000, రెండు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

# అనారోగ్యంతో మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం





**-రెండు కుటుంబాలకు 10,000 రూ..అందజేత**

**-మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ- పేరెల్లి నగేష్**

**-వెంకటయ్య ఫౌండేషన్ కు ప్రశంసలు వెల్లువ**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 26:నిరుపేద కుటుంబాలకు సేవ చేయడమే పేరెల్లి వెంకటయ్య ఫౌండేషన్ లక్ష్యంగా మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం.వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన గుణగంటి వెంకన్న కుటుంబానికి 5,000 రూ....లు, రాచూరి సాలయ్య కుటుంబానికి 5,000 రూ....లు కీర్తిశేషులు పేరెల్లి వెంకటయ్య ఫౌండేషన్ నుంచి వారి కుమారుడు మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ%ు% వేములపల్లి మండలం నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పేరెల్లి నగేష్ అందించడం జరిగినది. గ్రామంలో నిరుపేదలకు అనేక రకాలు గా వెంకటయ్య ఫౌండేషన్ తరపునా ఆర్థిక సహాయం చేస్తూ కుటుంబాలకు అండగా నిలుస్తున్నందుకు మండల, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పాధురి కిరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి మాజీ ఉపసర్పంచ్ ఆర్.కరుణాకర్ మాజీ ఎంపీటీసీ వై.సైదులు మండల నాయకులు బి.పాండు బొడ్డు జానకి రాముడు బి. లింగయ్య పి.పెద్ద సైదులు వి.సూరయ్య బక్కయ్య కె.సత్యం కె.సోమయ్య బి. రామచంద్రయ్య జె.సైదులు అంజయ్య జానకి రాములు ఆంజనేయులు సైదులు మంగమ్మ శ్రీను సైదులు ప్రభాకర్ సురేందర్ అర్జున్ అశోక్ వెంకన్న నిన్న మస్తాన్ జాను మహేష్ నాగేందర్ నరేష్ బన్నీ, బి.ఎల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# జగిత్యాల మహిళకు మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు

జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 26, (తెలంగాణ పత్రిక): మానేపల్లి జ్యువెలర్స్, వారాహి సిల్క్స్, ఇమ్మడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల డిసెంబర్ 24 న హైద్రాబాద్ లోని హెచ్ఐసీసీ నోవాటెల్ హెూటల్ లో మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు ప్రజెంటేషన్ భాగంగా జగిత్యాల పట్టణానికి చెందిన సామాజికవేత్త బీరెల్లి స్వప్న కి ఉమెన్ టాప్ 20లో 15 వ స్థానం దక్కిందనీ తెలిపారు. ఇందుకుగాను మానేపల్లి జ్యువెలర్స్, వారాహి సిల్క్స్, ఇమ్మడ్డి ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రాండ్ ప్రోగ్రాంలో ఇమ్మడ్డి శివ కుమార్ చేతిలో మీదుగా మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ బీరెల్లి స్వప్న అవార్డు అందుకున్నారు. జగిత్యాల చెందిన పలువురు ప్రముఖులు బీరెల్లి స్వప్న ను అభినందించారు. ఈ సంధర్భంగా బీరెల్లి స్వప్న మాట్లాడుతూ తనకు మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు




అందించినందుకు మానేపల్లి జ్యువెలర్స్, వారాహి సిల్క్స్, ఇమ్మడ్డి ఫౌండేషన్ కు ధన్యావాదాలు తెలిపారు.

# అయ్యప్ప స్వామికి దేవాలయంలో నెయ్యితో అభిషేకం

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 26, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో గురువారం అయ్యప్ప స్వామికి భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నెయ్యితో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి నెయ్యితో అభిషేకం చేయడానికి పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చి బారులు తీరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పురోహితులు నంద బాల శర్మ, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య గురుస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎర్రం శ్రీనివాస్ గురు స్వాములు మాట్లాడుతూ గజ్వేల్ లో కొలువైన హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం సాక్షాత్తు శబరిమల అయ్యప్ప స్వామి వారి ఆలయం వలె విరాజిల్లుతుందని, ప్రతి సంవత్సరం భక్తులు అయ్యప్ప ఆలయానికి పెద్ద ఎత్తున వస్తూ స్వామివారిని దర్శించు కుంటున్నారని, కోరిన కోరికలు నెరవేర్చే కొంగుబంగారంగా అయ్యప్ప స్వామి ఆలయం విరాజిల్లుతుందని, అభిషేక ప్రియుడు అయ్యప్ప స్వామికి గురువారం వైభవంగా



నెయ్యితో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాలేష్ స్వామి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు గంగిశెట్టి రాజు స్వామి, జగ్గయ్యగారి శేఖర్ స్వామి, రవీందర్ స్వామి, దొంతుల సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, గంగిశెట్టి వెంకటేష్, ఉమేష్, యాదగిరి, శ్రీనివాస్, సంతోష్, పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- త్యాగాల చరిత్ర, పోరాటాల చరిత్ర ఎర్రజెండాది**

**- శివలింగ కృష్ణ గజ్వేల్ నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శి**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 26, (తెలంగాణ పత్రిక):భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల ఆవిర్భవదినోత్సవం సందర్భంగా గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహడ్ లో గ్రామ కార్యదర్శి కొండకిండి పోచయ్య, గజ్వేల్ నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శి శివలింగ కృష్ణ ఆధ్వర్యంలో గురువారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శివలింగ కృష్ణ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26వ తారీఖున నిర్మించి నేటికీ వంద సంవత్సరాలు గడుస్తున్న శుభ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ అనేకమైన పోరాటాలు చేసి తెలంగాణ రైతాంగసాయుధ పోరాటంలో



నాలుగువేల మంది అమరులై పది లక్షల ఎకరాలు పేదలకు పంచిపెట్టిన ఘనత కేవలం భారత కమ్యూనిస్టు పార్టీకే ఉందని ఆయన అన్నారు. ఎప్పటికైనా పేద ప్రజల పక్షాన నిలబడి కొట్లాడేది కేవలం సిపిఐ పార్టీ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండి రాజా, రుద్రారం బిక్షపతి, నరసయ్య, కనకయ్య, బిక్షపతి, మల్లయ్య, యాదమ్మ, సాయిలు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల ఉద్యమానికి మద్దతు తెలిపిన విశ్రాంత మండల విద్యాధికారి సి. రామ రాజు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 26)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత మండల విద్యాధికారి సి. రామరాజు గత 17 రోజులు గా నిరవధికంగా జరుగు తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల ఉద్యమానికి మద్దతు తెలిపిన విశ్రాంత మండల విద్యాధికారి సి. రామ రాజు



# వైభవోపేతంగా అయ్యప్పస్వామి పుష్ప రథోత్సవం

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 26, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నుండి అంగడిపేట హనుమాన్ దేవాలయం వరకు అయ్యప్ప స్వామి పుష్పరతోత్సవ కార్యక్రమం గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున రథోత్సవంలో పాల్గొని భక్తిని చాటుకున్నారు. అయ్యప్ప రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అయ్యప్ప స్వాములకు ఘనస్వాగతం పలికి, రథోత్సవంలో అయ్యప్ప స్వామి విగ్రహానికి మంగళ హారతి సమర్పించారు. అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలతో అందరూ బాగుండాలని అయ్యప్ప స్వామి పుష్ప రథోత్సవం వైభవంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య స్వామి, దుర్గాప్రసాద్ స్వామి, బాలేష్ స్వామి, అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ గురు స్వామి, ఉపాధ్యక్షుడు దుర్గం స్వామి, ఆలయ



కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ యువ నాయకుడు ఎన్సీ సంతోష్, బొగ్గుల సురేష్ స్వామి, గంగిశెట్టి రాజు స్వామి, ఎల్లం రాజు స్వామి, కల్లూరి అశోక్ స్వామి, నిఖిల్ స్వామి, మర్పడగ సంతోష్, శ్రీను స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సీ.ఎం కప్ పోటీలకు ఎన్నికైన యువ చైతన్య యూత్ సభ్యులు గణేష్,శ్రీకాంత్

పాలకుర్తి మండల కేంద్రంలో గల గత కొద్ది సంవత్సరాలుగా ఉమ్మడి వరంగల్, నల్గొండ , ఖమ్మం జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ తమదైన శైలిలో అనేకసార్లు కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్న యువ చైతన్య యూత్ కబడ్డీ ఆట పైన ఒక పట్టు సాధించిన యూత్ జిల్లాస్థాయి సీ.ఎం కప్ పోటీలు నిర్వహిస్తున్న తరుణంలో... జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొన్నారు .ఈ పోటీలలో గాదెపాక గణేష్, కమ్మగాని శ్రీకాంత్ లకు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు యువ చైతన్య గౌరవ అధ్యక్షుడు మారం శ్రీనివాస్ అధ్యక్షుడు ఎడవల్లి సోము మాట్లాడుతూ మహబూబ్నగర్ లో 27,28,29 జరిగే సీ.ఎం కప్ కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కబడ్డీ ఆటలో ప్రతిభ కనబరిచిన మా యూత్ సభ్యులకు అవకాశం కల్పించిన ఫిజికల్ డైరెక్టర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మా యూత్ కు





సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సందీప్, నాగరాజ్, శివ,సలాముద్దీన్, సతీష్ లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మల్లాపూర్ డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక) మండల కేంద్ర శివారులో బుధవారం రాత్రి ఎదురెదురుగా రెండు బైక్లు ఢీకొని రామ నరసయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే బుధవారం రాత్రి పాత దామరాజు పల్లి నుండి రామనర్సయ్య తన స్కూటీపై ఇంటికి వస్తున్న క్రమంలో మల్లాపూర్ గ్రామానికి చెందిన నితిన్ అనే యువకుడు ద్విచక్ర ప్రవాహనంపై పాత దామరాజు పల్లి వైపు వేగంగా వెళ్తూ స్కూటీని ఢీకొట్టాడు. రామ నరసయ్య అక్కడికక్కడే మృతి చెందాడు నితిన్ కు తీవ్ర గాయలవడంతో హుటాహుటిన



ఆస్పత్రికి తరలించారు రామ నరసయ్య కు భార్య రజిత మరియు ముగ్గురు కూతుళ్లు ఉన్నారు మల్లపూర్ ఎస్సై రాజు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి వద్ద గోర రోడ్డు ప్రమాదం

**-ఆగివున్న లారీ ని డీ కొన్న కారు**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్,26)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామ సమీపంలో కరీంనగర్ సిరిసిల్ల హైవే రోడ్డు పై ఉదయం గోరమైన రోడ్డు ప్రమాదం జరిగింది రోడ్డు మీద లారీలు ఆగి ఉండడం వలన వేములవాడ నుంచి వస్తున్న తిమ్మాపూర్ అయ్యప్ప స్వామి భక్తులు ఇద్దరు వారి యొక్క భార్యలు ఉన్నారు వీళ్ళు ప్రయాణిస్తున్న కారు ఆగి వున్న లారీ ని ఢీకొని ఒకరు అక్కడికక్కడే మృతి చెందినట్టు అక్కడి జనాలు చెపుతున్నారు మిగతా ముగ్గురిని అంబులెన్స్ లో కరీంనగర్ఆసుపత్రికి తరలించారు మిగతా వివరాలు తెలియాల్సి ఉంది.





# అన్వర్ మృతి తీరని లోటు..కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్





అమనగల్లు డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక)రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో ఎండి అన్వర్ మృతి పట్ల లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ సంతాపం ప్రకటించారు. ఆయన మృతి కడ్తాల్ ప్రజలకు తీరని లోటు అని అన్నారు. అన్వర్ తో తనకున్న స్నేహ సంబంధాన్ని గుర్తు చేశారు. చిన్ననాటి నుండి తనతో రేషన్ డీలర్ నడిపేటప్పుడు తన సలహాలు సూచనలుతీసుకొనినడిపించేడిననిఆయనగుర్తుచేశారు.అన్వర్లాంటివి ౦త్రుడిమృతినిజీర్ణించుకోలేకపోతున్నానని తెలిపారు. అన్వర్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. అనంతరం అన్వర్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, పాండు మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు నాయకులు మంగళపల్లి నరసింహ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సంఘసేవకర్త పరంజ్యోతి

డిసెంబర్ 26 (తెలంగాణా పత్రిక) చేగుంట. చేగుంట మండల కేంద్రంలో గల చేగుంట గ్రామ నివాసైన ఏ ఎం సి మార్కెట్ కమిటీలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న పొట్టి సత్యనారాయణ అనారోగ్యం తో బాధపడుతూ, మరణించాడు విషయం తెలుసుకొన్న చేగుంట గ్రామ ప్రముఖ సంఘ సేవకులు మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తక్షణసాయంగా 5000 రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎర్ర యాదగిరి, పొట్టి ఎంకటి, డప్పు చంద్రయ్య, పుర్ర ఆగం ,బక్క బాబు, పక్క సాయిబాబా, ఆగమయ్య,బక్క నరసింహులు, బక్క మైసయ్య, తదితరులు పాల్గొన్నారు



# టాటా ఏస్ ఢీకొని మహిళా మృతి..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధిడిసెంబర్: 26నగరంలోని నెహ్రూ పార్క్ వద్ద బుధవారం టాటా ఏస్ ఢీకొన్న ఘటనలో మహిళ మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం సారంగపూర్ గ్రామానికి చెందిన పల్లె సవిత (52)బీడీలు చుట్టుకుంటూ జీవనం సాగిస్తుంది. పని నిమిత్తం ఆమె బుధవారం నగరానికి వచ్చింది. నగరంలోని నెహ్రూ పార్క్ వద్ద రోడ్డు దాటుతుండగా టీఎస్ టీ 7327 నంబరు గల టాటా ఏస్ డ్రైవర్ అతివేగంగా వచ్చి ఆమెను ఢీకొట్టాడు. ఈ ఘటనలో పల్లె సవితకు తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే ఆమెను నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. మృతురాలి భర్త నర్సాగౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిన సంఘటనలో ఒకరికిపై కేసు నమోదు

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 26 ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామ శివారులో గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన సంఘటనలు ఒకరిపై కేసు నమోదు చేశామని ఎస్సై నేరెళ్ల రమాకాంత్ తెలిపారు.వారి వివరాల ప్రకారం వేములవాడ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన రాజు(32) అనే వ్యక్తి



అతని భార్య లావణ్యతో మల్లారెడ్డిపేటలోని అత్తగారింటికి ఓ విందుకు వచ్చాడు. బుధవారం సాయంత్రం ఏడు గంటలకు రాజు తన ద్విచక్ర వాహనంపై బండలింగంపల్లి వెళ్లేందుకు ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం ముందు వెళు ౦డగా వెనకాల నుంచి గుర్తుతెలియని కోళ్లను తరలించే మినీ వ్యాన్ రాజులు బలంగా ఢీకొట్టడంతో కుడికాలు పూర్తిగా ధ్వంసం అయ్యిందని అతని మామ రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# ఆలనాపాలనా లేక...

**- అనాథ గా ఆలూరు బైపాస్ రోడ్డు...**

**- కరెంటు లైట్లు పెట్టడానికి కూడా డబ్బులు లేవా?**

**- అభివృద్ధి పట్ల నిబద్ధత లేని కాంగ్రెస్ సర్కారుకు.**

**- గత ప్రభుత్వ పథకాల పట్ల నిర్లక్ష్యం తగదు.**

**- ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి.**

**- ఆలూరు బైపాస్ రోడ్డు పరిశీలన.**

**- స్థానిక ప్రజలు, వాకర్లతో మాటామంతి.**



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 26కాంగ్రెస్ ప్రభుత్వ ఆలనాపాలనా లేక ఆలూరు బైపాస్ రోడ్డు అనాథగా మారిందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఆలూరు బైపాస్ రోడ్డు, అక్కడ నిర్మించిన హైలెవల్ బ్రిడ్జ్ ను గురువారం ఉదయం జీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వాకర్లతో, స్థానిక ప్రజలతో మాట్లాడి అక్కడి సమస్యలను ఆడిగితెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆలూరు బైపాస్ రోడ్డు పొడవునా కరెంటు లైట్లు పెట్టడానికి కూడా ఆర్మూర్ మునిసిపాలిటీ లో డబ్బులు లేవా? అని నిలదీశారు. అభివృద్ధి పట్ల నిబద్ధత లేని కాంగ్రెస్ సర్కారు అని ఆయన మండిపడ్డారు.గత ప్రభుత్వంలో చేపట్టిన పథకాలు, నిర్మాణాల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. ఆలూరు బైపాస్ రోడ్డు నిర్మాణం స్థానిక ప్రజల తరతరాల కల అని ఆయన గుర్తు చేశారు. ఇరుకైన రోడ్డు, వాహనాల రద్దీ, దుమ్మూ ధూళి తో స్థానిక ప్రజలకు అనారోగ్య సమస్యలు, పక్కనే ఉన్న చెరువు నిండితే వచ్చే వరదలతో ఆర్మూర్ పట్టణంలోని వేల కుటుంబాలు నిరాశ్రయులు కావడం వంటివి ప్రతీ ఏటా ప్రజలకు ప్రాణ సంకటంగా మారాయని ఆయన తెలిపారు. ప్రజల బాధలను గతంలో పాలించిన కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు పట్టించుకోలేదని, ప్రజలు ఎన్ని ఆందోళనలు చేసిన పట్టించుకున్న నేతలే లేరని, తెలంగాణ ఉద్యమ సమయంలో తాను కూడా స్థానిక ప్రజలతో కలిసి ఆలూరు బైపాస్ రోడ్డు కోసం ఆందోళనలు చేపట్టామని జీవన్ రెడ్డి వివరించారు. కాగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అంకాపూర్ పర్యటన సందర్భంగా తాను చేసిన బైపాస్ రోడ్డు ఆందోళనను గుర్తు చేసి దాని కోసం అక్కడికక్కడే రూ.13కోట్లు మంజూరు చేసి భూసేకరణ కోసం ఉత్తర్వులు జారీచేశారని జీవన్ రెడ్డి వివరించారు. స్థానిక ప్రజలకు ప్రాణ సంకటంగా మారిన లోలెవల్ బ్రిడ్జ్ స్థానంలో హైలెవల్ బ్రిడ్జ్ నిర్మాణం కోసం రెండున్నర కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. ఆలూరు బైపాస్ రోడ్డు వల్ల 50 గ్రామాలకు కనెక్టివిటీ కలిగిందని, ఇరుకు రోడ్డు పోయి విశాలమైన రోడ్డుతో ప్రజలు కుదుట పడ్డారని, హైలెవల్ వంతెనతో నీటి ముప్పు తప్పిందని ఆయన చెప్పారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాది నుంచి ఆలూరు బైపాస్



రోడ్డును నిర్లక్ష్యం చేస్తోందని, ఆలనాపాలనా కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఆలూరు బైపాస్ రోడ్డు పొడవునా కరెంటు లైట్లు కూడా పెట్టకపోవడం వల్ల స్థానిక ప్రజలతో పాటు వాకర్లు కూడా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆర్మూర్ మునిసిపల్ చైర్మన్, కమిషనర్ లు ఇకనైనా ఆలూరు బైపాస్ రోడ్డుపై శ్రద్ధపెట్టి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.నందిపేట్ డబుల్ రోడ్డు పొడవునా మొక్కలు నాటాలి.రూ. 13 కోట్ల రూపాయలతో నిర్మించిన నందిపేట్ డబుల్ రోడ్డు పొడవునా మొక్కలు నాటాలని మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నందిపేట్ డబుల్ రోడ్డును గురువారం పరిశీలించిన జీవన్ రెడ్డి పలు సూచనలు చేయడమేకాక బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లు, కట్టిన నిర్మాణాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. నందిపేట్ డబుల్ రోడ్డు డివైడర్ పొడవునా విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని, మొక్కలు నాటి వాటి సంరక్షణ పై శ్రద్ధపెట్టాలని జీవన్ రెడ్డి కోరారు.

# క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేసి శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**-హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ ఇన్స్పెక్టర్ కృష్ణం రాజు**

**-యువత చెడు అలవాట్లకు ధూరంగా ఉండాలి**

యాచారం డిసెంబర్ 26 (తెలంగాణ పత్రిక):-ఆకులమైలారం గ్రామలో నిర్వహించిన వాలిబాల్ టోర్నమెంట్ కు హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణం రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఫైనల్ మ్యాచ్ తరువాత విజేతలకు మొదటి,ద్వితీయ బహుమతులు ప్రదానం చేశారు.ఈ సంధర్భంగా సి ఐ కృష్ణం రాజు మాట్లాడుతూ యువత,విద్యార్థులందరూ కూడా విధిగా ఆటలు ఆడవలసిందిగా సూచన చేస్తూ,ఆటలు శారీరక దృఢత్వాన్ని,మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి అని,ఆటలలో గెలుపు ఓటములు సహజమని,ఓటమిని ఎదుర్కోవలసి వచ్చినప్పుడు నిరాశ చెందకుండా ఆ ఓటమి నుండి పాఠాలను నేర్చుకుని మరోసారి గెలవడానికి ప్రయత్నం చేయాలని అన్నారు.జీవితంలో ఓటమిని అంగీకరించకుండా గెలుపుకోసం విజయాన్ని అందుకునే వరకూ నిరంతరం శ్రమించే వారిని ఎవరూ ఎప్పుడూ ఓడించలేరని తెలిపారు.ఆటల వలన నిజ జీవితంలో గెలుపు ఓటములను ఏ విధంగా స్వీకరించాలో తెలుసుకొని,జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలో తెలిసి వస్తుందని వివరించడం జరిగింది.అదేవిధంగా విద్యార్థులందరూ కూడా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆటలు ఆడుతూ దృఢమైన గ్రామాలను,అదేవిధంగా దృఢమైన దేశాన్ని నిర్మించాలని సూచించారు.ఈ యొక్క కార్యక్రములో ఎస్ ఐ పి,తేజం రెడ్డి,సిబ్బంది,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.